ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 21-7-2019 ఆదివారం సిటీ సంపుటి 45 సంచిక 342

రూ. 8-00. పేజీలు 16+16+32 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

Basic First
STUDENT FIRST

సమర్పిస్తున్నాం

RENT @LEARNING TAB

ఆసియాలోనే మొదటిసారిగా 6 నుండి 12వ తరగతి విద్యార్థుల కోసం Rent-A-Tab లెర్నింగ్ విధానం



అనలిమితమైన పంచేహా నిష్పత్తి సెషన్లు ఉచితం*

4 సులభ నెలవారీ అద్దె ప్రణాళికలలో లభ్యం

Samsung మరియు Lenovo వంటి ప్రముఖ బ్రాండ్లకు చెందిన టాబ్లెట్స్

మా బిజినెస్ అసోసియేట్‌గా మారేందుకు
స్కూళ్ళు, కోచింగ్ మరియు ట్యూషన్ సెంటర్లు
<BFTEACH> అని టైపు చేసి 9355492200కు SMS చేయండి

మా డిస్ట్రిబ్యూటరుగా మారేందుకు
<BFDIST> అని టైపు చేసి 9355492200కు SMS చేయండి

మా రీఛార్జర్‌గా మారేందుకు
<BFRECH> అని టైపు చేసి 9355492200కు SMS చేయండి

ఈరోజే
Rent@Learning Tab
బుక్ చేయండి & పొందండి

ఉచితం

JEE మెయిన్ మరియు అడ్వాన్స్‌డ్
NEET, AIIMS, NMTC, ప్రీ మెడికల్ మరియు ఇంజనీరింగ్ పరీక్షలకు
6 నుండి 12వ తరగతి సబ్జెక్టులన్నింటికీ
ఆన్‌లైన్ మాక్ టెస్ట్ సిరీస్

ట్యాబ్ బుక్ చేసుకునేందుకు మీ దగ్గరలోని
డిస్ట్రిబ్యూటర్ పాయింటుకు వెళ్ళండి
లేదా ఈ నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వండి:
7065500006
&
app డౌన్‌లోడ్ చేసుకోండి
GET IT ON Google Play
Download on the App Store
QR కోడ్ స్కాన్ చేయండి

BasicFirst అనేది జార్ఖండ్ ప్రభుత్వంచే ప్రారంభించబడిన అటల్ బిహారి వాజపేయి ఇన్నోవేషన్ ల్యాబ్ (ABVIL) మద్దతు పొందిన ఒక స్టార్ట్ అప్

enquiry@basicfirst.net www.basicfirst.com http://www.facebook.com/BasicFirst1 http://www.linkedin.com/Basicfirstlearning https://twitter.com/basicfirstnet

BASICFIRST LEARNING (OPC) PRIVATE LIMITED

*Basic Plan/Conditions Apply

Distributors & Rechargers Enquiries Solicited

CALL US - ANDHRA PRADESH - HYDERABAD: 9849699914, 7000814587, SECUNDRABAD: 905239996, HYDERABAD OLD CITY: 9908467680, KARIMNAGAR / WARANGAL: 9393179333, VIJAYWADA / KRISHNA DISTRICT / MACHILIPATNAM / VUYYUR / PAMUR / TIRUVUR / GUDIWADA & NARASARAOPET: 9703919758, 9291473577, VISHAKAPATNAM / EAST & WEST GODAVARI / ELURU / BHIMAVARAM / VIZIANAGARAM / RAJAHMUNDRY / SRIKAKULAM / TUNI & KAKINAD: 9010202445, CHITOOR & NELLORE: 9959011089, KURNOOL & ANANTPUR / NELLORE / ONGOLE / KAVALI / TIRUPATHI / KADAPA / CHITOOR / PRODDATUR / NANDYAL: 8688088988, VIZINAGRAM: 9989737899.
TELANGANA - RANGAREDDY DIST. / SANGAREDDY / ZAHIRABAD / VIKRABAD & MEDAK DIST. / NALGONDA / MAHBUBNAGAR / KHAMAM / ADILABAD / WARANGAL / KARIMNAGAR / NIZAMABAD: 9849699914.

DISTRIBUTORS - HYDERABAD: Nethra Enterprises - 9948393030 (Himayatnagar), Sri Srinivasa Enterprises - 9052101567 (Kukatpally), Veda Enterprises - 9030223456 (Brundavan Nagar), Ram Sai Teleservices - 9866752938(Dilsukhnagar), Trupti Enterprises - 9246261444 (Atthapur Mehdipatnam), Rahul Agencies - 9985921717 (Ameerpet), VIJAYWADA: Sri Siri Agencies - 9951982049 (Seva Suryarao pet), GUNTUR: Sri Sai Ram Electronics - 9885541321 (Station Road), Karthikeya Traders -9246747464 (Chalamayya Sathra), VISHAKAPATNAM: Muruga Agencies - 9848040750 (Maharanipata), Sri Sandhya Enterprises - Sri Ramnagar - 9603425425, KURNOOL: Veeru Enterprises - 9346355555(S. V. Complex).

RECHARGER POINTS - HYDERABAD- Universal Mobiles - 9391000813((Uppal X Road), Variety Communication - 9848005415(Habsiguda Street), Sri Someshwara Communication - 9885793461 (Moulali X Road), Rakesh Communication - 9885776520 (Tarnaka X Roads), Rajesh Kiran Genral Store - 9014442700 (Uppal X Roads), Parmesh Xerox Shop - 7013714944 (Nacharam X Roads), Visrutha Mobiles Paradise - 9885118574 (Circle M).

వృద్ధిరేటులో రాష్ట్రం దూసుకెళ్తోంది

- పెరుగుతున్న ఆదాయం పేదలకు పంపిణీ
- పురపాలక చట్టాన్ని అర్థం చేసుకున్నాకే టికెట్లకు రావాలి
- తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

ఈనాడు డిజిటల్ - సిరిసిల్ల

సిరిసిల్లలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామల పావని, టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు

"దేశం అబ్బురపడేలా ఏటా రాష్ట్ర వృద్ధిరేటు 17శాతం సగటుతో దూసుకుపోతోంది.. ఇలా పెరుగుతున్న సంపదను పేదలకు పంచాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం" అని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారకరామారావు అన్నారు. శనివారం సిరిసిల్లలో ఆసరా పింఛన్ పెంపు పట్టాల పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్య మంత్రి కేసీఆర్ బలహీనవర్గాల కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను తొలగించేలా సంక్షేమ పథకాలను విస్తరిస్తున్నారన్నారు. ఆసరా పింఛన్ పెంపుతోపాటు.. పింఛను వయసు 65 నుంచి 57 ఏళ్లకు తగ్గించనట్లు చెప్పారు. వయసు తగ్గింపు జులై నుంచే అమలవుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదనంగా 7-8లక్షల మందికి కొత్తగా పింఛన్లు అందబోతున్నాయని చెప్పారు. బీడీ కార్మికుల పీఎఫ్ కటాఫ్ తేదీని 2014 నుంచి 2019కు చేయడంతో సుమారు రెండు లక్షల మందికి కొత్త పింఛన్లు రాబోతున్నాయన్నారు.

కేంద్రం ఇచ్చేది రూ.200 కోట్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్ల కోసం రూ.12 వేల కోట్లు కేటాయిస్తే.. దానిలో కేంద్రం నుంచి రూ.200కోట్లు మాత్రమే వస్తాయని కేటీఆర్ తెలిపారు. పింఛన్ల పంపిణీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంత తేడా ఉందో ప్రజలు గ్రహించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సింహభాగం రూ.43వేల కోట్లు పేదల సంక్షేమానికి ఖర్చు చేస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం తెరాస అని కేటీఆర్ చెప్పారు. చాలాచోట్ల రెండు పడక గదుల నిర్మాణం పూర్తయిందని వాటి పంపిణీకి ప్రభుత్వం మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తోందని చెప్పారు. ఇళ్ల కేటాయింపులో దళారులను అఱ్ఱయించొద్దని, సమగ్ర కుటుంబ సర్వే అద్భుతంగా అర్హులను కలెక్టర్లే నిర్ధారిస్తారన్నారు. నిర్మాణాలు తక్కువగా ఉండి.. అర్హులు ఎక్కువగా ఉన్నట్లైతే.. బహిరంగ లాటరీ ద్వారా ఎంపిక చేస్తారని చెప్పారు. సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినట్లు సొంత స్థలం ఉండి ఇళ్లులేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం చేయించి ఇచ్చే ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, ఆర్డీవో శ్రీనివాసరావు, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొంపెల్లి రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ న్యాలకొండ అరుణ, సీతారామ్ గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ఆలోచనలుంటే పోటీ చేయండి

కొత్త పురపాలక చట్టాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నాకే.. టికెట్ల కోసం రావాలని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..'పురపాలన అంటే పొరుల భాగస్వామ్యంతో కూడిన పాలన' అని అర్థమని, దేశంలో మొదటిసారిగా మన రాష్ట్రంలో ఈ పదానికి కొత్త నిర్వచనం చెప్పేలా చట్టాన్ని రూపొందించామని చెప్పారు. "రూ.లక్షలు ఖర్చు చేసి పదవిని దక్కించుకున్నాక.. మాకేం వస్తుందనే ఆలోచన ఉన్నవారు పోటీ చేయండి మానుకోండి" అని హితవు పలికారు. కొన్ని పురపాలికలపై న్యాయస్థానంలో స్టే ఉందని, వాటిపై హైకోర్టులో సోమవారం విచారణ జరగనుందన్నారు. తర్వాతే రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన వెలువడే అవకాశం ఉందని చెప్పారు.

అభిమాని జత చేసిన కేటీఆర్ చిత్రం ఇదే

గడ్డం, మీసాలతో బాగున్నారు

కేటీఆర్‌కు ఒక అభిమాని సరదా ట్వీట్

'అన్నా..గడ్డం, మీసాలతో మీరు చాలా అందంగా ఉన్నారు' అంటూ ఓ అభిమాని శనివారం తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సరదాగా ట్వీట్ చేశారు. కేటీఆర్ ఒక సమావేశంలో ప్రసంగిస్తున్న ఫోటోకు ఫేస్‌యాప్‌కు సాయంతో గడ్డం మీసాలు పెట్టి ట్విట్‌కు జత చేశారు. కేటీఆర్ ఆతనికి ట్విటర్‌లోనే కృతజ్ఞతలు తెలిపారు. 'పర్వాలేదు(నాట్ బ్యాడ్). ఇలా కూడా బాగానే ఉన్నావే' అంటూ చమత్కరించారు.

– ఈనాడు, హైదరాబాద్

రాష్ట్ర అవసరాలు తీరాకే బయటకు

గోదావరి జలాల మళ్లింపుపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ వ్యాఖ్య

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రాజెక్టుల అవసరాలు తీరాకే గోదావరి జలాలను వేరే బేసిన్‌కు మళ్లించాలని.. ఉన్న సీళ్లు ఇప్పుడి అవసరాలకే సరిపోతాయని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ పేర్కొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య జరిగే ఒప్పందాలు, ప్రణాళికలు రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకమని, ట్రిబ్యునల్ అవార్డు ట్రిబ్యునల్ ఎదుట, సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసులను ఉపసంహరించుకోరాదని, శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో తెలంగాణ వాటా దక్కలేదని పేర్కొంది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో గోదావరి నీటి మళ్లింపుపై నిర్వహించిన సదస్సులో వ్యక్తమైన అభిప్రాయాలతో కూడిన నివేదికను రూపొందించి సంస్థ వైస్‌చైర్మన్, గౌరవ కార్యదర్శి ప్రభుత్వానికి పంపారు.

నివేదికలో ముఖ్యాంశాలు

- ◆ మొత్తం 75 శాతం నీటి లభ్యత కింద భాగస్వామ్య రాష్ట్రాల వాటా పోనూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు 1480 టీఎంసీలు ఉంటాయి. 2004లో వాప్కోస్ కన్సల్టెన్సీ సంస్థ కూడా దీనిని ధ్రువీకరించింది. ఇందులో తెలంగాణకు 950, ఆంధ్రకు 530 టీఎంసీలు ఉన్నాయి. తెలంగాణకు ఉన్న కేటాయింపుల్లో సగానికి పైగా వినియోగానికి సంబంధించిన ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి.
- ◆ జి4, జి5, జి6 సబ్ బేసిన్లలో ఉన్న ప్రాజెక్టులకు చేసిన కేటాయింపులకు మేరకు నీరు రావడం లేదు. జి4 సబ్ బేసిన్‌లో సింగూరు, నిజాంసాగర్, మనేర్ ఆనకట్ట ప్రాజెక్టులున్నాయి. జి5లో శ్రీరామసాగర్, ఎల్లంపల్లి ఉన్నాయి. ఎగువన ఉన్న మహారాష్ట్ర చేపట్టిన నిర్మాణాల వల్ల ఈ ప్రాజెక్టులకు నీరందడం లేదు. గోదావరిలో లభ్య మయ్యే నీటిలో పొడవాతలో 38 శాతం, ఇంద్రావతిలో 23 శాతం ఉన్నాయి. తెలంగాణ తన నీటి కేటాయింపులు వినియోగించుకోలేకపోవడం.. పోచంపాడు పూర్తి కాజోవడం వల్ల ఎక్కువ నీళ్ల సమస్యలుగలవని వెల్లన్నాయి.
- ◆ కర్నాటక, మహారాష్ట్రలు ప్రాజెక్టులు పూర్తి చేసిన తర్వాత కృష్ణా బేసిన్‌లో ఎదురైన పరిస్థితిని పరిగణలోకి తీసుకోవాలి. గోదావరిపై రాంపూర్ నుంచి ఒక టీఎంసీ నీటిని మళ్లించి ఎస్సారెస్పీ మొదటి, రెండోదశ, ఎఎంఆర్‌పి, నాగార్జునసాగర్, దిండి ఆయకట్టుకు సరఫరా చేయాలి. ఈ నీటిని తెలంగాణలోనే వాడాలి. ఈదృష్ట్యా గోదావరి నీటిని ఇంకో రాష్ట్రంలోని బేసిన్లకు మళ్లించడం సాధ్యం కాదు. దీనిపై అంతర్రాష్ట్ర సమస్యలు వస్తాయి.
- ◆ ఏపీ వరద జలాలను కృష్ణా బేసిన్‌కు బయటనే వినియోగిస్తుంది. అక్కడి ప్రాజెక్టులు బయట బేసిన్‌లో ఉంటే తెలంగాణలోని ప్రాజెక్టులు బేసిన్‌లోనే ఉన్నందున నికర, మిగుళ, వరద జలాలను ఈ ప్రాజెక్టులకే వాడాలి.
- ◆ పోలవరం ప్రాజెక్టు కింద ఒక టీఎంసీతో 3500 ఎకరాలు సాగయ్యేలా ప్రతిపాదించారు. ఇది చాలా ఎక్కువ. ఈ ప్రాజెక్టులో 50 శాతం నీరు ఆదా అవుతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టాన్ని తగ్గించేలా చూస్తే భద్రాచలం పట్టణం, ఇతర ప్రాంతాల్లోనైన వరదల సమయంలో బ్యాక్ వాటర్ ప్రభావం తక్కువగా ఉంటుంది.

నిజామాబాద్ జిల్లా కందకుర్తి త్రివేణి సంగమం వద్ద ఈ ఏడాది తొలిసారిగా పారుతున్న గోదావరి

'పెంచిన వేతనాలను ఇవ్వండి'

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో పని చేస్తున్న తమకు జీఓ 11 ప్రకారం పెంచిన వేతనాలను అమలు చేయాలని ఒప్పంద అధ్యాపకులు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. సాంకేతిక కారణం చూపి గత 10 నెలలుగా పాత వేతనాలనే ఇస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని కొత్త వేతనాలు అమలయ్యేలా వర్సిటీలను ఆదేశించాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపు ఉన్నత విద్యామండలి వైస్ఛైర్మన్ తుమ్మల పాపిరెడ్డి కార్యాలయంలో కూర్చొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సెల్ఫ్ ఫైనాన్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు చిట్యాల తదితరులు పాల్గొన్నారు.

ఎరక్కపోయి.. బావిలో పడ్డ ఎద్దు

ప్రమాదవశాత్తు ఓ ఎద్దు ఇరవై అడుగుల లోతు బావిలో పడగా.. అధికార యంత్రాంగం అయిదు గంటలపాటు శ్రమించి సురక్షితంగా బయటికి తీసిన ఘటనిది. నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం మల్లేపల్లి గ్రామంలో మహిళా రైతు కిష్టమ్మకు చెందిన ఎద్దు బావిలో పడింది. ఈ విషయం సర్పంచి మాజీతమ్మకు తెలిసి మండల అధికారులకు సమాచారమిచ్చారు. ఎస్సీలూరు భీమయ్య అక్కడికి చేరుకొని పరిశీలించారు. బావిలో సీరందడంతో అగ్నిమాపక శాఖ అధికారులకు, ఎస్.ఐ. రోహిత్‌కు సమాచారం అందించారు. వారు వచ్చి బావిలోని సీటిని యంత్రాల సాయంతో బయటికి తోడేసి, భారీ క్రేన్ సాయంతో ఎద్దును బయటకు తీశారు. బావిలో నీళ్లు ఉండటంతో దానికి ఎటువంటి గాయాలు కాలేదు.

– న్యూస్‌టుడే, ఊట్కూరు

పారిశ్రామిక పార్కుల్లో సమీకృత నగరాలు

- 5-10 శాతం భూముల కేటాయింపు
- పరిశ్రమల శాఖకు ప్రభుత్వ ఆదేశాలు
- కార్మికులు, సిబ్బందికి వెసులుబాటు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలోని పది కొత్త పారిశ్రామిక పార్కుల్లో సమీకృత నగరాల (ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్) ఏర్పాటు ప్రతిపాదనలు కార్యరూపం దాల్చబోతున్నాయి. కొత్త పురపాలక చట్టంలో నిర్దేశించిన సమీకృత నగరాల విధానానికి రాష్ట్ర ప్రభుత్వం పీటిని అనుసంధానం చేయనుంది. ఈ మేరకు సన్నాహాలు చేయాలని పరిశ్రమల శాఖకు తాజాగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో కొత్తగా 46 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. మొదటి దశలో పది పారిశ్రామిక పార్కులకు భూకేటాయింపులు పూర్తై పనులు సాగుతున్నాయి. నగరాలకు దూరంగా ఉన్న ఈ పార్కుల్లో పనిచేసేందుకు కార్మికులు ముందుకురావడం లేదు. రవాణా సౌకర్యాలు లేకపోవడం దీనికి ప్రధాన కారణం. దీనిని గుర్తించిన ప్రభుత్వం.. పారిశ్రామిక పార్కుల్లో విధిగా టౌన్‌షిప్‌లను నిర్మించాలని భావించింది. తద్వారా కార్మికులు, పరిశ్రమల సిబ్బందికి నివాస వసతి సమకూరడంతో పాటు మానవ వనరులకొరత తీరుతుందని, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని గుర్తించింది. రాష్ట్ర పారిశ్రామిక విధానం లోనూ దీనిని ప్రస్తావించింది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) సమీకృత నగరాల ప్రతిపాదనలను రూపొందించింది.

కొత్త చట్టం దీంతం

రాష్ట్ర ప్రభుత్వం కొత్త పురపాలక చట్టంలో సమీకృత నగరాల నిర్మాణాలను ప్రోత్సహిస్తామని ప్రకటించింది. ఇందులో రాయితీలు, ప్రోత్సాహకాలతో పాటు సరళీకృత అనుమతులను ఇవ్వనుంది. పారిశ్రామిక పార్కులలో నిర్మించే టౌన్‌షిప్‌లను ఈ విధానంలో భాగస్వామ్యం చేయడం వల్ల పారిశ్రామిక అవసరాలతోపాటు సాధారణ ప్రజలకు నివాస వసతితో పైతం పీటిని వినియోగించే అవకాశం కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

దండు మల్కాపూర్ నుంచి ప్రారంభం

యాదాద్రి భువనగిరి జిల్లా దండుమల్కాపూర్‌లో 1200 ఎకరాల్లో నిర్మిస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పార్కులో సమీకృత నగరాన్ని నిర్మించనున్నారు. ఇందులో 194 ఎకరాలను నివాస గృహాలకు కేటాయించారు. కార్మికులు, అధికారులు, యాజమాన్యాలకు సైతం ఇందులో నివాస వసతి ఉంటుంది. రంగారెడ్డి జిల్లాలోని ముచ్చర్ల-యాదారం వద్ద నిర్మించే హైదరాబాద్ ఔషధ నగరి (ఫార్మాసిటీ)లోనూ 500 ఎకరాలను సమీకృత నగరానికి నిర్దేశించారు. వరంగల్ గ్రామీణ జిల్లాలోని భారీ జౌళి పార్కు, సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ జాతీయ పెట్టుబడులు ఉత్పాదక మండలి (నిమ్జ్), సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్‌లోని వైద్య పరికరాల ఉత్పత్తి పార్కు, మహేశ్వరంలోని ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ సమూహం, బుగ్గపాడు ఆహారశుద్ధి కర్మాగారం, మాదారంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పార్కు, బుద్వేలు, రావిర్యాలలో పారిశ్రామిక ప్రాంతాల్లో నివాస నగరాలను ఏర్పాటు చేస్తారు.

దండు మల్కాపూర్ పారిశ్రామిక పార్కు పైలాన్

వరద జలాలకు భారీ వర్ష సూచన

- నిజామాబాద్ జిల్లాలో గరిష్ఠంగా 15.4 సెంటీమీటర్ల నమోదు
- మెదక్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోనూ వర్షాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఆది, సోమ వారాల్లో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని సూచించింది. బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఆగ్నేయ బంగాళాఖాతం, దక్షిణ అండమాన్ సముద్ర ప్రాంతాల్లో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు పేర్కొంది. వీటి కారణంగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో శనివారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం కల్దుర్కి, మెదక్ జిల్లా పాపన్నపేట మండలం లింగాయపల్లెలో 15.4 సెంటీమీటర్ల వర్షం నమోదైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో 14.4, కామారెడ్డి జిల్లా నర్సాయిపూర్‌లో 14.3, నిజామాబాద్ జిల్లాలోని మరికొన్ని మండలాల్లో 11 నుంచి 14 సెంటీమీటర్ల మేర వర్షం కురిసింది. సంగారెడ్డి జిల్లా మనూర్‌లో 13.6, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో 13.5 సెం.మీ.తోపాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 150కి పైగా ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి.

గోదారికి వరదొచ్చింది

రెంజల్, పుల్కల్, న్యూస్‌టుడే: ఇన్నాళ్లు వెలవెలబోయిన గోదావమ్మ తొలిసారి జలకళను సంతరించుకుంది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురియడంతో నిజామాబాద్ జిల్లా కందకుర్తి (త్రివేణి సంగమం) వద్ద గోదావరిలోకి తొలిసారిగా వరద వచ్చింది. ఏటా జులై ఒకటిన మహారాష్ట్రలోని బాభ్లీ గేట్లు తెరుస్తారు. ఈ ఏడాది ఎగువన ఉన్న వర్షాలు లేక పోవడంతో అక్కడి నుంచి చుక్క నీరు దిగువకు రాలేదు. కర్ణాటక నుంచి వచ్చే మంజీరా, మెదక్ నుంచి హరిద్రా నదులలో నీటి ప్రవాహం లేక కందకుర్తి వద్ద త్రివేణి సంగమం గత ఆరు నెలలుగా బోసిపోయింది. తాజాగా ఉమ్మడి నిజామాబాద్, ఎగువన కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షం కురియడంతో స్వల్పంగా వరద వచ్చింది.

సింగూరులోకి స్వల్పంగా ..

సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టులోకి శనివారం ఉదయం నుంచి స్వల్పంగా వరద చేరుతోంది. జిల్లా పరిధిలోని నారాయణఖేడ్, రాయికోడ్ మండలాల్లో కురిసిన భారీ వర్షాకి ప్రాజెక్టులోకి 767 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతున్నట్లు నీటి పారుదల శాఖ సింగూరు డివిజన్ డిప్యూటీ ఈఈ బాలగణేశ్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 0.415 టీఎంసీ నీరు మాత్రమే ఉంది.

22 లేదా 23న ఇంటర్ ప్రథమ సప్లిమెంటరీ ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు ఈ నెల 22 లేదా 23న విడుదల కానున్నాయి. సోమ లేదా మంగళవారాల్లో విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు సన్నాహాలు చేస్తోంది.

ఇష్టం లేకుంటే మరో డిగ్రీ కళాశాలలో చేరొచ్చు

- దోస్త్ కన్వీనర్ ఆర్.లింబాద్రి వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: దోస్త్ ద్వారా మూడు విడతల కౌన్సెలింగ్‌లో సీట్లు సాధించి కళాశాలలో చేరిన తర్వాత అక్కడ చదవడం ఇష్టం లేకుంటే మళ్లీ కౌన్సెలింగ్ ద్వారా వేరే కళాశాలలో చేరేందుకు అవకాశం ఇస్తున్నట్లు దోస్త్ కన్వీనర్ ఆచార్య ఆర్.లింబాద్రి తెలిపారు. పలువురు విద్యార్థులు తమకు ఇష్టంలేని చోటన కళాశాల ఇష్టం లేదని తెలిపిన నేపథ్యంలో వారు ఈ నెల 17వ తేదీ నుంచి మొదలైన ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ద్వారా వెబ్ ఆప్షన్లు ఇచ్చి కళాశాలలను మార్చుకోవచ్చని వివరించారు.

త్రాసు ఎటువైపు?

- సుప్రీంకోర్టు తీర్పుపై మిత్రపక్షాల దృష్టి
- విశ్వాస పరీక్షపై భాజపా ధీమా
- రోజుకో మలుపు తిరుగుతున్న కర్ణాటకం

ఈనాడు డిజిటల్, బెంగళూరు: కర్ణాటక విధానసభలో సోమవారం జరిగే పరిణామాలపై అంతా ఆసక్తిగా నిరీక్షిస్తున్నారు. సోమవారం ఎట్టి పరిస్థితుల్లోనూ విశ్వాస తీర్మానానికి ముగింపు పలుకుతానని స్పీకర్ రమేశ్‌కుమార్ ప్రకటించినందున పార్టీల వ్యూహాలపై చర్చ కొనసాగుతోంది. విశ్వాస పరీక్ష నిర్వహణకు సహకరించాలంటూ ముఖ్యమంత్రి కుమారస్వామికి ఇప్పటికే రెండుసార్లు అవకాశమిచ్చిన గవర్నర్ వజుభాయివాలా తన విచక్షణాధికారాలకు పదును పెడ్తేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వాన్ని రక్షించుకునేందుకు మిత్రపక్షాలు చివరి దశ కసరత్తు ప్రారంభించాయి.

గవర్నర్ నివేదికలో ఏముంది?

కేంద్ర హోంశాఖ కార్యదర్శికి గవర్నర్ శనివారం మరో సారి పంపిన నివేదిక సంచలనాలకు కేంద్ర బిందువయింది. 'మిత్రపక్షాల అధికారులో కొనసాగేందుకు అవసరమైన సంఖ్యాబలాన్ని కోల్పోయినట్లు నా వద్ద సమాచారం ఉంది. విశ్వాస పరీక్షకు ముఖ్యమంత్రి సిద్ధమైనా కూడా సహకరించడం లేదు. చర్చల పేరిట సభానూ కొనసాగిస్తున్నారు. ఈ మధ్యలో ఎమ్మెల్యేల కొనుగోళ్ల ప్రక్రియ జోరందుకునే అవకాశమూ లేకపోలేదు' అని ఆయన కేంద్రానికి వివరించినట్లు సమాచారం. నివేదికలో ఐదు అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో రాజకీయ అస్థిరత నెలకొనగా, సంక్షేమ ప్రభుత్వం సంఖ్యాబలం కోల్పోయిందని పేర్కొన్నారు. విశ్వాస పరీక్ష చేపట్టాల్సిందిగా తానిచ్చిన రెండు ఆదేశాలనూ సీఎం పరిగణించలేదని తెలిపారు. రెండు రోజులుగా రాజ్‌భవన్ ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో సజా వ్యవహారాలపై నివేదిక తెప్పించుకున్నానని స్పష్టం చేశారు. ఇది కేవలం నివేదికేనని, సోమవారం సభలో ఓటింగ్ చేపట్టనట్లయితే మరింత గట్టి నిర్ణయానికి గవర్నర్ మొగ్గాడలోనే వ్యాఖ్యలు వస్తున్నాయి.

సుప్రీం స్పందనేంటి?

'సభకు హాజరుకావాల్సిన విచక్షణను సభ్యులకే వదిలిపెట్టడంతో మా ప్రభుత్వం బల నిరూపణకు సిద్ధం కాలేకపోతోంది. ఓ వైపు గవర్నర్ ఆదేశాలిస్తుంటే విశ్వాస పరీక్షను ఎలా ఎదుర్కోగలం? రాజీనామా చేసిన ఎమ్మెల్యేల తరఫున జులై 12న ఇచ్చిన తీర్పును మళ్లీ పరిశీలించాలి' అని కాంగ్రెస్ నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. విప్ ప్రస్తుత సభ్యులకు వర్తిస్తుందా? లేదా? అన్నదానిపై స్పష్టతనివ్వాలని, తాను విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టినా గవర్నర్ జోక్యం చేసుకోవడమేమిటని సీఎం మరో అర్జీ వేశారు. ఈ అర్జీల పరిశీలన, విచారణ తదితర అంశాలపై సుప్రీంకోర్టులో సోమవారం కీలక స్పష్టత రానుంది. సోమవారమే ఓటింగ్ అని ప్రకటించిన స్పీకర్ చర్యలకు అవకాశమిస్తారా? లేదా? అన్నది ఆసక్తికరం.

ప్రియాంక అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ఆందోళనలు

హైదరాబాద్, న్యూస్‌టుడే: సోన్‌భద్ర బాధితులను పరామర్శించడానికి వెళ్లిన అఖిల భారత కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీని ఉత్తరప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ చర్యకు నిరసనగా శనివారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సేరెళ్ల శారద ఆధ్వర్యంలో నాంపల్లిలోని గాంధీభవన్ ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. భాజపాకు, ప్రధాని 'మోదీకి, ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆదిత్యనాథ్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా ఎఐసీసీ జనరల్ కార్యదర్శి బోసురాజా గాంధీభవన్‌లో మాట్లాడుతూ.. సోన్‌భద్ర బాధితులను పరామర్శించడానికి వెళ్లిన ప్రియాంకను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. యూపీలో అప్రజాస్వామిక, నియంత పాలన కొనసాగుతుందనడానికి ఈ ఘటనే నిదర్శనమని టీపీసీసీ మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఎదుట జేఎన్‌టీయూ ఉపకులపతి హాజరు

ఈనాడు, హైదరాబాద్: ఆచార్యుల నియామకంలో రిజర్వేషన్ నిబంధనలు పాటించలేదని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ఆచార్య వేణుగోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ యాదయ్య శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ముందు హాజరయ్యారు. ఆచార్యుల నియామకాల్లో రిజర్వేషన్ ఎందుకు పాటించడం లేదని కమిషన్ వైస్ఛైర్మన్ శ్రీనివాస్ ప్రశ్నించారు. నియామకాల్లో రిజర్వేషన్ నిబంధనలను పాటించాలని, అలా చేయకుండా ఏ ఒక్క నియామకం చేపట్టరాదని కమిషన్ సూచించింది.

పోలీసులూ ఏం చేస్తున్నారు?

- బైక్‌పై ముగ్గురు వెళ్తున్నా పట్టించుకోలేదని వర్మ ట్వీట్
- రూ.1335 జరిమానా విధించిన పోలీసులు

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ పోలీసులపై శనివారం వ్యంగ్యాస్త్రం సంధించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వెళ్తుంటే ఏం చేస్తున్నారంటూ ట్విటర్‌లో వీడియో పోస్ట్ చేశారు. నిముషాల వ్యవధిలో అది వైరల్ కావడంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. రాంగోపాల్‌వర్మ బుల్లెట్‌పై వెళ్తున్న ద్విచక్రాలు ఎక్కడో గుర్తించి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినందుకు వాహన యజమానిపై రూ. 1335లు జరిమానా విధిస్తూ ఈ-చలాన్ జారీ చేశారు. చట్టవిరుద్ధంగా ఒకే ద్విచక్రవాహనంపై ముగ్గురు వెళ్లినందుకు వాహన యజమాని దిలీప్‌కుమార్ బడ్డేపై కేసు నమోదు చేసినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ ఎస్.విజయకుమార్ తెలిపారు. ముగ్గురూ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నట్లు సాక్ష్యాధారాలున్నందున వారిని ట్రాఫిక్ శిక్షణ కేంద్రానికి పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని వివరించారు. యువ కథానాయకుడు రామ్ నటించిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాను చూసేందుకు రాంగోపాల్ వర్మ, దర్శకులు అజయ్ భూపతి, అగస్త్యలు హైదరాబాద్ మూసాపేటలోని శ్రీరాములు థియేటర్‌కు శనివారం వచ్చారు. సినిమాకు ప్రచార కల్పించాలన్న ఉద్దేశంతో ముగ్గురూ బుల్లెట్‌పై ప్రయాణించారు.

– హైదరాబాద్, ఈనాడు

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 21-7-2019 ఆదివారం సిటీ సంపుటి 45 సంచిక 342

రూ. 8-00. పేజీలు 16+16+32 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

సింధు ముందడుగు

ఇండోనేసియా ఓపెన్ ఫైనల్లో ప్రవేశం

భారత బ్యాడ్మింటన్ స్టార్ పి.వి.సింధు సీజన్‌లో తొలి టైటిల్‌కు చేరువైంది. ఈ తెలుగమ్మాయి ఇండోనేసియా సూపర్ సిరీస్ టోర్నీలో ఫైనల్‌కు చేరింది. శనివారం మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ చెన్ యుఏ (చైనా)ను ఓడించింది. ఆదివారం టైటిల్ సమరంలో ఆమె అకానె యమగూచి (జపాన్)తో తలపడనుంది.

స్పోర్ట్స్‌లో

ధోని సైనిక అడుగు!

క్రికెట్‌కు మహేంద్ర సింగ్ ధోని వీడ్కోలుపై ఊహాగానాలకు కాస్త విశ్రాంతి. వెస్టిండీస్‌తో సిరీస్‌కు అందుబాటులో ఉండనని ధోని భారత క్రికెట్ బోర్డుకు సమాచారం అందించాడు! రెండు నెలలు సైనిక సేవలో ఉంటానని వెస్టిండీస్ పర్యటనకు తన పేరును పరిశీలించొద్దని అతడు తెలిపినట్లు బోర్డు అధికారి చెప్పారు. ఆర్మీలో ధోని గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో ఉన్నాడు.



మన బడి..

జ్ఞానమడి అయ్యేనా?

ఓ బడీ.. రెండో తరగతి గది..
చిన్నారులకు గుణింతమూ రావడం లేదు!
ఇంకో పాఠాలు.. ఇంకొంచెం పెద్ద తరగతి..
గుణకారం చేయడానికి ఎక్కాలు రాని పరిస్థితి!
హైస్కూల్లో.. అంతుపట్టని అమీబా!
ఇంటర్‌లో.. గతి సూత్రాల గందరగోళం!
డిగ్రీకి చేరినా.. అంగ్ల వ్యాకరణంతో అగని రణం!
ఇంజినీరింగ్‌లు, వృత్తి కోర్సులు పూర్తవేస్తే..
నైపుణ్యాలేవనే తిరస్కారాలు!
ఇరవయ్యేళ్ల అక్షర సేద్యం ఫలితం..
ఏ పనికి పనికొస్తామో, ఎటుకేసి సాగాలో దారిచిక్కని
అయోమయం.
బడ్జీయంతో నేర్చుకున్న పరిజ్ఞానం ఫలితమిది
విశ్లేషణాత్మక మనస్తత్వ వికాసం కరవైన కాపమిది
అస్తవ్యస్త పరీక్షలు, మదింపు వ్యవస్థ లోపమిది
ఎంతకాదనుకున్నా ఇదే నేడు నిజం.
ఇదీ మన విద్యా వ్యవస్థ దురవస్థ!

ఇలాంటి పరిస్థితుల్ని మార్చివేసి.. భారత విద్యా వ్యవస్థను సంస్కరణల బాట పట్టించి.. ప్రపంచస్థాయి ప్రమాణాలతో పోటీ పడాలనే లక్ష్యంతో రూపొందించిన 'నూతన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ-2019)' ఉద్దేశాల్ని, ఆశయాల్ని 'ఎన్ఈపీ' ముసాయిదా కమిటీ ఛైర్మన్ డా.కస్తూరిరంగన్ 'ఈనాడు'తో సవివరంగా పంచుకున్నారు.

ముఖాముఖి వివరాలు.. 4లో

అద్భుత ఘట్టానికి అర్ధ శతాబ్ది

మానవాళి చరిత్రలో ఓ అద్భుతం జరిగి అర్ధశతాబ్ది పూర్తయింది. అమెరికా వ్యోమగాములు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్ ఆల్డ్రిన్‌లు రోదసిలో 3.85 లక్షల కిలోమీటర్ల దూరంలోని చంద్రుడి ఉపరితలంపై 1969 జులై 20న కాలుమోపారు. ఆ చారిత్రక మట్టానికి 50 ఏళ్లు అయిన సందర్భంగా అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) చంద్రయాత్రపై ప్రత్యేక కథనం ...14లో

ఉత్తన్నం ఎలా తింటాం!

- రాష్ట్ర అవసరానికి సరిపోని కూరగాయలు, పప్పుధాన్యాలు
- నిత్యావసరాలకు ఇతర రాష్ట్రాల పంటలే దిక్కు

అన్నం మాత్రం ఇంట్లో పండుతుంది.. కూర కోసం పొరుగింటి వైపు చూస్తే ఎలా ఉంటుంది? ప్రస్తుతం మన రాష్ట్రంలో పరిస్థితి అలాగే ఉంది. ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు, కూరగాయల పంటల సాగు విస్తీర్ణం, దిగుబడుల్లో తీవ్ర అంతరం ఉంటోంది.

ఈనాడు - హైదరాబాద్

రాష్ట్రంలో కూరగాయలు, పప్పుధాన్యాల సాగు, దిగుబడులు రాష్ట్ర అవసరాలకు సరిపడా లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోంది. వరి సాగు పరంగా ఇబ్బడి బాగానే ఉన్నా పప్పుధాన్యాలు, కూరగాయల కోసం మాత్రం ఇతర రాష్ట్రాల రైతులపై ఆధారపడాల్సి వస్తోంది. గతేడాది వరితో కలుపుకొని తెలంగాణలో తృణధాన్యాల పంటల సాధారణ సాగు విస్తీర్ణం 61.92 లక్షల ఎకరాలు ఉండగా ...మిగతా 2లో



- కూరగాయల తలసరి వినియోగం ఏటా 90 కిలోలు
- రాష్ట్ర జనాభా 3.50 కోట్లు.
- ఏటా వినియోగించే కూరగాయలు 36 లక్షల టన్నులు.
- రాష్ట్రంలో పండుతున్నవి 22.32 లక్షల టన్నులు.
- ఏటా వెచ్చిస్తున్న సొమ్ము దాదాపు రూ. 18,863.70 కోట్లు.
- ఈ సొమ్ములో ఇక్కడి రైతులు, వ్యాపారులకు దక్కుతున్నది రూ. 11,696.05 కోట్లు.
- మిగిలిన రూ. 7,167.65 కోట్లు ఇతర రాష్ట్రాల రైతులు, అక్కడి వ్యాపారులకు తెలంగాణ ప్రజలు ఏటా చెల్లిస్తున్నట్లు అంచనా.

నాలుగు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

- పశ్చిమబెంగాల్, త్రిపుర, నాగాలాండ్, బిహార్‌లకు నియామకం
- యూపీకి ఆనందీబెన్, ఎంపీకి లాల్‌జీ టాండన్ బదిలీ

14లో

షీలాదీక్షిత్ కన్నుమూత

- పెద్ద దిక్కును కోల్పోయిన కాంగ్రెస్
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రముఖులు

3లో

ఉత్తన్నం ఎలా తింటాం!

(మొదటిపేజీ తరువాయి)

అందులో పప్పుధాన్యాలు 20.22 శాతం, కూరగాయలు 5 శాతం విస్తీర్ణంలో సాగయ్యాయి. రాష్ట్ర ప్రజల నిత్యావసరాల వినియోగంపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యయనం చేసింది. అందులో నిత్యావసరాల పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు పెరగడం లేదని తేలింది. ప్రస్తుతం గత నెల మొత్తం వర్షాలు లేక కూరగాయల కొరత తీవ్రంగా ఉంది. టమాటాల ధర కిలోకు వాటిని రూ.50 దాకా చెబుతున్నారు. చిల్లర మార్కెట్‌లో రూ.60 దాకా ఉంటోంది. రాష్ట్రంలో కూరగాయలు ప్రజలకు అవసరమైనన్ని పండకపోవడం కూడా దీనికి ప్రధాన కారణం. తృణ, పప్పుధాన్యాలు, కూరగాయల పంటల సాగు, దిగుబడులు, వినియోగంలో వాటి వ్యత్యాసమున్నందున చిల్లర ధరలు ఎప్పుడైనా పెరుగుతాయో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. పప్పుల ధరలు గత రెండు నెలల్లో కిలోకు రూ.10 వరకూ పెరిగాయి. ప్రస్తుతం చిల్లర మార్కెట్‌లో కేజీ కంది పప్పు, మినప గుండ్ల ధర రూ.95కి చేరింది. రాష్ట్రంలో గతేడాది 87.82 లక్షల టన్నుల తృణ ధాన్యాలు పండినట్లు అర్థ, గణాంక శాఖ అంచనాల్లో వెల్లడైంది.

కూరగాయలు, పప్పుధాన్యాల సాగు పెరగకపోవడానికి కారణాలు

- కూరగాయల రైతులకు ప్రభుత్వం నుంచి పెద్దగా రాయితీలు, ప్రోత్సాహకాలు లేవు.
- నిత్యావసరాలైన కూరగాయల పంటలకు ప్రభుత్వాలు మద్దతు ధరలను ప్రకటించడంలేదు. దీనివల్ల వ్యాపారుల దయ, రైతుల ప్రాప్తం అన్నట్లుగా ఉంటోంది.
- పంట ఎక్కువ పండినప్పుడు వాటికి నిల్వ చేయడానికి శీతల గిడ్డంగులు లేవు. ఈ పంటల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, శుద్ధి కేంద్రాలు లేవు.
- పప్పుధాన్యాలు దిగుబడులు అంతంతమాత్రంగా వస్తున్నాయి. తక్కువ పంట వచ్చినప్పుడు వాటికి ధర పెంచి కొనేవారు లేరు. ప్రభుత్వం మద్దతు ధరకు కొనకపోతే రైతులు నష్టపోతున్నారు.
- ఉదాహరణకు గత డిసెంబరులో కిలో కందులను రూ.6కు కూడా వ్యాపారులు కొనలేదు. ఇప్పుడు కిలో కందిపప్పును రూ. 95 దాకా అమ్ముతున్నారు. ఇలా సమైన ధర రాక రైతులు పంటల సాగు తగ్గిస్తున్నారు.

కూరగాయల సాగు పెంచుతున్నాం

కూరగాయల సాగు విస్తీర్ణం పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ప్రయోగాత్మకంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కూరగాయల తోటల సాగుకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పంటల కాలనీ పథకాన్ని అమలుచేయగా దిగుబడులు, సాగు విస్తీర్ణం పెరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం, భూమిలు అనుకూలతను బట్టి ఏ ప్రాంతాల్లో ఏ రకాలు పండుతాయో గుర్తించి అక్కడ కూరగాయల పంటల సాగుకు చర్యలు చేపడుతున్నాం. అన్ని పట్టణాలు, నగరాల చుట్టుపక్కల కూరగాయలే సాగుచేయాలని రైతులను చైతన్య పరుస్తున్నాం.

– వెంకట్రాంరెడ్డి, సంచాలకుడు, తెలంగాణ ఉద్యానశాఖ

రాష్ట్రంలో ఏటా తృణధాన్యాల పంటల సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)

వరి	46,65,830
జొన్న	1,35,850
మొక్కజొన్న	13,70,850
ఇతర పంటలతో కలిపి మొత్తం తృణధాన్యాలు	61,92,290

రాష్ట్రంలో గతేడాది పప్పుధాన్యాల పంటల సాగు విస్తీర్ణం (ఎకరాలు)

కంది	7,31,120
సెనగ	2,49,000
ఇతర పంటలతో కలిపి మొత్తం	12,52,290

రాష్ట్రంలో గతేడాది పంటల దిగుబడుల తీరు (లక్షల టన్నులు)

బియ్యం	66.41
ఇతర తృణధాన్యాలు	21.41
పప్పుధాన్యాలు	4.05
కూరగాయలు	22.13

రాష్ట్రంలో ఏటా ప్రధాన కూరగాయల పంటల సాగు విస్తీర్ణం (ఎకరాలు)

టమాటా	వంగ	పచ్చిమిరప	క్యాబేజీ	క్యాలిఫ్లవర్
90,714	26,103	27,082	2,337	1,575

ఇతర పంటలతో కలిపి.. మొత్తం విస్తీర్ణం 3,11,550

పింఛను పెంచినట్టుగా పత్రాల అందజేత

- రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు పంపిణీ

ఈనాడు, హైదరాబాద్: పెంచిన పింఛను ఇస్తున్నట్లుగా పేర్కొంటూ తయారైన పత్రాలను ప్రజా ప్రతినిధులు శనివారం ఆసరా లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన సమావేశాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలతో సహా స్థానిక నేతలు పాల్గొన్నారు. పింఛను జూన్ నుంచి దివ్యాంగులకు రూ.3,016కు, ఇతరులకు రూ.2,016కు పెంచనున్నట్లుగా ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత జులైలో జూన్‌కు చెందిన పింఛను పెంచను కాబట్టి నెలకు చెందిన పాత పింఛను మాత్రమే అధికారులు పంపిణీ చేశారు. పెంచిన పింఛను మొత్తాన్ని జులై 20 నుంచి అందజేయాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల వేర్లతో ఉన్న పత్రాలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.

జీడీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించిన అధికారులు

హైదరాబాద్, న్యూస్‌టుడే: జీడీనగర్ ఎయిమ్స్‌ను అధికారులు శనివారం సందర్శించారు. డీఎంఈ డాక్టర్ రమేష్‌రెడ్డి, చీఫ్ ఇంజినీర్ టీఎస్ ఎంఐడీసీ, ఇతర ఇంజినీర్లు పనుల పురోగతిని సమీక్షించారు. అనాటమీ ఫిజియోలజీ, బయోకెమిస్ట్రీ విభాగాలతోపాటు, డైనింగ్ హాల్, వసతిగృహాలు సిద్ధమవుతున్నాయి. ఆగస్టు మొదటి వారం నుంచి తరగతులు ప్రారంభించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

శాసనసభ, మండలి ప్రారోగ్

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ శాసనసభ, శాసనమండలిని ప్రారోగ్ చేస్తూ శనివారం రాత్రి రాష్ట్ర గవర్నర్ నరసింహన్ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త పురపాలక చట్టం కోసం నిర్వహించిన శాసనసభ ప్రత్యేక సమావేశాలు గురు, శుక్రవారాల్లో జరిగాయి.

ఇదీ సంగతి!

ఎన్‌టీఎస్‌ఈ పరీక్ష షెడ్యూల్ విడుదల

ఈనాడు, దిల్లీ: టెన్త్ విద్యార్థులో ప్రతిభను గుర్తించేందుకు నిర్వహించే నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్‌టీఎస్‌ఈ) షెడ్యూల్‌ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర జాతీయ స్థాయిలో రెండు దశల్లో జరిగే ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 2వేల మంది విద్యార్థులకు ప్రతి నెలా రూ.1,250 నుంచి రూ.2వేల వరకు ఉపకారవేతనం ఇస్తారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తొలి దశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి నవంబరు 3 వరకూ గడువు ఉంది. జాతీయస్థాయిలో జరిగే రెండోదశ పరీక్షకు 2020 మే 10వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు. గుర్తింపు పొందిన పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులంతా తొలి దశ పరీక్ష రాయడానికి అర్హులే. ఓపెన్, డిస్టెన్స్ పద్ధతిలో టెన్త్ చదువుతున్న 18 ఏళ్లలోపు వారూ అర్హులే.

గోదావరి జలాల తరలింపునకు ఏర్పాట్లు

- రామడుగు వద్ద ఏడు పంపులు సిద్ధం
- ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు

ఈనాడు - హైదరాబాద్

మేడిగడ్డ ద్వారా తరలిస్తున్న గోదావరి జలాలను కొద్ది రోజుల్లోనే శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు, మల్లన్నసాగర్‌కు తరలించేందుకు పంపు సెట్లు సిద్ధం చేశామని, విద్యుత్ సరఫరాతో అవి నిరాటంకంగా నడవడానికి అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ జెన్‌కో(ట్రాన్స్‌కో) సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు తెలిపారు. శనివారం ఆయన కరీంనగర్ జిల్లాలోని రామడుగు పంపుహౌస్‌ను, 400 కేవీ సామర్థ్యం గల సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న 139 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 7 పంపులను (మొత్తం 973 మెగావాట్లు) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

. ఏ క్షణాన గోదావరి నీళ్లు రామడుగు చేరుకున్నా వెంటనే ఎగువకు ఎత్తిపోసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

"రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి అత్యంత ముఖ్యమైన లిఫ్టింగ్ మనులను ట్రాన్స్‌కో ద్వారా చేపట్టాం. ఇంత పెద్ద లిఫ్టులను నడిపిన చరిత్ర, అనుభవం ప్రపంచంలో మరే విద్యుత్ సంస్థకూ లేదు. రామడుగు వద్ద ఏర్పాటు చేసిన పంపులు ప్రపంచంలోనే అత్యధిక సామర్థ్యం కలవి. కన్నెపల్లి వద్ద 11, అన్నారం వద్ద 8, సుందిళ్ల వద్ద 9, నందిమేడారం వద్ద 7, తిప్పాపూర్ వద్ద 4, చంద్రూపూర్ వద్ద 4 పంపులు ఏర్పాటు చేశాం. గోదావరి నీళ్లు ప్రస్తుతం సుందిళ్లకు చేరుకుంటున్నాయి. త్వరలోనే ఎల్లంపల్లి, నందిమేడారం ద్వారా రామడుగుకు వస్తాయి. అక్కడి నుంచి శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు, మిడ్ మానేరుకు నీటి పంపింగ్ జరుగుతుంది. మిడ్ మానేరు ద్వారా తిప్పాపూర్, చంద్రూపూర్, తుర్కూపూర్ మీదుగా మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వరకు నీటిని తరలిస్తాం" అని సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు చెప్పారు.

హెచ్‌ఐవీ రక్తం ఎక్కిస్తారా?

- ఆ బాలుడికి రూ.20 లక్షలు చెల్లించండి
- చెన్నైలోని అదనపు సిటీ సివిల్ కోర్టు జడ్జి ఆదేశం

వడపళని (చెన్నై), న్యూస్‌టుడే: శస్త్రచికిత్స సమయంలో ఓ ఏడు నెలల బాలుడికి హెచ్‌ఐవీ రక్తాన్ని ఎక్కించిన ఘటనపై చెన్నైలోని 17వ అదనపు సిటీ సివిల్ కోర్టు జడ్జి తీర్పునిచ్చి తీవ్రంగా స్పందించారు. 20 ఏళ్ల నాటి ఈ కేసులో బాధిత బాలుడికి రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని చెన్నైలోని 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్, హాస్పిటల్ డీసీఎచ్ ఆదేశించార్రు. బాధితుడి తల్లి చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. "మా ఏడు నెలల బాబుకు విరేచనాలు, వాంతులు నియంత్రణ కాకపోవడంతో 1999 ఫిబ్రవరిలో ఈ ఆసుపత్రిలో చేర్పించాం. వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించి, రక్తాన్ని ఎక్కించారు. అయినప్పటికీ బాబుకి ఆరోగ్యం కుదుటపడకపోవడంతో తిరిగి ఆసుపత్రిలో చేర్పాం. మళ్లీపోట రక్త పరీక్ష చేయగా హెచ్ ఐవీ ఉన్నట్లు తేలడంతో కోర్టును ఆశ్రయించాం' అని ఆమె తెలిపారు.

ఆన్‌లైన్‌లోనే పర్మిట్ల పునరుద్ధరణ

- రవాణా శాఖ నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: రవాణాశాఖ కార్యాలయానికి వాహనదారులు రావాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్ ద్వారా అన్ని సేవలు అందించనున్నారు. అనివార్యంగా ఉన్న డ్రైవింగ్ పరీక్షలను మాత్రమే దరఖాస్తుదారులు కార్యాలయంకు రావాల్సి ఉంటుంది. లైసెన్సులు, పర్మిట్ల పునరుద్ధరణ కోసం ప్రస్తుతం రవాణా కార్యాలయంకు రావాల్సి ఉండగా.. ఇక నుంచి ఆ ప్రక్రియను కూడా ఆన్‌లైన్ ద్వారానే నిర్వహించాలనే నిర్ణయానికి అధికారులొచ్చారు. డీలర్ల వద్దే వాహన రిజిస్ట్రేషన్ జరిగే ప్రక్రియను కూడా త్వరలో ప్రారంభించాలని యోచిస్తున్నారు. రవాణా శాఖలో ఆన్‌లైన్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే ఉద్దేశంతో అధికారుల కమిటీ శనివారం రవాణా భవన్‌లో సమావేశమై ఈ నిర్ణయాలు తీసుకుంది. సమావేశానికి రవాణా, రహదారులు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ అధ్యక్షత వహించారు. సంయుక్త కమిషనర్లు సి.రమేష్, కె.సాంబశివ పాల్గొన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, రిజిస్ట్రేషన్ ప్రమీకరణ తాలూకా ప్రతులను వెనువెంటనే మెయిల్ ద్వారా దరఖాస్తుదారులకు పంపాలని కమిటీ నిర్ణయించింది. ఒక వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్సు మంజూరైన పక్షంలో దాని తాలూకూ కార్డును రవాణా శాఖ స్పీడ్ పోస్టులో దరఖాస్తుదారులకు పంపుతోంది. అది అందలానికి కొంత సమయం పడుతోంది. అప్పటివరకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా అందుకు సంబంధించిన పత్రాలు(కార్డు నమూనా)ను మెయిల్ చేయాలని ఉన్నతాధికారుల కమిటీ నిర్ణయించింది.

పాత అనకట్టల భద్రతకు రూ.665 కోట్లతో ప్రతిపాదనలు

ఈనాడు, హైదరాబాద్: పాత అనకట్టల భద్రతకు తగినన్ని చర్యలు తీసుకునేలా రూ. 665 కోట్ల మేరకు ప్రతిపాదనలను కేంద్ర జల సంఘానికి రాష్ట్రప్రభుత్వం సమర్పించింది. ఆ సంఘం, ప్రమంబన్నాకు ఆర్థికసాయంతో 'అనకట్టల భద్రత, పునరుద్ధరణ ప్రాజెక్టు'లో భాగంగా చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. దీనికి సీటీ పారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్ అధ్యక్షతన 33 ప్రాజెక్టులకు చెందిన ముఖ్య ఇంజినీర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు. పాత ప్రాజెక్టుల గేట్లు, ఇతర పరికరాల మరమ్మతులు, కట్టల పునరుద్ధరణ పనులకు నిధులు అందజేస్తారు. వీటిలో 70 శాతం ప్రపంచ బ్యాంకు, మిగతాది రాష్ట్రప్రభుత్వం భరిస్తాయి. శ్రీరాంసాగర్‌కు రూ.60 కోట్లు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రూ.70 కోట్లకు పైగా వ్యయం చేసేందుకు అంచనాలను పేర్కొన్నారని సమాచారం.

నేటి నుంచి జీఎస్‌ఎల్‌వీ కౌంట్‌డౌన్

- రాకెట్ సన్నద్ధత సమావేశంలో శాస్త్రవేత్తల నిర్ణయం
- రేపు మధ్యాహ్నం 2.43 గంటలకు చంద్రయాన్-2

శ్రీహరికోట, న్యూస్‌టుడే: భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన శ్రీ హరికోట శ్రీహరి నెల్లూరు జిల్లాలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం పరిధిలో సోమవారం మధ్యాహ్నం 2.43 గంటలకు నింగిలోకి జీఎస్ఎల్‌వీ-మార్క్3ఎం1 వాహక నౌకను ప్రయోగించడానికి శాస్త్రవేత్తలు సర్వం సిద్ధం చేశారు. రాకెట్ సన్నద్ధత సమావేశం శనివారం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. షార్‌లోని కల్పన అతిథి గృహంలో శనివారం ఈ సమావేశం మీడియా కాన్ఫరెన్సు విధానంలో జరిగింది. దీనిలో పాల్గొన్న శాస్త్రవేత్తలు ఈ వాహక నౌక ప్రయోగంపైనే ప్రధానంగా చర్చించారు. ప్రయోజకౌన్ దళలో పచ్చిన సాంకేతిక లోపంతో ఈనెల 14న ప్రయోగానికి 56 నిమిషాల ముందు దీనిని వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఆ లోపాన్ని ఎలా అధిగమించారు, మున్ముందు ఇలాంటివి తలెత్తకుండా తీసుకున్న చర్యలేమిటి, అయిదు రోజుల వ్యవధిలో చేసిన పనులపై సమావేశంలో సమీక్షించారు. అనంతరం పొద్దు పోయేవరకు లాంచ్ ఆథరైజేషన్ బోర్డు (ఎల్బీబీ) సమావేశం జరిగింది. ఎల్బీబీ ఛైర్మన్‌గా ఉన్న రాజారాజన్.. వాహక నౌక ప్రయోగానికి ఈ సమావేశంలో అనుమతి ఇచ్చారు. కౌంట్‌డౌన్ ఆదివారం సాయంత్రం 6.43 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇది 20 గంటలపాటు నిరంతరాయంగా కొనసాగిన తరువాత జీఎస్ఎల్‌వీ-మార్క్3ఎం1 వాహకనౌక 3.8 టన్నుల బరువు గల చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని రోదసిలోకి మోసుకెళ్లనుంది.

'అన్నారం' మొదటి పంపు వెట్‌రన్ ప్రారంభం

అన్నారం పంపుహౌస్ పైపుల నుంచి ఎత్తిపోస్తున్న నీరు

మంథని (గ్రామీణం, మహదేవపూర్, కాళేశ్వరం, న్యూస్‌టుడే : పెద్దపల్లి జిల్లా మంథని మండలం కాసిపేట వద్ద నిర్మించిన అన్నారం పంపుహౌస్ మొదటి పంపు వెట్‌రన్‌ను శనివారం నిర్వహించారు. అన్నారం బ్యారేజీలో 5.7 టీఎంసీల నీరు ఉండటంతో పంపుహౌస్‌ను చేరింది. శుక్రవారం పంపుహౌస్‌లోని పంపులకు పూజలు చేసి, వెట్‌రన్ చేపట్టడానికి ప్రయత్నించగా సవలం కాలేదు. దీంతో డ్రై రన్ నిర్వహించారు. మోటార్లలో ఏర్పడిన సాంకేతిక లోపాలను సరిచేసి, శనివారం మధ్యాహ్నం 3.45 గంటలకు మొదటి పంపుతో సుందిళ్ల బ్యారేజీకి నీటిని తరలించేందుకు వెట్‌రన్ చేపట్టారు. హెడ్ రెగ్యులేటర్‌లోని మూడు గేట్లను ఎత్తి గోదావరి జలాలను పోలోజేసేలోకి తీసుకొని, పంపును ప్రారంభించారు. నీటిని 1.3 కిలోమీటర్ల దూరం డెలివరీ సిస్టర్న్‌కి తరలించారు. ఇది 20 నిమిషాల పాటు కొనసాగింది. రెండోసారి సాయంత్రం 5 గంటలకు పది నిమిషాల పాటు పంపును నడిపారు. మొదటి పంపును 90 శాతం ఆర్పీఎంతో నడిపామని, శతశాతం ఆర్పీఎంతో నడిపిన తర్వాత నిరంతరం నడిపిస్తామని ఈఎన్‌సీ వెంకట్రేశ్వర్లు తెలిపారు. ఒక పంపు రోజుకు 0.25 టీఎంసీ నీటిని ఎత్తిపోస్తుందని, పంపుహౌస్‌లో 4 మోటార్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. మొదట పంపును 90 శాతం ఆర్పీఎంతో నడిపి నీటిని ఎత్తిపోస్తామని ఆయన పేర్కొన్నారు. మల్లపల్లి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజీ నుంచి నీటిని కిందకు వదులుతున్నారు. శనివారం మూడు గేట్లను అరమీటరు ఎత్తు తెరిచి ఉంచారు. దీంతో 10,000 క్యూసెక్కుల మేర నీరు దిగువకు వెళ్లింది. ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజీలో 7.0 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కన్నెపల్లి పంపుహౌస్‌కు చెందిన వరుస క్రమంలోని 2, 7 పంపులను ఏకకాలంలో ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

నడిపించటమే కాదు.. నియంత్రించటమూ తెలుసు!



బోసి నోరు, బక్క మనిషి.. స్వతంత్ర సంగ్రామం కోసం ఈ అజాత భారత జన సంధ్రాన్ని ఎలా కదిలించాడన్నది ఎప్పటికీ అనక్షరమే! ప్రజలను ముందుకు నడిపించటంలోనే కాదు, అవసరమైతే గట్టిగా నియంత్రించటంలో కూడా ఆయన దిట్ట! అందుకు గాంధీజీ అనుసరించే విధానాలు కూడా భిన్నంగానే ఉండేవి. 1929లో ఆంధ్ర ప్రాంత పర్యటనలో చోటుచేసుకున్న ఈ అనక్షర ఘట్టమే ఇందుకు తార్కాణం...

అప్పటికే సుదీర్ఘంగా ప్రయాణించి అలసిపోయిన గాంధీజీ ఏప్రిల్ 21 ఉదయం 11 గంటల ప్రాంతంలో పల్నాడు తాలూకా రెంటచింతల గ్రామం చేరుకున్నారు. అక్కడ నిర్వాహకులు 1000 రాట్నాలతో వడికే ఆదుత్తర ప్రదర్శన ఉంటుందని ముందే సెప్పారుగానీ.. తీరా ఆ ఊరు చేరే సరికి అక్కడ ఒక్క రాట్నమూ లేదు. అక్కడి జిన్నింగ్ ఫ్యాక్టరీ గోడను ఆనుకుని ఓ తాటాకుల పాక గాంధీజీకి బసగా ఏర్పాటు చేశారు. వేడి గాలి రివ్వున విసిరి కొడుతోంది. గాంధీజీ ఆ పాకలోకి ప్రవేశిస్తూ, "జనం మన ప్రశాంతతకు భంగం కలిగించకూడదని ముందే వెళ్లిపోయి ఉంటే ఈ ఏర్పాట్లు అడ్డుపడనే సెప్పాలి" అంటూ నవ్వుకున్నారు. కానీ ఆయన ఆశ అట్టే సేపు నిలవలేదు. పొద్దుగూట కిరిగే లోపే చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జనం విపరీతంగా తరలివచ్చి ఆ తాటాకుపాకను ముట్టడించేశారు. వాళ్ల తాకిడికి పాక ఊగిపోయింది. మదుగు కోసం కట్టిన దడులకు చిల్లులు పెట్టి వాటిలో నుంచి వేంకట్టీ కళ్లతో పాకలోకి తొంగి చూడటం మొదలుపెట్టారు. చివరికి స్నానాల గదిని కూడా వదిలిపెట్టలేదు. గాంధీజీ ఇదంతా ఓ కంట చూస్తూనే ఉన్నారు. కొంత సేపటికి ఇక లాభం లేదని గ్రహించి.. ఒక్క ఉదుటన సభ కోసం ఏర్పాటు చేసిన వందిరిలో వేదిక మీదికి ఎక్కి కూర్చున్నారు. తన చుట్టూ ఎవర్దూర లేనట్టు, అసలు తనకే లోకమే పట్టనట్టుగా వేదిక మద్దన కూర్చుని తదేకంగా ఉత్తరాలు రాసుకోవటం మొదలెట్టారు. అది చూస్తూనే చుట్టూ ఆశేషంగా మూగిన జనం మెల్లగా సర్దుకోవటం ఆరంభించారు. క్రమేపీ ఏ చప్పుడూ చేయకుండా ఆ ఎండలో మాడుతూ కూడా నిశ్చబ్దంగా కూర్చుండిపోయారు. కొంత సేపైన తర్వాత జనం తమ తప్పును గుర్తించినట్టుగా అర్థమైంది. అప్పుడు గాంధీజీ సభ జరిపారు!

(ఈ అనుపమాన్ గాంధీజీ వ్యక్తిగత కార్యదర్శి ప్యారేలాల్ 'యంగ్ ఇండియా' పత్రిక 9.5.1929 సంచికలో పంచుకున్నారు)

గ్రహం అనుగ్రహం

21-7-2019 ఆదివారం

శ్రీ వికారి నామ సంవరం॥ దక్షిణాయనం; గ్రీష్మ రుతువు; ఆషాఢ మాసం; బహుళ పక్షం; చవితి: ఉ.8.31 తదుపరి పంచమి; పూర్వాభాద్ర నక్షత్రం: పూర్తి; అమృత ఘడియలు: రా.11.16 నుంచి 1.02 వరకు; వర్జ్యం: ఉ.10.55 నుంచి 12.41 వరకు; దుర్ముహూర్తం: సా.4.48 నుంచి 5.40 వరకు; రాహుకాలం: మ.4.30 నుంచి 6.00 వరకు; సూర్యోదయం: ఉ.5-38, సూర్యాస్తమయం: సా.6.32

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ	నిజామాబాద్	33.6	26.8
కడప	37.0	27.0	రామగుండం	33.6	25.0
తిరుపతి	36.8	25.5	సూర్యాపేట	33.0	26.5
నెల్లూరు	36.0	26.0	కరీంనగర్	32.0	24.0
నల్గొండ	35.4	23.0	విజయవాడ	31.5	25.2
ఆదిలాబాద్	35.3	25.8	ఖమ్మం	31.0	28.0
హన్మకొండ	35.2	24.8	హైదరాబాద్	31.0	22.6
నిజామాబాద్	34.6	22.8	మెదక్	30.2	26.0
			గుంటూరు	29.9	25.1
			మహబూబ్‌నగర్	29.0	25.0

గురుకుల టీచర్ TET All Subjects P-I & P-II
కొత్త బ్యాచ్‌లు నేడే ప్రారంభం
Winners
ఉచిత శిక్షణ SC,ST,BC,EBC(OC) గ్రూప్-1,2,3, SI, PC NEW BATCH 22nd TET-1,2+SGT 24th
VIJETHA STUDY CENTRE
New Batch Starts on 21st July for ECET Regular / Backlog Subjects SUB-ENGG Regular / Weekend Batches SAIMEDHA Koti, Hyd. 9246212138
TET గురుకుల టీచర్ TGT, PGT, PET
బ్యాచ్‌లు ప్రారంభం : 22-7-2019
TET + Gurukul Intensive Batch
బాస 8686344155 7674883883
IAS / IPS ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు IAS / IPS శిక్షణ అడ్మిషన్స్ జరుగుతున్నవి
CHALLENGER JUNIOR & DEGREE COLLEGE CIVIL SERVICES ACADEMY MOINABAD, HYDERABAD. 8340960001, 02, 03, 05
ప్రముఖ సైకాలజీ లెక్చరర్ సుదర్శన్‌కుమార్ అడ్మిన్‌లలో... హైదరాబాద్ ఫ్యాకల్టీచే...
TET-గురుకుల TGT PGT
స్కూల్‌బ్యాచ్ ప్రారంభం July 22nd @ 9 am
టీచర్, అకాడమీ హన్మకొండ. 8498908666 ఖమ్మం. 96665 11157
తెలంగాణ SI పరీక్షలలో స్టేట్ 1st ర్యాంక్ సాధించిన శ్యామ్ ఇనిస్టిట్యూట్
Marks: 297 K. Appala Sun! H.No: 3016235 Reg No. 1146996 పిలవరుపల్లి
SI & కానిస్టేబుల్స్ 5వ బ్యాచ్: 5-8-19
STATE RANK SI - 2018
శ్యామ్ ఇనిస్టిట్యూట్ కాకతీనగర్, తుర్కయంజాల్ జిల్లా. ESTD: 2001 సెల్: 9848256254, 9848136254
SI & కానిస్టేబుల్స్
2019 జం. S.I. పోలీసులో యూనిక్ ప్రదర్శనం
మెయిన్ ఫస్ట్ పేపర్‌లో 65% S.I. పోస్ట్‌గాన ఎంపికైన వారు యూనిక్
1st Rank 282 PRASHANTH 1st Rank 281 SOWMYA SWETHA 1st Rank 229 K. PRADEEP KUMAR
UNIQUE TOP-10 Ranks in S.I. Results
లాంగ్ టర్మ్ కొత్త బ్యాచ్‌లు 22-7-2019@9am
Separate Batches for TM / EM
యూనిక్ స్టేట్ సర్వీస్ 9492489922 9866649922
PROF. G. RAM REDDY CENTRE FOR DISTANCE EDUCATION
(Recognized by the Distance Education Bureau, UGC, New Delhi India)
OSMANIA UNIVERSITY, Hyderabad - 500007, Telangana State, INDIA
(A University with Potential for Excellence and Re-accredited by NAAC with 'A' grade)
ADMISSION NOTIFICATION FOR THE ACADEMIC YEAR 2019-20 COURSES OFFERED

Course	Years	Eligibility
M.B.A	2 yrs	Graduate with qualifying in TS ICET / AP ICET -2019 or ET conducted by PGRRCDE, OU.
M.C.A	3 yrs	Any Graduate with qualifying in TS ICET / AP ICET -2019 or ET conducted by PGRRCDE, OU.
M.A.(Urdu/Hindi/Telugu/Sanskrit/English)	2 yrs	A Graduate in the concerned subject
M.A/Philosophy/ Sociology/ Public Personnel Mgt.)	2 yrs	Graduate of any faculty
M.A. (Economics/ Pol. Science/ History/Psychology)	2 yrs	A Graduate in the concerned subject at U.G. level
M.Com	2 yrs	Pass in B.Com
M.Sc (Mathematics)	2 yrs	Graduate in the concerned subject
M.Sc. (Statistics)	2 yrs	Graduate with Mathematics and Statistics
B.A.	3 yrs	Inter or 10+2 level exam Pass
B.A. (Mathematics&Statistics)	3 yrs	Inter or 10+2 with Mathematics as one of the optional subject
B.Com(General)	3 yrs	Inter or 10+2 level exam Pass
B.B.A	3 yrs	Inter or 10+2 level exam Pass
P.G. Diploma in Mathematics	1 yr	Graduate of any faculty. (3 YDC)
P.G. Diploma in English Language Teaching	1 yr	Graduate of any faculty. (3 YDC)
P.G. Diploma in Business Management	1 yr	Graduate of any faculty. (3 YDC)
P.G. Diploma in Bioinformatics	1 yr	B.Sc/ M.Sc / B.Sc(Ag.)/B.Pharmacy/ BVSc/MBBS/ BDS/ BAMS/ BUMS /BHMS/ BE with 50% of marks
P.G. Diploma in computer Applications(Two Semesters)	1 yr	Graduate of any faculty

For on-line registration and admission details visit website: www.oucde.net
Admissions start from 18th July, 2019. Last date for Admission with out Late fee is: 30th September, 2019.
Sd/- DIRECTOR
ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్
విద్యుత్ సౌధ, విజయవాడ - 520 004.
ప్రకటన
1) దరువు తెలియనవ

షీలాదీక్షిత్ కన్నుమూత

- పెద్ద దిక్కును కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రముఖులు

షీలాదీక్షిత్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ

ఈనాడు, దిల్లీ: దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ దిగ్గజ నేత షీలాదీక్షిత్ (81) కన్నుమూశారు. శనివారం ఉదయం తీవ్ర గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఇక్కడి పోర్టిస్ ఎస్కార్ట్స్ హార్ట్ ఇన్స్టిట్యూట్‌లో చేర్చించారు. ఆసుపత్రి వైద్యన్ ఆశీష్ సేన్ నేతృత్వంలోని బృందం ఆమెకు అత్యాధునిక వైద్య సేవలు అందించింది. పరిస్థితి మెరుగుపడినప్పటికీ రెండోసారి గుండెపోటు రావడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో సాయంత్రం 3.55 గంటలకు ఆమె తుదిశ్వాస విడిచారు. హృద్రోగ సమస్య షీలాను చాలా కాలంగా వెంటాడుతూ వచ్చింది. 2012లో యాంజియో ప్లాస్టీ చేయించుకున్న ఆమెకు... 2018లో ప్రాన్స్‌లోని ఓ ఆసుపత్రిలో గుండెకు శస్త్రచికిత్స కూడా జరిగింది.

ఇందిరాగాంధీ ప్రోద్బలంతో అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చిన షీలా... అంచెలంచెలుగా ఎదిగి 1998 నుంచి 2013వరకు వరుసగా 15 ఏళ్లపాటు దిల్లీ ముఖ్యమంత్రిగా పనిచేశారు. వరుసగా మూడుసార్లు హస్తిన్‌లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి, శక్తిమంతమైన నాయకురాలిగా గుర్తింపు పొందారు. ఆమె హయాంలోనే దేశ రాజధాని కొత్త రహదారులు, ఫ్లైఓవర్లు వంటి అదునిక సొబగులు అద్దుకొని నగరవాసుల జీవితాలను సులభతరం చేశాయి. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవమున్న ఆమె 'సిటిజన్ దిల్లీ: మై ప్రైడ్స్, మై లైఫ్' పేరున నిరుడు ఆత్మకథను ప్రచురించారు. నిరాడంబరంగా ఉండే షీలాకు పాశ్చాత్య సంగీతమంటే ప్రాణం. చదవడమన్నా, రకరకాల పాదరక్షలను ధరించడమన్నా బాగా ఇష్టమేనాట.

ప్రేమించి పెళ్లాడి...

నేత చీర.. ముదిమి వయసు.. ముగ్గుబుట్ట లాంటి తల.. కళ్లలో ఆప్యాయత.. మాటల్లో మృదుత్వంతో బామ్మను తలపించే షీలా.. 1938 మార్చి 31న పంజాబ్‌లోని కపుర్తలలో జన్మించారు. విద్యాభ్యాసమంతా దిల్లీలోనే సాగింది. ఆమె అసలు పేరు షీలాకపూర్. పశ్చిమ బెంగాల్ మాజీ గవర్నర్ ఉమాశంకర్ దీక్షిత్ కుమారుడు, ఏఎఐసీ అధికారి వినోద్ దీక్షిత్‌ను ప్రేమ వివాహం చేసుకుని షీలాదీక్షిత్‌గా మారారు. అత్తవారిది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ పాత్రమిలు నియోజకవర్గం కావడంతో ఆమె ఒకసారి అక్కడి నుంచి పోటీచేసి గెలుపొందారు. షీలాకు ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. కుమారుడు సందీప్ దీక్షిత్ దిల్లీ నుంచి ఎంపీగా పనిచేశారు. 1984 నుంచి 1989 వరకు ఉత్తర్‌ప్రదేశ్‌లోని కన్నౌజ్ నియోజకవర్గం నుంచి షీలా లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. 1986-89 మధ్య ప్రధానమంత్రి కార్యాలయం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. 1998 ఎన్నికల్లో దిల్లీలో కాంగ్రెస్ పార్టీ గెలవడంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పట్నుంచి 2013 వరకు సుదీర్ఘ కాలం ఆ పదవిలోనే కొనసాగారు. ఆ ఏడాది ఆనంద్ ఆద్మీ ఎన్నికల్లో ఆప్ ముఖ్యమంత్రి అభ్యర్థి అరవింద్ కేజ్రీవాల్ చేతిలో ఓటమిచవిచూశారు. తర్వాత ఆమెను అప్పటి యూపీఏ ప్రభుత్వం కేరళ గవర్నర్‌గా నియమించింది. 2014 మార్చి 11 నుంచి ఆగస్టు 25 వరకు షీలా ఆ హోదాలో కొనసాగారు. కేంద్రంలో మోదీ సర్కారు ఏర్పడిన తర్వాత ఆమె గవర్నర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అప్పటి నుంచి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చిన షీలా... ఈ ఏడాది మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఈశాన్య దిల్లీ నుంచి పోటీచేసి, బాజపా అభ్యర్థి మనోజ్ తివారీ చేతిలో ఓడిపోయారు. వచ్చే ఏడాది దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్న తరుణంలో ఆమె తుదిశ్వాస విడవడం కాంగ్రెస్‌కు పెద్ద దెబ్బ. గాంధీ కుటుంబానికి షీలా అత్యంత ఆప్తురాలు. అవాయింట్‌మెంట్ లేకుండానే సోనియా, రాహుల్ నివాసాలకు వెళ్లగలిగే చొరవ, సాన్నిహిత్యం ఆమెకు ఉన్నాయి. అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా... దిల్లీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్న ఆమె అధికారాలను పార్టీ ఇన్‌చార్జి మూడు రోజుల కిందటే ముగ్గురు కార్యనిర్వాహక అధ్యక్షులకు అప్పగించారు.

మోదీ, సోనియా నివాళులు

ప్రధాని మోదీ, యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తదితరులు షీలా నివాసానికి వెళ్లి... ఆమె పార్థివదేహం వద్ద మనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సంతాపాల వెల్లువ...

షీలాదీక్షిత్ హయాంలో దిల్లీ గణనీయమైన అభివృద్ధి సాధించిందని, ఇందుకుగాను చిరకాలం గుర్తుండిపోతారని రాష్ట్రపతి కోవింద్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆమె మృతిపట్ల ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రగాఢ సంతాపం తెలిపారు. షీలా గొప్ప ముదుసువ్వనా అని, దిల్లీ అభివృద్ధిలో ఆమె కీలకపాత్ర పోషించారని ప్రధాని మోదీ అన్నారు. జీవితాంతం కాంగ్రెస్‌కే అంకితమైన ముదుసువ్వనిగా పార్టీ కోల్పోయిందని రాహుల్‌గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. "షీలాదీక్షిత్ మరణవార్త విని భీతావహుడనయ్యా. ఆమె కాంగ్రెస్ పార్టీ ముద్దుబిడ్డ. వ్యక్తిగతంగా ఎంతో బంధం ఉంది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా దిల్లీకి అలుపెరుగని సేవ చేసిన ఆమె మృతి తీరని లోటు" అని ఆయన పేర్కొన్నారు. ప్రియాంక కూడా ట్విటర్‌లో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, బాజపా అగ్రనేత అద్వాణీ, ఆ పార్టీ అధ్యక్షుడు అమిత్ షా, దిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు... పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖ గాయని లతా మంగేష్కర్, బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్‌కుమార్ తదితరులు విచారం వెలిబుచ్చారు. షీలా గౌరవార్థం దిల్లీ ప్రభుత్వం రెండు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది.

సోనియాగాంధీతో షీలాదీక్షిత్

'వర్క్ టు రూల్'తో నిరసన

వీఆర్‌వోల సంఘం వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: గ్రామ రెవెన్యూ అధికారులంతా (వీఆర్‌వో) ఈ నెల 27 తేదీ వరకు 'వర్క్ టు రూల్' పాటించేందుకు నిర్ణయించినట్లు గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీఆర్‌వోలపై సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధించేవిగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య విధులో ఉండి కచ్చితమైన సేవలు అందిస్తామని, నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తామని వెల్లడించారు. భూ ప్రక్షాళనలో విధి విధానాలు, ప్రభుత్వం నుంచి లిఖిత హామీలేం ఇవ్వలేదు అని ఎలాంటి ఆదేశాలు లేవనీయకుండా మౌఖిక ఆదేశాలను అమలు చేస్తూ 90 శాతం భూ దస్తులను సవరించే కార్యక్రమంలో వీఆర్‌వోలు విధులు నిర్వర్తించారని చెప్పారు. చివరికి తమ సమస్యలను పరిష్కరించాలన్న ప్రభుత్వమే కక్ష సాధింపునకు పాల్పడితే తాము ఎవరికి చెప్పుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.

CENTRAL INSTITUTE OF PLASTICS ENGINEERING & TECHNOLOGY (CIPET)
(Dept. of Chemicals & Petrochemicals, Ministry of Chemicals & Fertilizers, Govt. of India)
IDA, Phase-II, Cherlapally, Hyderabad - 500 051.AN ISO 9001:2015 CERTIFIED INSTITUTION
Courses Approved by AICTE
ADMISSIONS FOR LATERAL ENTRY IN DIPLOMA IN PLASTICS TECHNOLOGY (DPT) DIPLOMA IN PLASTICS MOULD TECHNOLOGY (DPMT)
Excellent Placement track record
Eligibility for Direct Admission in 2nd Year DPT & DPMT : 12th Std. (MPC) /ITI
Spot Admissions Starts From : 15.07.2019
Last date : 31.07.2019
The candidates have to bring their original certificates for interview cum admission.
Further details Please Call: 9959333414 / 9849599133

SAROJINI NAIDU VANITA PHARMACY MAHA VIDYALAYA
(Sponsored by The Exhibition Society) An ISO 9000:2015 certified Institution
(Affiliated to Osmania University, Approved by AICTE & PCI)
NBA ACCREDITED B. PHARMACY COURSE
H.No. 12-5-31 & 32, Vijayapuri Colony, Bathukamma Kunta, Tarnaka, Secunderabad-500017
Ph.040-27002221, 9248077972 www.snvpharmacycollege.com, Email :snvpmv_2006@rediffmail.com
ADMISSION NOTIFICATION FOR CATEGORY 'B' SEATS FOR THE YEAR 2019-20

COURSE	Intake	B-Category
B.Pharmacy	100	30
M. Pharmacy (Pharmaceutical Chemistry)	15	5
Pharm.D	30	9

Applications are available at college office on all working days from 10 a.m. to 4.30 p.m. The last date for the admission of filled-in applications is 31-7-2019 along with relevant documents and the eligibility for admission will be per the rules of Government of Telangana.
Hostel Facility In Campus Available
Sd/- (R.SUKESH REDDY) Honorary Secretary

కేసీఆర్, టీపీసీసీ నేతల సంతాపం

ఈనాడు, హైదరాబాద్: దిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ మృతిపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం తెలిపారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె అరుదైన రాజకీయవేత్త అని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, నిజామాబాద్ మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితలు సంతాపం తెలిపారు. షీలా దీక్షిత్ మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతరావు, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ తదితరులు వేర్వేరు ప్రకటనల్లో సంతాప వ్యక్తం చేశారు. 15 సంవత్సరాలు దిల్లీ ముఖ్యమంత్రిగా సమర్థవంతంగా పని చేసిన షీలా మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని నివాళులర్పించారు.

రోగ నిర్ధారణలో ముందడుగు

- సీసీఎంబీలో కొత్తతరం సీక్వెన్సింగ్ (ఎన్‌జీఎస్) సదుపాయం
- యంత్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి హర్షవర్ధన్
- జన్యు నిర్మాణంపై అంచనా, క్యాన్సర్ లాంటి వ్యాధుల చికిత్సకు మార్గం సుగమం

ఈనాడు, హైదరాబాద్: అత్యధిక జనాభా, జన్యు వైవిధ్యం కలిగిన మన దేశంలో ఎక్కువమంది జన్యురహమైన వ్యాధులతో బాధపడుతున్నారు. ఆ తరహా వ్యాధుల మూలాలు తెలుసుకునేందుకు పరిశోధనలు కొనసాగుతున్నా పరిమిత సాంకేతిక పరిజ్ఞానంతో జన్యు విశ్లేషణకు చాలా సమయం పడుతోంది. ఈ ప్రక్రియను సులభతరం చేసేందుకు హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ(సీసీఎంబీ) కొత్తతరం సీక్వెన్సింగ్(ఎన్‌జీఎస్) సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దాదాపు రూ.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన యంత్రాన్ని కేంద్ర ఆరోగ్య శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి హర్షవర్ధన్ శనివారం ప్రారంభించారు. 'ఈ అదునాతన సాంకేతికతతో ఒక రోజులో 30 మందికి సంబంధించిన జన్యువులను, 384 క్లినికల్ నమూనాలను విశ్లేషించొచ్చు. కేవలం 8 నిమిషాల వ్యవధిలో 80 వేల కణాల జన్యువుల ప్రవర్తన తీరును(ట్రాన్స్‌క్రిప్ట్‌లను) బార్ కోడింగ్ విధానాల్లో గుర్తించే సామర్థ్యం దీనికి ఉంది. క్యాన్సర్ వంటి రోగాలపై మరింత అవగాహన పొందేందుకు, కణజ్జల వస్తున్న జన్యు వైవిధ్యం గుర్తించడం ద్వారా ఈ వ్యాధుల నిర్మూలన, మెరుగైన చికిత్సకు మార్గం సుగుమం అవుతుంది' అని సీసీఎంబీ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

ఐజీసీబీలో మూడోతరం రసాయనాల తయారీ

కైతలు తమ పంటలను చీడల నుంచి కాపాడుకునేందుకు విచ్చలవిడిగా పురుగు మందులను వాడుతున్నారు. చాలావరకు చీడపీడలు పురుగుమందులను తట్టుకునే సామర్థ్యాన్ని సెంపొందించుకోవడంతో పంట దిగుబడి తగ్గిపోతుంది. ఆహార ఉత్పత్తులో రసాయన అవశేషాలు కలిసి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. చీటన్నింటికి పరిష్కారంగా మూడోతరం పురుగుమందుల తయారీకి అవసరమైన 18 రకాల రసాయనాలను హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీలో ఉత్పత్తి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన అగ్రోమిషన్ ప్రాజెక్టులో భాగంగా ఐఐసీటీకి రూ.55 కోట్లతో పైలెట్ ప్రాజెక్టు మంజూరైంది. ఇందులో భాగంగా మౌలాలిలో ఆగ్రో కెమికల్స్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణానికి కేంద్ర మంత్రి హర్షవర్ధన్ శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం కేంద్ర మంత్రి జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్)లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపు లోక్‌సభలో జాతీయ వైద్య కమిషన్ బిల్లు: కేంద్ర మంత్రి హర్షవర్ధన్

దేశ వైద్య విద్యా రంగంలో భారీ సంస్కరణలు తీసుకురాబోతున్న జాతీయ వైద్య కమిషన్ బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టబోతున్నట్లు కేంద్ర మంత్రి హర్షవర్ధన్ తెలిపారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో దీన్ని ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదంతో బిల్లు త్వరలోనే చట్టంగా రూపుదిద్దుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శనివారం హైదరాబాద్‌కు వచ్చిన మంత్రి మీడియాతో మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్‌తో 32 లక్షల మంది ప్రయోజనం పొందారని, 16 వేల ఆసుపత్రులు ఈ పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. తెలంగాణ, ఒడిశా, దిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు మాత్రమే ఈ పథకంలో చేరలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. చేరని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రదింపులు జరుపుతున్నామని, ఒడిశా ప్రభుత్వం అంగీకారం తెలిపిందని పేర్కొన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తున్నారంటూ పోలీసుల వేధింపులు

- రైతు ఆత్మహత్యాయత్నం..

పరిస్థితి విషమం

కాగజ్‌నగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు సత్తయ్య

బెజ్జూరు, కాగజ్‌నగర్, న్యూస్‌టుడే: మావోయిస్టులకు సహకరిస్తున్నారంటూ పోలీసులు వేధింపులకు గురిచేయడంతో మనస్తాపంతో తన భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఓ మహిళ ఆరోపించింది. సంఘటనకు సంబంధించి ఆమె తెలిపిన వివరాలు.. కుమరంభీం జిల్లా పెంచికల్‌పేట మండలం మురళీగూడకు చెందిన రైతు గూడ సత్తయ్య మావోయిస్టులకు భోజనాలను ఏర్పాటు చేసినట్లు ఆరోపిస్తూ మూడు రోజులుగా పోలీసులు వేధింపులకు గురిచేశారు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన సత్తయ్య శనివారం తన ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. వెంటనే కుటుంబసభ్యులు సత్తయ్యను చికిత్స కోసం కాగజ్‌నగర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం ఆయన్ను మంచిర్యాలకు తరలించారు. మావోయిస్టులతో తమకు ఎలాంటి సంబంధాలు లేవని బాధితుడి భార్య పుష్పు తెలిపారు. ఆసుపత్రిని కాగజ్‌నగర్ ఇన్‌ఛార్జి డీఎస్పీ సత్యనారాయణ, పోలీసులు సందర్శించి వివరాలను సేకరించారు. ఈ విషయమై పెంచికల్‌పేట ఎస్సై రమేష్‌ను 'న్యూస్‌టుడే' అడగగా సత్తయ్యను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించిన విషయం వాస్తవమేనని, ఎలాంటి వేధింపులకు పాల్పడలేదన్నారు.

NALLA MALLA REDDY ENGINEERING COLLEGE
NAAC - 'A' GRADE, NBA ACCREDITED
COMMITTED FOR QUALITY EDUCATION
'B' CATEGORY / MANAGEMENT SEATS AVAILABLE IN
MECHANICAL, EEE, ECE & CIVIL
Rs. 86,000/- Annual Fee
SCHOLARSHIPS FOR THE MERIT STUDENTS
Contact & Apply Immediately
DIVYANAGAR, Near Narapally on Warangal Road at 16th KM from Hyderabad
9392184186, 9392184234, 040-29705020/29706020, info@nmrec.edu.in

OSG UNIVERSITY
Established under Govt. of A.P. Act No. 3 of 2016
& Recognized by UGC Under Section -2 (f) of UGC Act
NH-16, Viswakarma Nagar, Edugundlapadu, ONGOLE-523262.
Applications are invited from eligible candidates for admission into ICAR F.No.1/19/2019-EQR/Edn. Dt:07.05.2019 for ACCREDITATION courses.
B.Sc(Hons.) -Agriculture
Eligibility: Inter MPC/BiPC , Dip.or equal
M.Sc -Agriculture
Eligibility: B.Sc (Ag) / equal
DIPLOMA IN AGRICULTURE
Eligibility: 10th or equal
Ph.D - AGRICULTURE
Last date for submission of ONLINE applications is 10-08-2019. For details: www.osguniversity.com
Ph.No: 6303098003, 6302247893, 6302255487, 63037 55433
- Registrar

ANURAG ENGINEERING COLLEGE
(An Autonomous Institution)
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH)
Ananthagiri (V & M), Kodad, Suryapet (Dt.)
www.anurag.ac.in Mobile: 98487 22701, 99899 76767
Admission Notification for B-Category Seats
Applications are invited for B-Category Seats for the academic Year 2019-20

B.Tech:	ECE	CSE	EEE	Civil	Mech.	MBA
	54	54	36	36	36	18

The Students can apply by taking application form either from college website or college office on or before 31-07-2019. Application Fee is ₹500/- and Tuition Fee is ₹73,000/-.
The admission will be as per the orders of the Govt. of Telangana and the guidelines by the competent authority.
Sd/- PRINCIPAL
Engineering Engineers

ANURAG PHARMACY COLLEGE
(Approved by AICTE & PCI, Affiliated to JNTUH)
Ananthagiri (Vill & Mandal), Kodad, Suryapet (Dt.)
www.anuragpharmacy.ac.in Mobile: 95531 22271, 99899 76767
Admission Notification for B-Category Seats
Applications are invited for B-Category Seats for the academic Year 2019-20
B.Pharm 30 | Pharm-D 09 | M.Pharm Pharmaceutics 04
The Students can apply by taking application form either from college website or college office on or before 31-07-2019. Application Fee is ₹500/- and Tuition Fee for B. Pharm ₹65,000/-, for Pharm-D ₹68,000/-.
The admission will be as per the orders of the Govt. of Telangana and the guidelines by the competent authority.
Sd/- PRINCIPAL

వికేంద్రీకరణ దిశగా ముందడుగు

పురపాలక చట్టంపై జయప్రకాశ్ నారాయణ్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: తెలంగాణ నూతన పురపాలక చట్టం వికేంద్రీకరణ, జవాబుదారీతనం దిశగా బలమైన ముందడుగు అని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ్ అన్నారు. పౌర సేవలను హక్కుగా అమలు చేసేలా చట్టాన్ని తీసుకొచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, శాసనసభకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రజల మీద పెత్తనం చేయడం, వారిని ఎంత పీడిస్తే అంత గొప్ప అనే ధోరణిని ప్రభుత్వ ఉద్యోగులే తొలగించాలన్న ఆకాంక్ష సర్కారుదే స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పారదర్శమాజం అభినందనలకే పరిమితం కాకుండా ప్రభుత్వానికి మద్దతిచ్చి, చట్టం సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్న రీతిలో స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులివ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తొలుత కనీసం 10 శాతం నిధులైనా కేటాయించాలని ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

24న సీపీజీఈటీ ప్రాథమిక కీ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: తెలంగాణలోని విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (సీపీజీఈటీ)-2019 ప్రాథమిక 'కీ'ని ఈ నెల 24న విడుదల చేయనున్నట్లు సెట్ కన్వీనర్ ఆచార్య కిషన్ తెలిపారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తారు. హాల్ టికెట్‌లు ఓయూవెబ్‌సైట్‌లో సందర్శించాలని కిషన్ సూచించారు. పలు తాలను రెండు వారాల తరువాత ప్రకటిస్తామని తెలిపారు.

బీఆర్క్ కన్వీనర్ కోటా సీట్లు 612

ఈనాడు, హైదరాబాద్: జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం(జేఎన్ఏఎఫ్‌ఏయూ) పరిధిలో ఈ సారి కన్వీనర్ కోటా కింద 612 బీఆర్క్ సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. మొత్తంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 80, 11 అనుబంధ కళాశాలల్లో 760 సీట్లున్నాయి. ఈ సారి కొత్తగా సదాశివపేట సమీపంలోని ఓఖ్ఖన్ విద్యాసంస్థ బీఆర్క్ కోర్సును ప్రవేశపెట్టడంతోపాటు వర్సిటీ పరిధిలో అనుబంధ గుర్తింపు పొందటంతో 80 సీట్లు పెరిగాయి. మొత్తం ప్రైవేట్ కళాశాలల్లో 840 సీట్లుండగా వాటిల్లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్చర్(నాటా) ప్రవేశ పరీక్షల్లో ర్యాంకుల ఆధారంగా ఈ నెల 24నుంచి జరిగే కౌన్సెలింగ్ ద్వారా కన్వీనర్ కోటా కింద 612 సీట్లను భర్తీ చేస్తారు. ప్రైవేట్ కళాశాలల్లోని మొత్తం సీట్లలో 70 శాతం సీట్లను మాత్రమే కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తామని ఆర్కిటెక్చర్ ప్రవేశాల కన్వీనర్ ఆచార్య ఎస్.కుమార్ చెప్పారు.

ఇప్పుడు అందరికీ అందుబాటులో MBBS
(నాణ్యమైన వైద్య విద్య దవావో మెడికల్ కాలేజీలో మాత్రమే)
- గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీలకు ధీటుగా బోధన
- అంగంలోనే వాడుక భాష మరియు విద్యాబోధన
- వాతావరణం, వ్యాధులు ఇండియా తరహాలోనే
- మన ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లుగా దవావో విద్యార్థులు
- ప్రపంచంలో నాల్గవ అత్యంత సురక్షిత నగరం దవావో

ప్రపంచంలోనే అత్యంత గౌరవ ప్రదమైన వృత్తుల్లో వైద్య వృత్తి ఒకటి. డాక్టర్ కావాలంటే పదో తరగతి, ఇంటర్, నీట్‌లో మంచి మార్కులు, ర్యాంక్ సాధించినా కొన్ని సందర్భాల్లో వైద్య విద్యను అభ్యసించడానికి అవకాశం దొరకకపోవచ్చు. కన్వీనర్ కోటాలో సీటు రానప్పుడు మేనేజ్‌మెంట్ కోటాలో వైద్య విద్యను అభ్యసిద్దామంటే కోటికిపైగా మ్యయం చేయాల్సిందే. వైద్య విద్య పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఇండియాలో అందని ద్రాక్షగా మారిందని ఆందోళన చెందుతున్న వారికి ఫిలిప్స్‌స్టోర్‌లోని దవావో మెడికల్ స్కూల్ ఫౌండేషన్ (డీఎంఎస్ఎఫ్) బాసటగా నిలవన్నుంది.

అతి తక్కువ వ్యయంతో నాణ్యమైన వైద్య విద్యను అభ్యసించడానికి దవావో మెడికల్ స్కూల్ అవకాశం కల్పిస్తున్నది. రష్యా, చైనా, కిర్గిస్తాన్, ఉజ్బెకిస్తాన్ లాంటి దేశాల్లో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తిరిగి వచ్చిన తరువాత అర్హత పరీక్ష/సిజి ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణులు అవడానికి అక్కడి భాష మరియు వాతావరణ పరిస్థితులు అనుకూలించవు.

కానీ ఫిలిప్స్‌స్టోర్‌లో దవావోలో చదువుతున్న విద్యార్థులలో 90 శాతానికిపైగా విద్యార్థులు ప్రస్తుతము నిర్వహించబడుతున్న ఎంసీఐ స్క్రీనింగ్ పరీక్షలో ఉత్తీర్ణులు అవుతున్నందున అర్హత మరియు సిజి ఎంట్రన్స్ పరీక్ష చాలా సులభంగా పాస్ అవ్వగలరు. ఆసియాలోనే రెండో ఉత్తమ సిమ్యులేషన్ సెంటర్ ఇక్కడ ఉంది. ఇప్పటికే 1200 మంది తెలుగు విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఫిలిప్స్‌స్టోర్‌లోని దవావో కాలేజీలో ఎంబీబీఎస్ కాలవ్యవధి ఐదు సంవత్సరములు ఉంటుంది.

మరదేశంలోని తల్లిదండ్రుల ఆలోచనాలు: తమ పిల్లలను నర్సరీ నుండి 10వ తరగతి, జూనియర్ కాలేజీలకు గవర్నమెంట్ కాలేజీలపై చదివించుకుంటూ కార్పొరేట్ కాలేజీలలో చదివించడానికి మొగ్గు చూపిస్తారు. కానీ ఎంబీబీఎస్ కోర్సు చేయడం కోసం గవర్నమెంట్ కాలేజీల కోసం పరిశ్రమ ఉంటారు. దీనికి గల ఏకైక కారణం ఈ కాలేజీలకు అనుసంధానం చబడిన ప్రభుత్వ హాస్పిటల్స్‌కు ఉచిత వైద్యం కోసం వచ్చే రోగుల సంఖ్య వందలలో, వేలల్లో ఉండడం, వారి ద్వారా ఈ విద్యార్థులు ఎక్కువ ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందడమే. అదే ఫిలిప్స్‌స్టోర్‌లోని దవావో మెడికల్ కాలేజీలో సిద్ధార్థ. గంటూరు మెడికల్ కాలేజీలకంటే సూరు శాతం ఎక్కువ క్లినికల్ నాలెడ్జ్ వచ్చే అవకాశం ఉంది.

4000 పడకల ఆసుపత్రులు: దవావో మెడికల్ స్కూల్ ఫౌండేషన్ కన్వీనర్లయం పరిధిలో ఒక యూనివర్సిటీ, 7 హాస్పిటల్స్, 7 కాలేజీలు ఉన్నాయి. దవావో మెడికల్ స్కూల్ ఫౌండేషన్ పరిధిలో బ్రోకెన్ ఫ్లైర్ హాస్పిటల్, సదరన్ ఫిలిప్స్‌స్ మెడికల్ సెంటర్, దవావో డాక్టర్స్ హాస్పిటల్, శాన్ పెడ్రో హాస్పిటల్స్ కాలేజీలు ఉన్నాయి. వీటితోపాటు మరో మూడు చిన్న హాస్పిటల్స్ వెల్నెర్ ఫ్యామిలీ క్లినిక్, మదర్స్ నోస్ టెస్ట్, బరంగే హెల్త్ సెంటర్ ఉన్నాయి. వీటిలో మొత్తం 4000 పడకలు ఉన్నాయి. ఈ విధమైన అవకాశం కేవలం ఫిలిప్స్‌స్ దేశంలో వర్తించడం మన తెలుగు విద్యార్థులకు ఒక వరం. ఈ నేపథ్యంలో దవావోలో ఎంబీబీఎస్ చేస్తున్న విద్యార్థులు వైద్యవిద్యలో 2వ సంవత్సరం నుండే క్లర్క్ షిప్‌ను ప్రారంభిస్తారు. ఈ అవకాశంతో అన్ని డిపార్ట్‌మెంట్లలో విద్యార్థులు భాగస్వాములు అవుతారు. అత్యా

ఈనాడు

ఎనక జనమ ఊసులు...

విజ్ఞాన శాస్త్రం అంగీకరించకపోయినా, పునర్జన్మ సిద్ధాంతాన్ని లోకం గట్టిగా విశ్వసిస్తుంది. 'పచ్చి జన్మలో భారతదేశాన గంగ ఒడ్డున జన్మించాలి' అని ప్రసిద్ధ తత్వవేత్త మేక్స్ ముల్లర్ ఆశించాడు. 'ఈ భారత భ్రష్టిని, వేదపురాణ శాస్త్ర కృతి రాశిస్థానమే మంగళ భ్రష్టిని...' తిరిగి జన్మించాలని మహాకవి మధుసాహసుల ఆకాంక్షించారు. అవకాశం ఉంటే జన్మరాహిత్యం, లేకుంటే తిరిగి మానవజన్మ- మనిషికి ప్రధానాశయంలుగా తోస్తాయి. 'ఒనరన్ నన్నయ తిక్కనాది కవుల్ ఉర్విన్ పురాణావళల్ తెనుగుజేయుచు...' నా పుణ్యకొద్దీ భాగవతం మాత్రం నాకు విడిచిపెట్టారు... 'దీనం తెనింగించి నా జననంబున్ సఫలంబు చేసెద పునర్జన్మంబు లేకుండగన్' అని పోతన ముచ్చటపడ్డాడు. 'శ్రీ కైవల్య పదంబు చేరుటకునై...' ఇంతకన్నా గొప్ప మార్గం ఇంకేముందని మురిసిపోయాడు. కైవల్యం శాశ్వతానందానికి స్థావరం. మానుషం, దివ్యం అంటూ ఉపనిషత్తులు వర్ణిస్తున్న ఆనందాల్లో మొదటిది క్షణికం, రెండోది స్థిరం. నుఖాన్ని గాని, దుఃఖాన్ని గాని మానవ దేహం కొంతమేరకే భరించగలదు. అది ఒక స్థాయిని మించితే దేహం అచేతనం అవుతుంది. స్పృహ తప్పుతుంది. అదే దివ్య శరీరాలైతే భోగశక్తి అపరిమితం. కాబట్టే మానుషానందాన్ని చంచలంగా అల్లాడే గాలిలో దీపంతోను, దివ్యానందాన్ని బోరించిన కుండలో నిశ్చలంగా వెలిగే దీపంతోను పోల్చి చెబుతారు. 'ఎందేడెందము కందళించు రవిచే ఏకాగ్రతన్ నిర్వృతిన్ చెందున్- కుంభగత ప్రదీపకళికాన్ దీపః...' అంటూ మనచరిత్రలో పెద్దన చెప్పిన పోలిక- ఆ నిలకడ గలిగితే, ఈ లోకంలోవన్నీ- నాలుక ఎంత సాగడమిన సగం సగమే దక్కే. 'మీసాలైన తేనియలే' అన్నాడాయన.

'జీవుడి ప్రయాణం అనంతం. జన్మజన్మకు ఉపాధి(దేహం) మారుతున్నా, ఆత్మ శాశ్వతం' అంది భగవద్గీత. దాన్నే విశ్వనాథ 'ఆత్మనిత్యమ్ము ఆకాశాద్యవచ్ఛిన్నమ్ము సచ్చిదానంద సంపచ్చయమ్ము అద్వితీయమ్ము ఏకము' అన్నారు కల్పవృక్షం ఆరంభంలో. ఈ ఎరుకన ఆయన 'అచ్చ తెలివి'గా అభివర్ణించారు. మన భారతీయ వేదాంత గ్రంథాలన్నీ ఏకగ్రీవంగా బలపరచిన సూత్రమది. భాగవతంలోని జయవిజయుల కథ ఆత్మతత్వాన్ని ఎరుకపరుస్తుంది. హిరణ్యాక్ష హిరణ్యకశిపులుగానీ, రావణ కుంభకర్ణులు గానీ, శిశుపాల దంతవక్త్రులు గానీ ఆయా జన్మల్లోని వేరువేరు ఉపాధులు. వైకుంఠ ద్వారపాలకులైన జయవిజయులే ఆయా పేర్లతో మూడు జన్మలెత్తారు. బ్రహ్మ మానసపుత్రులైన సనక సనందనాదులు ఒకసారి శ్రీహరి దర్శనం కోరి వైకుంఠానికి వెళ్ళారు. వారంతా అయిదారేళ్ళ బాలకులు. 'డింభకులను, అనర్భళ దివ్యంభకులు, రమాదినాథ సల్లాప సుఖారంభకుల ముక్త మానస దంభకులన్' పసిపిల్లలుగా భావించి జయవిజయులు వారిని అడ్డుకొన్నారు. మహా తపస్సంపన్నులైన ఆ బాలుర కోపగించి రాక్షస జన్మలెత్తమని జయవిజయులను శపించారు. కుబేరుడి కొడుకులైన మణిగ్రీవుడు, నలకూబరుడు నేటి చాలామంది కోటీశ్వరుల బిడ్డల మాదిరే 'కలవారి సుతుల మనుచును కలకంరుల తోడ గూడి కానరు పరులన్...' కన్నూ మిన్నూ కానక ప్రవర్తించేవారు. నారదమహర్షి వారిని గమనించాడు. 'వీరికి గల క్రొవ్వదగించి బుధుల గలుపుట యొప్పున్...' అహాన్ని తొలగించి మంచివారిని చేయాలనుకున్నాడు. అర్జున వృక్షాలై నూరేళ్ళ భూలోకంలో పడి ఉండమని శపించాడు. యశోదమ్మ రోటికి తాడేసి కట్టేస్తే బాలకృష్ణుడు కూల్చేసిన మద్దిచెట్టే వారిద్దరూ. ఆ రకంగా శాపవిముక్తులై జన్మరాహిత్య స్థితిని పొందారు. ఇవన్నీ పునర్జన్మ సిద్ధాంతాన్ని గట్టిగా సమర్థించే ఉదంతాలు.

పునర్జన్మ సిద్ధాంతాన్ని ప్రచారంలోకి తేవడంలో మన పెద్దల ఆలోచన- మృత్యుభీతిని పోగొట్టాలని, పరలోక చింతనను మనుషుల్లో లోతుగా నాటాలని. శుకమహర్షి భాగవతమంతా బోధించి చివరకు సన్నిండో 'స్కందంలో 'ఏనుమృతుండునౌదును- అని, ఇంత భయంబు లోపలన్ మానుము... హరిదలంపుము... ఇక కల్గదు జన్మము నీకు ధాత్రిన్... మానవనారా! పొందెదవు మాదవలోక నివాస సౌఖ్యములో' అని తేల్చాడు. 'స్వర్గసౌఖ్యాలు' అనే మాటకు 'ఎందే నింద్రియముల్ సుఖంబు గనును- ఆ యింపే పరబ్రహ్మము' అంటూ, పరూధినిలా పెడార్థాలు తీయమని కాదు. అలాగే యజ్ఞయాగాదుల లక్ష్యం- రంభ, మేనకల పొందూ కాదు. 'అంబుజోదరు దివ్యపాదారవిందే చింతనామృత పాన విశేష మత్తచిత్తులు' కావడం అసలు గమ్యం. విశ్వనాథ చెప్పిన 'అచ్చ తెలివి'కి అదీ అర్థం! పునర్జన్మ ఉంటుందని నిరూపణకా అన్నట్లు అప్పుడప్పుడు సంజ్ఞామాత్రాత్మకర సంయతులు వెలుగులోకి వస్తాయి. మొన్నటికి మొన్న ఆస్ట్రేలియాలోని బిల్లీ కెంప్‌బెల్ అనే నాలుగేళ్ల కుర్రాడు 97లో కారు ప్రమాదంలో మరణించిన బ్రిటిష్ యువరాణి డయానానంతా పుట్టుపూర్వోత్తరాల గుట్టు విప్పాడు. అలాగే, సిరియా-ఇజ్రాయెల్ సరిహద్దు గ్రామంలోని మూడేళ్ల బాలుడికి పుట్టుకనుంచీ నుదుటిపై ఎర్రని మచ్చ ఉంది. పూర్వజన్మలో గొడ్డలితో తలపై కొట్టి తనను హతమార్చారని చెప్పేవాడు. అతడు చెప్పిన గుర్తులతో ఆరాతీస్తే ఆ హంతకుడితో పాటు, పూడ్చి పెట్టిన స్థలమూ బయటపడింది. అన్నింటికన్నా చిత్రం- అస్సోమజురంపై అదే చోట గొడ్డలివేటు నైతం కనిపించింది. ఈ తరహా బౌతిక చిహ్నాల గురించి శ్రీనాథుడు హరవిలాసంలో ప్రస్తావించాడు. సిరియాలో కథలో శివుడు జంగమదేవర వేషంలో వచ్చి చిరుతొండడి భక్తిని పరీక్షించదానికై అతడి కొడుకును చంపి ఆ మాంసం వండి పెట్టమంటాడు. చివరలో 'నీ కొడుకును పిలువ' అంటాడు. తీరా పిలిస్తే 'చిత్తంబుబ్బగ వచ్చి బాలుడు దత్తద్వంజన పాకగంధం...' ఒంటిమీద వంటకాల వాసనతో సహా వచ్చాడట. అద్భుతాలంటే అవే మరి. హేతువాదానికి అందనివని!

'ఇండియా ఏనాడూ ఏ ఒక్క సైనికుణ్ని తన సరిహద్దులు దాటించకుండానే 20 శతాబ్దాలపాటు చైనాను సాంస్కృతికంగా ఆక్రమించి, ఆధిపత్యం వహించింది'- అమెరికాలో చైనా రాయబారి హు షి ఒకనాడు చేసిన వ్యాఖ్య అది! అదే ఇండియా నేడు విద్యారంగాన ఏ దిశగా అడుగులు కదపాలో తెలియని అయోమయావస్థలో కొట్టుమిట్టాడుతోంది. ఫిన్లాండ్ లాంటి చిన్నదేశాలు సమర్థ మానవ వనరుల నిర్మాణానికి మేలిమి చదువులే ముడివనరులన్న తెలివిడితో దూసుకుపోతుంటే- చదువుల్లో నాణ్యతను ఎలా సాధించాలన్నదానిపై దశాబ్దాలుగా ఇండియా మల్లగుల్లాలు పడుతోంది.

సంవత్సరాల తరబడి మారని పాఠ్య ప్రణాళికలు, బండెడు పుస్తకాల్ని భారంగా మోస్తూ విద్యార్థులు, శిక్షణ కొరవడిన ఉపాధ్యాయులు, పరిశ్రమలకు అవసరమయ్యే రీతిలో తయారు కాని పట్టభద్రులు... ఇదో విష వలయంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో ఆధునిక సాంకేతికతలు ప్రవేశిస్తున్నా, విప్లవాత్మక పరివర్తన చోటుచేసుకుంటున్నా ఇండియా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే! ఈ పరిస్థితిని మార్చేందుకు, బడులో జ్ఞాన దీపాలు వెలిగించేందుకు విద్యార్థికి అవసరమైన నైపుణ్యాల్ని, విజ్ఞానాన్ని సమకూర్చే నాణ్యమైన బోధన, నవకల్పనలు, పరిశోధనలకు అవకాశం కల్పించే విద్యను అందించాలనే లక్ష్యాలతో కొత్త విద్యావిధానం (ఎన్ఈపీ) ముసాయిదా సిద్ధమైంది.

ఇందులో సిఫార్సులు మన విద్యావ్యవస్థలో అవసరమైన పరివర్తనను తీసుకొస్తాయా, జటిల సమస్యల్ని పరిష్కరిస్తాయా అనే సందేహాలు విద్యావేత్తల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో నూతన విద్యావిధానం ఆచరణ యోగ్యత, లక్ష్యాలు, సిఫార్సుల అమలులో సాధ్యాసాధ్యాలు తదితర అంశాలపై 'ఎన్ఈపీ' ముసాయిదా కమిటీ అధ్యక్షులు, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్‌తో 'ఈనాడు' డిజిటల్ స్పెషల్ కరస్పాండెంట్ సత్యపాల్ మేనన్ ముఖాముఖి వివరాలివీ..

భావితరాలకు దారి దీపం

ప్రశ్న: విద్యావ్యవస్థలో గుణాత్మక మార్పులు తీసుకొచ్చే విషయంలో ప్రస్తుత పద్ధతికి, కొత్తగా ప్రతిపాదిస్తున్న 5+3+3+4 విధానానికి తేడా ఏమిటి?

జవాబు: ప్రస్తుత పద్ధతికి బదులుగా 5+3+3+4 విధానాన్ని రూపొందించడానికి చాలా కారణాలున్నాయి. ఐదులో నాలుగు దశలు ఉన్నాయి. **మొదటిది:** పునాది దశలో 3-8 ఏళ్ల మధ్య వయసు చిన్నారులకు బడిలో తొలి అయిదేళ్లలో ఎదుగుదల పరంగా తగిన అడ్డుసన ఉండేలా చూడటం. ఈ వయసులో చిన్నారుల మెదడు వేగంగా వృద్ధి చెందుతుంది. అటుల, అవిష్కరణల ఆధారిత అడ్డుసన ద్వారా మెదడును ఉద్దీపన అవసరమవుతుంది. వాటిని మనం చిన్నారులకు అందించాల్సి ఉంటుంది. పిల్లలకు భాషను నేర్చుకునే సామర్థ్యం అద్భుతంగా ఉంటుంది. అందుకని వారు మూడు భాషల్ని మాట్లాడేలా, వినేలా అడ్డుసన చేయించవచ్చు. **రెండోది:** ఈ దశలో 3-5 తరగతుల విద్యార్థులు మరింత వ్యవస్థీకృత అడ్డుసన వ్యవస్థ దిశగా పరివర్తన చెందే అవకాశం ఉంటుంది. మాతృభాష/స్థానిక భాష ద్వారా చదవడం, రాయడం, గణితం వంటి అంశాల్లో ప్రాథమిక అక్షరాన్నత పొందేలా చేయాలి. **మూడోది:** ఈ దశలో మాధ్యమిక పాఠశాలలో 6-8 తరగతుల విద్యార్థులకు సజ్ఞాత్మక పరిచయం జరుగుతుంది. మాతృభాష, ఆంగ్ల ద్వారా ద్విభాష పద్ధతిలో బోధన చేయవచ్చు. దీనివల్ల రెండు భాషల్లో విద్యార్థులు నైపుణ్యం సాధిస్తారు. ఈ దశలో వృత్తివిద్యపై పరిచయం చేయవచ్చు. ప్రయోగపూర్వక అడ్డుసనపైనే దృష్టి సారించాల్సి ఉంటుంది. **నాలుగోది:** ఈ దశలో 9 నుంచి 12వ తరగతి విద్యార్థులను ఒక సమూహంలా భావించి బోధించాలి. ఐందులో విద్యార్థులు తమ ఆసక్తుల్ని గుర్తించేలా విభిన్న సజ్ఞాత్మక మేళవింపు (క్రీడలు, కళలు, మానవ, విజ్ఞాన, సాంఘిక శాస్త్రాలు, సంగీతం, నృత్యం, వృత్తివిద్య)తో బోధన అందించాలి. ఈ దశ చివరికి వచ్చేసరికి నాణ్యమైన విద్యతో విద్యార్థిని తీర్చిదాలి. దీనివల్ల విద్యార్థులు తమకు ఆసక్తి ఉండే రంగాల్లో ఉపయుక్తమైన వృత్తిజీవితాలను ఎంచుకునే అవకాశం ఉంటుంది.

ప్ర: మార్పులకు దారితీసే కొత్త సిఫార్సులు గురించి వివరించగలరా?

జ: కాలం చెల్లిన పాఠ్యాంశాలు, పాఠ్య పుస్తకాలపై ఆధారపడే ప్రస్తుత విద్యావ్యవస్థ స్థానంలో విశిష్టమైన, ఆవిష్కరణ, ప్రయోగపూర్వక అడ్డుసనంతో కూడిన వ్యవస్థను ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉంది. పాఠ్యాంశాల భారాన్ని 50 శాతందాకా తగ్గించడం, మదింపు విధానంలో మార్పు తీసుకురావడం అవసరం. పది, పన్నెండో తరగతుల్లో బోర్డు పరీక్షల స్థానంలో ఎప్పటికప్పుడు మార్పుకోవడానికి వీలయ్యే బోర్డు పరీక్ష పద్ధతిని ప్రవేశపెట్టాల్సి ఉంది. మూల భావనలు, నైపుణ్యాలు, సామర్థ్యాలపైనే విద్యార్థుల్ని పరీక్షించాలి. అదనపు పాఠ్యాంశాలు, సహపాఠ్యాంశాలు, పాఠ్యాంశాల మధ్య తేడాల్ని తొలగించాలి. సరళమైన పాఠ్యప్రణాళిక అందుబాటులో ఉండే వృత్తి సంబంధ అంశాలను ప్రవేశపెట్టాలి. దీనివల్ల విద్యార్థులు బడిలో ఉన్నప్పుడే తమ ఆకాంక్షలకు అనుగుణమైన అంశాలను గుర్తించి, అభ్యసించడం సాధ్యమవుతుంది.

ప్ర: ఆంగ్లం, హిందీ, ప్రాంతీయ భాషలతో కూడిన త్రిభాషా సూత్రానికి, కొత్త పద్ధతికి తేడా ఏమిటి?

జ: ఎన్ఈపీ-2019లో ప్రతిపాదించిన త్రిభాషా సూత్రానికి 1968, 1986 విధానాల్లో భాగంగా అమలు చేస్తున్న దానికి రెండు తేడాలున్నాయి. మొదటిది... విద్యార్థులకు భాషా అభ్యసన సామర్థ్యం అత్యున్నత స్థాయిలో ఉండే 3-8 ఏళ్ల వునాది దశలోనే మూడు భాషలు మాట్లాడటం, వినడం నేర్చిస్తారు. ఈ దశలో ఒక భాషను చదవడం, రాయడం నేర్చుకుంటారు. జాతీయ పాఠ్య ప్రణాళిక ముసాయిదా ఆధారంగా రెండు, మూడో భాషలను రాయడం, చదవడం తరవాతి దశల్లో క్రమంగా పరిచయం చేస్తారు. రెండోది భాషల ఎంపిక. రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠశాలలు సొంతంగా ఎంచుకునే అవకాశం ఉంది. బోధన మాధ్యమంగా మాతృభాషను తీసుకున్నా, ఇతర రెండు భాషలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉండాలన్నదని ఎన్ఈపీ చెప్తున్న సిఫార్సు. ఆంగ్ల భాషను మూడింట ఒక భాషగా దేశమంతటా బోధించవచ్చు. చాలా రాష్ట్రాలు హిందీని మూడింట ఒక భాషగా బోధిస్తున్నాయి. దాన్ని వారు కొనసాగించవచ్చు లేదా తాము ఎంచుకునే భాషను ఉపయోగించుకోవచ్చు.

ప్ర: బోధన మాధ్యమంగా మాతృభాషను ఉపయోగించాలనే సూచన ఆచరణ సాధ్యమేనా? ఒక తరగతిలోని విద్యార్థులను వారి మాతృభాష ఆధారంగా వేరు చేయాలా, వేర్వేరు భాషలకు వేర్వేరు పాఠశాలలు ఉండాలా ముగ్గురు విద్యార్థుల మాతృభాష వేర్వేరుగా ఉంటే, సదరు మూడు భాషల ఉపాధ్యాయులు ఆ పాఠశాలలో ఉండాలా?

జ: చాలావరకు స్థానిక ప్రజలు చిన్నారులకు పునాది దశలో మాతృభాషలో బోధించే పాఠశాలలనే ఎంచుకుంటారు. అదే సమయంలో ఆంగ్లం, ప్రాంతీయ భాషను పరిచయం చేస్తారు. ఉదాహరణకు, ఉర్దూ మాట్లాడే వర్గాలు ఆ భాషా మాధ్యమంలో బోధన జరిగే పాఠశాలలే ఆనుసంధానత కలిగి ఉంటాయి. దీంతోపాటు ఆంగ్రం, తెలుగు ఇతర భాషలుగా ఉంటాయి. ఒక పాఠశాలలో రెండు విభిన్న భాషలతో కూడిన సెక్షన్లు ఉండొచ్చు. ఆయా సెక్షన్లకు తగినంత మంది విద్యార్థులు ఉన్నవుడే ఇది సాధ్యమవుతుంది. ఇవి సూచనాత్మక మార్గదర్శకాలు మాత్రమే. విద్యార్థులకు వారి మాతృభాషలోనే విద్యను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, ప్రైవేటు యాజమాన్యాలు ప్రయత్నిస్తే, ఇది సాధ్యమవుతుంది.

ప్ర: విద్యావ్యవస్థలో పరివర్తన తీసుకొచ్చే విషయంలో భారతీయ విశ్వవిద్యాలయాలకన్నా, ప్రపంచ విశ్వవిద్యాలయాలే మెరుగనదాన్ని ఎలా సమర్థించుకుంటారు?

జ: భారతీయ విశ్వవిద్యాలయాలకన్నా ప్రపంచ విశ్వవిద్యాలయాలకే ప్రాధాన్యం ఇవ్వడమనేదేమీ లేదు. అత్యున్నతమైన 200 విశ్వవిద్యాలయాలు ఇక్కడికొచ్చి విద్యను అందించవచ్చనే ఒక నిబంధనను మాత్రం చేర్చాం. పాఠ్యప్రణాళికకు సంబంధించి ప్రమాణాలు నిర్దేశించడం, నియంత్రణ, గుర్తింపు. ఎన్ఈపీ-2019 ముసాయిదా ఈ లక్ష్యాన్నింటినీ చేరువరచి, విభిన్న సంస్థలకు అప్పగించే విషయంలో జాగ్రత్తలు తీసుకుంది. గతంలో విద్యా సంస్థలు ఎదుర్కొన్న సమస్యల్ని ఇది తగ్గిస్తుంది. కొత్త నియంత్రణ వ్యవస్థలో సంక్లిష్టతలు తక్కువగా ఉన్నందువల్ల దీర్ఘకాలంలో ఈ రంగానికి చాలా ప్రయోజనాలు సమకూరుతాయి. విద్యాసంస్థలపై ప్రాథికార సంస్థల నియంత్రణ తక్కువగా ఉండటం వల్ల స్వాతంత్ర్యం పాలన మెరుగవుతుంది. నిర్ధరణలు తీసుకునే అధికారాన్ని విద్యాసంస్థలకు అప్పగించాం. దీనివల్ల పాలన, నియంత్రణ వివిధవిధాలన చట్టంలో బందీగా మారకుండా స్వేచ్ఛగా అవి పని చేయగలుగుతాయి.

ప్ర: జాతీయ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే సిఫార్సు వివరాలకు దారి తీసింది. అది విద్యావ్యవస్థ స్వయంప్రతిపత్తిని దెబ్బ తీస్తుందనే విమర్శలిస్తాయి. దీనిపై మీ స్పందన ఏమిటి?

జ: జాతీయ విద్యా కమిషన్ విధాన నిర్ధాయక మండలి లాంటిది. అది విద్యారంగాన్ని పర్యవేక్షిస్తుంది. ఎన్ఈపీ ముసాయిదా లక్ష్యించిన దిశగా ఈ రంగం ముందుకు సాగేలా చూస్తుంది. విద్యావ్యవస్థ పరివర్తనను పర్యవేక్షించడంలో ఈ సంస్థది కీలక పాత్రగా కొత్త విద్యావిధానం భావిస్తోంది. విద్యా రంగంతో సంబంధం ఉన్న పలు మంత్రిత్వశాఖలతో సమన్వయం చేసే బాధ్యత ఈ సంస్థదే. రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, విద్యాపరమైన ఇతర రక్షా పాలన, నియంత్రణ సంస్థలతో సమన్వయం మెరుగు ఉండేలా చూస్తుంది. విద్యా సంస్థల స్వయంప్రతిపత్తిని దెబ్బతీయలనేది జాతీయ విద్యా కమిషన్ ఉద్దేశం కాదు. వాస్తవానికి వాటి స్వయంప్రతిపత్తిని పరిరక్షించే బాధ్యతలనే దీనిపై ఉంచాం.

ప్ర: పలు బడుల్ని ఒకే పాఠశాల సముదాయం కిందికి తీసుకురావాలని ముసాయిదా విధానం సిఫార్సు చేస్తోంది. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు బడుల కోసం చాలా దూరం నడవాల్సి వస్తోంది. గ్రామీణ, చిన్న స్థాయి పట్టణ ప్రాంతాల్లో అలాంటి బడుల ఏర్పాటుకు వర్తించే నైపుణ్యత, భౌగోళిక ప్రామాణికతలేమిటి?

జ: ప్రాథమికం పాఠశాల సముదాయం అనేది పాలనపరమైన నిర్మాణం లాంటిది. చిన్నబడులకు సంబంధించిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సమీపంలోని ఇతర పాఠశాలల ఉపాధ్యాయుల సహకారాన్ని అందుబాటులోకి తీసుకొస్తూ అందగా నిలవాలనే ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేయాలని భావించాం. అంతేకాకుండా గ్రంథాలయాలు, కంప్యూటర్ లాబ్‌లే వంటి కొరతగా ఉండే వనరులను అందరూ పంచుకోవచ్చు. క్రీడలు, సంగీత ఉపాధ్యాయులు, కౌన్సెలర్లు, సామాజిక కార్యకర్తలు వంటి మానవ వనరుల్ని అందరూ ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. ఇలాంటి సౌకర్యం వల్ల రాష్ట్రప్రభుత్వ అధికారుల జోక్యం తగ్గి, స్వయంపాలనకు దారితీస్తుంది. నిర్వహణ భారమయ్యే చిన్న బడులు నడిచేలా, విద్యార్థుల ప్రయాణ దూరం సాధ్యమైనంత తగ్గించడంలో పాఠశాల సముదాయాలు తోడ్పడతాయి. ఉపాధ్యాయులకు ప్రయాణ భత్యం అందించడం ద్వారా సముదాయం పరిధిలోని పలు పాఠశాలలకు వెళ్లే అవకాశముంటుంది. సముదాయం పరిధిలో చిన్న తరగతులకు చెందిన విద్యార్థులను గ్రంథాలయం, క్రీడలు వంటి సౌకర్యాల కోసం మాధ్యమిక స్థాయి పాఠశాలలకు రవాణా సౌకర్యంతో తీసుకెళ్లే అవకాశం ఉంటుంది.

ప్ర: ఉపాధ్యాయుల ఎంపికల్లో లోపరహిత పద్ధతుల్ని అమలు చేసేందుకు, లోపాల్ని సరిదిద్దే దిశగా ఎన్ఈపీ సిఫార్సులేమిటి?

జ: ఉపాధ్యాయుల నియామకాల విధి విధానాల్లో సంస్కరణలకు సంబంధించి సిఫార్సుల కోసం చాలా అంశాలను ఆధారంగా తీసుకున్నాం. వారి పని పరిస్థితులు, కెరీర్ పురోగతికి సంబంధించిన నియమాలు, వృత్తి పరమైన నిరంతర వృద్ధి, జవాబుదారీతనం వంటి అంశాల్నింటినీ ముసాయిదాలోని 5, 13, 15 విభాగాల్లో చేర్చాం. ఈ సంస్కరణలు ప్రస్తుత వ్యవస్థలోని లోపాలను సరిదిద్దేందుకు తోడ్పడతాయి. మంచి విద్య సరైన పని వాతావరణంతో ఉపాధ్యాయులకు తోడ్పాటు అందిస్తే వారు నాణ్యమైన విద్య అందించగలుగుతారు.

ఏ విధానమూ ఎలాంటి లోపాలు లేని పద్ధతినిగాని, సమగ్ర ప్రణాళికను గాని అందించలేదు. ఈ విషయంలో ప్రభుత్వాలే, ఉపాధ్యాయుల ఆలోచన దోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. కొత్త విద్యా విధానాన్ని అమలు చేసేందుకు ఈ రంగంలోని ఇతర భాగస్వాములంతా కలిసికట్టుగా కృషి చేయాలి. విద్యార్థుల అవసరాలే ప్రాతిపదికగా నిర్ధరణలు జరగాలి.



పిల్లలూ... మీరే విషయం గుర్తుంచుకోవాలి. ఈ రోజు పాఠశాలల్లో మీరు నేర్చుకొంటున్న అద్భుతమైన సంగతుల్న్నీ ఎన్నో తరాలు ఎంతగానో శ్రమించి మీకు అందించినవే. పారంపర్యంగా వాటిని మీ చిట్టిచేతుల్లో పెట్టింది ఎందుకో తెలుసా? వాటిని తెలుసుకుని, గౌరవించి, మీవంతు జోడించి ఏదో ఒక రోజున ఆ జ్ఞాన సంపదను మీ పిల్లలకు అందించాలి.

- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

విద్యా విధానం ముసాయిదా చెబుతున్నదిదే...

అందుబాటు, సమానత్వం, నాణ్యత, దమక, జవాబుదారీతనం... అంశాల ఆధారంగా ఎన్ఈపీ ముసాయిదాను రూపొందించారు.

★ విద్యాహక్కును 3-18 ఏళ్ల మధ్య వయసు వారందరికీ వర్తించేలా మార్చు చేయాలి. ప్రస్తుతం పద్నాలుగేళ్ల వరకే వర్తిస్తోంది.

★ 'ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్' (ఈసీసీఈ)ను పాఠశాల విద్యలో భాగంగా చేర్చుతూ పాఠ్యప్రణాళిక, బోధన పద్ధతులను సమాలంగా మార్చుదల అవసరం.

★ చిన్నారుల మానసిక, సామాజిక ఉద్వేగ వృద్ధి దశల ఆధారంగా 5+3+3+4తో కూడిన పాఠ్య ప్రణాళికను, బోధన పద్ధతిని ప్రవేశపెట్టాలి.

★ బడులు పాఠశాలల సముదాయాలుగా పునర్ వ్యవస్థీకరించాలి.

★ విద్యా పాఠ్యప్రణాళికలో పాఠాల భారాన్ని తగ్గించాలి.

★ పాఠ్యాంశాలు, అదనపు పాఠ్యాంశాలు, సహపాఠ్యాంశాలనే స్థిర విభజన ఉండొద్దు. కళలు, సంగీతం, క్రీడలు, యోగా, సామాజిక సేవ వంటివన్నీ పాఠ్యప్రణాళికలో భాగంగా ఉండాలి. ఇది క్రియాశీలక బోధన పద్ధతిని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల విద్యార్థిలో కీలక సామర్థ్యాలు, జీవన నైపుణ్యాలు ఇనుమడిస్తాయి.

★ ప్రమాణాలకు అనుగుణంగా లేని ఉపాధ్యాయ శిక్షణ విద్యాసంస్థల మూసివేయాలి. ఉపాధ్యాయ సన్నాహక, విద్యా కార్యక్రమాలను బహుళ అంశాలతో కూడిన పర్యిడీ/కళాశాలకు తరలించాలంటూ ఉద్యాయ విద్యలో భారీ సంస్కరణల్ని కమిటీ ప్రతిపాదించింది.

★ నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సులను ఉపాధ్యాయులకు కనీస అర్హతగా నిర్ధయించాలి.

★ ఉన్నత విద్యాసంస్థల్ని పునర్ వ్యవస్థీకరించాలి. ప్రపంచస్థాయి పరిశోధన, బోధనపై దృష్టి సారించాలి. డిగ్రీస్థాయిలో అత్యున్నతమైన నాణ్యతతో బోధన జరగాలి. డిగ్రీ కోర్సుల్ని మూడు లేదా నాలుగేళ్ల వ్యవధితో పునర్వ్యవస్థీకరించాలి. కోర్సుల్లో చేరేందుకు, నిష్క్రమించేందుకు బహుళ అవకాశాలు ఉండాలి.

★ ఎంఫిల్ కోర్సుల్ని రద్దు చేయాలి.

★ పరిశోధనలకు ఉపకార వేతనాలు ఇవ్వాలి.

★ ఉన్నత విద్యాసంస్థల్లో ఫీజుల్ని పెంచాలి.

★ ఉన్నత విద్యా నియంత్రణ సంస్థల్ని ఏర్పాటు చేయాలి.

★ ఉన్నత విద్యా నిధుల సమకూర్పుదల కోసం ఉన్నత విద్యా ఫండింగ్ ఏజెన్సీ ఏర్పాటు.

★ ఉన్నత విద్యా నిధుల సమకూర్పుదల కోసం ఉన్నత విద్యా ఫండింగ్ ఏజెన్సీ ఏర్పాటు.

చదువంటే- బోధించడం సమాదారాన్ని బుర్ర లోకి పంపి దాన్ని జీర్ణించుకోలేక కిందుమీదులవడం కాదు. జీవితాన్ని నిర్మించి మనిషిని తీర్చిదిద్ది, వ్యక్తిత్వాన్ని రూపొందించే సదాలోచన జ్ఞానాగా నిర్మాణం ఉండాలి. అయిదు మంచి ఆలోచనల్ని పుతికిప్పుచ్చుకొని నువ్వు, నీ జీవితాన్ని వ్యక్తిత్వాన్ని తీర్చిదుద్దుకోగలిగితే- మొత్తం గ్రంథాలయాన్ని కంఠస్థం చేసినవాడికన్నా నువ్వే ఎక్కువ చదివినట్లు!

- స్వామి వివేకానంద

బోనం-భాగ్యం

సమస్త సృష్టి శక్తి ఆధారంగా కొనసాగుతోంది. ఆ చైతన్య శక్తి ద్వారానే జీవకోటి మనుగడ సాధారమవుతోంది. సృష్టి, స్థితి, లయ కారకమైన విభిన్న శక్తులు, ప్రకృతి అశ్చర్యులుగా ఆరాధించే సంప్రదాయం అనాదిగా ఉంది. ప్రకృతే ఈ జగత్తును శాసిస్తుంది. అలాంటి ప్రశస్తమైన ప్రకృతి పట్ల సదా కృతజ్ఞతాభావనతో, సర్వదా ఆరాధనీయ దృక్పథంతో వ్యవహరించడం మన సంస్కృతిలో ముఖ్య భాగం. ప్రతి వ్యక్తికీ అభ్యున్నతిని సాధించడానికి శక్తి, జ్ఞానం, సంపద కావాలి. ఈ మూడింటినీ ప్రసాదించే మాతృకారక శక్తులే దుర్గ, సరస్వతి, లక్ష్మి. ఈ ముగ్గురమ్మలు వివిధ నిర్దిష్ట ప్రయోజనాల్ని, ఫలితాల్ని అనుగ్రహించడానికే ప్రకృతి శక్తులకు ప్రతీకలుగా, గ్రామ దేవతలుగా ఆవిష్కారమయ్యారని 'పరాశర సూత్రం' చెబుతోంది. గ్రామీణులు, జానపదుల భక్తి విశ్వాసాలకు ఆలంబనగా, వారి నిరాకార నిర్గుణ భావజాలానికి సంకేతంగా గ్రామ దేవతల రూపాలు కొలువుదీరాయి.

ప్రకృతి కరుణిస్తే ఆనందం. ప్రకృతి ప్రకోపిస్తే ఆక్రోశం. వానదేవుడు అనుకూలించాలని, పంటలు సమృద్ధిగా పండాలని, పశుగణం వృద్ధి చెందాలని, సర్వత్రా పచ్చదనం సమతులించాలని, ఆరోగ్య సౌభాగ్యం పెంపొందాలని, అందరూ సుఖిక్షేమగా ఉండాలని, శోక స్పర్శ లేని జీవనం వర్ధిల్లాలని ఆషాఢంలో అమ్మతల్లిని జానపదులు ఆరాధిస్తారు. ఆ సంవిధానంలోనిదే తెలంగాణలో ఏటేటా నిర్వహించుకునే బోనాల సంబరం. దైవశక్తి అనుగ్రహం అందరికీ దక్కాలి. అమ్మ కృపకు అందరూ అర్హులే! ఈ ఉదాత్త వైఖరి బోనాల సందడిలో వ్యక్తమవుతుంది. ప్రకృతి శక్తుల విభిన్న కళల గ్రామ దేవతలని దేవీ భాగవతం ప్రస్తావించింది. మంత్రతంత్రాలకు అతీతంగా, తమదైన పద్ధతులు, ఆచారాలతో నిర్మలమైన భక్తితో గ్రామీణులు బోనాల వేడుకల్లో శక్తి మాలల్ని పూజిస్తారు. అన్న పదార్థాల్ని దేవతలకు బోనంగా నివేదన చేస్తారు.

కాకతీయులు తమ ఇలవ

'రప్పాడిస్తా..' అంటూనే చిరంజీవి... 'ఎవడుకొడితే దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో వాడే పండుగాడు' అంటూనే మహేశ్‌బాబు ఎలా గుర్తొస్తారో..! 'డబ్బులు ఊరికే రావు'... ఈ మాట వినపడుతూనే... ఓ పెద్దమనిషి నున్నగా షేవ్ చేసుకొని, గుండు గీసుకొని.. నగల దుకాణంలో తిరుగుతూ చెప్పే మాటలు అందరికళ్లలో మెరుస్తాయి. ఈ డైలాగ్ కిరణ్‌కుమార్‌ది. ఈ మాట మీద పేటెంట్ హక్కులు సైతం తీసుకున్న కిరణ్‌కుమార్ లలితా జువెలర్స్ యజమాని. 'మా దుకాణానికి రండి... ఫొటో తీసుకోండి. ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి... ఏ దుకాణంలోనైనా చెక్ చేసుకోండి. ఎక్కడ తక్కువ ధరకు వస్తే అక్కడే తీసుకోండి'... అంటూ బంగారం వ్యాపారంలో ఓ సంచలనంలా మారిన ఆయన ఈ స్థాయికి ఎలా ఎదిగారు? సాధారణ కుటుంబం నుంచి వచ్చి రోజూ 10కిలోల బంగారం ఎలా అమ్ముతున్నారు? ఆయన జీవిత విశేషాలేంటి?... 'హాయ్'కి ప్రత్యేకం.

అమ్మ చేతి గాజులే నా మొదటి పెట్టుబడి

సేవింగ్స్ కోసం బంగారం

బంగారం మట్టి అవ్వదు. ధర తగ్గొచ్చు, పెరగొచ్చు. తగ్గినా.. కొంత కాలానికి కచ్చితంగా పెరుగుతుంది. ఆడ పెట్టెదినం అనుకోండి. మనవాళ్లు కొనరు. దాని బదులు యాభై రూపాయలు ఇచ్చి స్టీల్ కడియం చేయించుకోవచ్చు. అదే వజ్రాలు కొనే వస్తేత మూడు రోజులు కాదు.. పది రోజులు ఆలోచించమని చెబుతాను. రెండు రాళ్లు తగ్గినా విలువ పడిపోతుంది. సేవింగ్స్ కోసం బంగారం కొనాలి. అవసరానికి ఉపయోగపడుతుంది. బ్యాంకులో కుదువపెట్టినప్పుడు తక్కువ విలువ కడితే బాధపడాల్సి వస్తుంది. అందుకే నాణ్యమైన బంగారం కొనండి.

తరుగు తక్కువ

మిషన్‌తో నగల తయారీకే సమయం తక్కువ పడుతుంది. గొలుసులు, గాజులే చేయగలం. మిగిలినవి హ్యాండ్‌మేడ్‌తోనే చేయాలి. బంగారంలో వేస్టేజ్ ఉండదు. తరుగు 0.04 శాతం కంటే తక్కువే ఉంటుంది.

● బంగారం వ్యాపారంలో మీ పూర్వీకులు ఎవరైనా ఉన్నారా..? మీరు ఈ రంగాన్ని ఎందుకు ఎంచుకున్నారు?

మా పూర్వీకులు ఎవరూ ఈ వ్యాపారంలో లేరు. అర్థికంగా వెనుకబడ్డ కుటుంబం. మా పూర్వీకులు రాజస్థాన్ నుంచి నెల్లూరుకు వచ్చారు. అక్కడ ఎక్కడ చూసినా బంగారం దుకాణాలే దర్శనమిస్తాయి. దక్షిణ భారతంలో బంగారం వ్యాపారం నెల్లూరులోనే ఎక్కువ. అక్కడి నుంచి కేరళ, కర్ణాటక తదితర రాష్ట్రాలకు తీసుకెళ్తుంటారు. పద్నాలుగేళ్లప్పుడే ఎలాగైనా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నా. మెల్లగా బంగారం వ్యాపారంలోకి వచ్చాను.

● ఈ వ్యాపారాన్ని ఎలా మొదలుపెట్టారు?

ఓ బంగారం వ్యాపారి దగ్గరికి వెళ్లి కొంత పని నేర్చుకున్నా. బంగారం ఎక్కడి నుంచి వస్తుంది.. ఎక్కడికి వెళ్తుంది.. విషయాలన్నీ తెలుసుకున్నా. అప్పట్లో మా అమ్మ దగ్గర నాలుగు బంగారు గాజులు ఉండేవి. ఈ 65 గ్రాముల బంగారాన్ని జుమ్కీలుగా మార్పించి.. చెన్నైకి తీసుకెళ్లి ఓ బంగారం కొట్టులో అమ్మేశాను. ఇలా అమ్మ నగలే పెట్టుబడిగా మొదలైంది నా వ్యాపారం. ఒకే సంవత్సరంలో ఏకంగా రూ.19 లక్షలు సంపాదించాను. నిద్రలేకుండా కష్టపడేవాణ్ని. రెండేళ్లలో నా దగ్గర మూడు కార్లయ్యాయి. అవి నేను తిరగడానికి కాదు మా వ్యాపారానికి. ఒక్కోసారి ఆభరణాలు తీసుకొని నెల్లూరు నుంచి చెన్నైకి రోజుకు మూడునాలుగు సార్లు వెళ్లాల్సి వచ్చేది. అలా వ్యాపారం పెంచుతూ పోయాను. నా దగ్గర పని చేసిన వాళ్లు మంచి స్థాయికి వచ్చారు. ఇప్పుడు నెల్లూరులో బంగారానికి గిరాకీ బాగా తగ్గింది. అలాగని వ్యాపారం మానుకోలేం కదా! కూర్చొని తింటే కొండలైనా కరిగిపోతాయి. నా ఉద్యోగులకు పని కల్పించే ఉద్దేశంతో వ్యాపారం విస్తరించే ప్రయత్నం చేశాను.

భారత్‌లోనే ఎక్కువ

ప్రపంచంలో ఎక్కువ బంగారం ఎక్కడ అమ్ముతారంటే.. ఇండియాలో! ఇండియాలో ఎక్కువంటే హైదరాబాద్‌లో! ఇక్కడ ఎక్కడ అంటే లలితా జువెలర్స్‌లో అంటారు. అలాగే చెన్నై టీనగర్‌లోని లలితా జువెలర్స్‌లోనూ ఎక్కువ అమ్ముడవుతుంది. మొత్తం విలువలో మార్కెట్ షేర్‌ని బట్టి బయట బజార్‌కీ, మాకూ చిన్న వ్యత్యాసం ఉంది. మేం 60 శాతం హోల్డ్ చేస్తాం. నేను ప్రతి విషయం ఓపెన్‌గా చెబుతా. నేను మోసగాణ్ని అయితే.. 'నగ చూపించి.. ఫొటో తీసుకొని వెళ్లి.. అన్ని షోరూమ్స్ తిరిగి రా' అని చెప్పను. సినిమా డైలాగ్స్ చెప్పను. ఇప్పుడు మార్కెట్‌లో విమానంలా కాదు రాకెట్‌లా దూసుకుపోతున్నాం. అంతా అదృష్టం.

● లలితా జువెలర్స్ సక్సెస్లో ఉన్నప్పుడు కొన్నారంట నిజమేనా?

1999 ఫిబ్రవరిలో టేక్ ఓవర్ చేశాను. మొదట్లో లలితా జువెలర్స్ బంగారాన్నే ప్యాకెట్‌లో పెట్టుకొని ఇంటింటికీ వెళ్లి అమ్మేవాణ్ని. నాకు అన్నం పెట్టిన అమ్మ ఆ సంస్థ. 'దానిని తీసుకుందాం' అనుకున్నప్పుడు మా స్నేహితుడా 'రిస్క్ అన్నా! వద్దు' అన్నారు. ఒక్కరూ అనుకూలంగా మాట్లాడలేదు. వాళ్లకు తెలియకలా అన్నారు. ఇది కొన్న వెంటనే నా హోలోసేల్ బిజినెస్ ఆగిపోయింది. అయినా భయపడలేదు. మనిషి ఒకసారి అనుకుంటే ఏదైనా సాధించవచ్చు. సందేహం ఉండకూడదు.

● మొదట్లో లాభాలు ఎలా ఉండేవి?

నాకు రోజువారీ ఆదాయం ఉండేది. హోలోసేల్ వ్యాపారం చేసేటప్పుడు రోజుకు 300 కిలోల బంగారం అమ్మేవాణ్ని. లలితా జువెలరీ కొన్న తర్వాత ఆ వ్యాపారం ఆగిపోయింది. లాభం అనుకుంటే నష్టం వచ్చింది. ఎందుకలా జరిగిందని క్షణం ఆలోచించి.. గదిలో కూర్చొని ఓ అరగంట ఆలోచించి వెనక్కి వెళ్లి చాలు. చేసిన తప్పును సరిదిద్దుకుంటే చాలు. బిజినెస్‌లో రెండే ఉంటాయి. లాభం, నష్టం. లాభం వచ్చినప్పుడు నవ్వి నష్టం రాగానే ఏడిస్తే ఎలా! నష్టం వస్తే ఇంకా హాయిగా ఉండాలి. లలితా జువెలర్స్ తీసుకున్నప్పుడు లాస్ అయ్యాను. నెలకు కోటీ డెబ్బై అయిదు లక్షల రూపాయలు పోయింది. మళ్లీ కోటీ డెబ్బై అయిదు లక్షలు ఫ్లస్‌లోకి వచ్చా. ఏ వ్యాపారంలో అయినా.. బాగా రాణించాలంటే గంట ఆలోచిస్తే చాలు. తర్వాతి రోజు ప్రాపర్టీ బాగా అవుతుంది. ఒక చోట పోతే... అక్కడ ఆలాగే ఉంటే ఎలా? హైదరాబాద్ మాత్రమే ఉందా? ఇండియాలో చాలా చోట్ల వ్యాపారం చేయొచ్చు. నాకు ఎనిమిది భాషలు వచ్చు. ఏదీ రాయలేను. మరాఠీ సొంతంగా నేర్చుకున్నా. నాకు నచ్చినట్లు మాట్లాడతా. సిగ్గుపడను.

● లలితా జువెలర్స్ పెద్దాయన ఎలా వీలయ్యారు?

పెద్దాయన నాతో నాలుగేళ్లు ఉన్నారు. ఆయన ముందు ఏనాడూ కూర్చోలేదు. పెద్దాయన ఆ రోజు నా దగ్గర 65 గ్రాముల బంగారం కొనకపోతే నేను లేను. వేలు పట్టి నడిపించిన మనిషిని ఎన్నటికీ మరచిపోలేను.

● మీ ప్రకటనలు ప్రతి ఇంటికీ చేరాయి.. ఇవేలా సాధ్యమైంది?

కొనుగోలుదారుల వల్లే నేనిస్థాయిలో ఉన్నాను. వాళ్లే నాకు దేవుళ్లు. 'డబ్బులు ఊరికే రావన్న విషయం అందరికీ తెలిసిందే దానినే నేను సింపుల్‌గా అందరికీ అర్థమయ్యేలా చెప్పాను. మంచి ఆదరణ లభించింది. 'డబ్బులు ఊరికే రావు' డైలాగ్ చాలా పాపులర్ అయింది. దీనికి పేటెంట్ తీసుకున్నాం. నేను సబ్జెక్ట్ చెప్తే మా టీంవాళ్లు యాడ్స్ తయారు చేస్తారు.

● ప్రకటనలతో వ్యాపారంలో మార్పులు వచ్చాయా?

మిగిలిన వ్యాపారాలు మా వ్యాపారాన్ని తగ్గించాలని ప్రయత్నించారు. మాదంతా మిషన్‌మేడ్ అంటూ ప్రచారం చేశారు. నిజానికి ప్రజలు ఇంకా మోసపోతూనే ఉన్నారు. 'మాకు తెలిసిన షాప్' అంటూ ఒకే చోటికే వెళ్తుంటారు.

● ఆభరణాల్లో మోడల్స్ ముఖ్యం కదా! వాటిని ఎలా ఎక్కడ తయారు చేస్తారు?

కోల్‌కతా వర్క్‌షాప్ చెన్నైలో ఉంది తయారు చేయిస్తున్నాం. ఫినిషింగ్ సరిగ్గా రావడం లేదనే ఫిర్యాదులు రావడంతో.. ప్రస్తుతం విజయవాడ, కోల్‌కతా, ముంబయి, రాజకోట్ ఇలా చాలా ప్రాంతాల్లో.. ఎక్కడి ఆభరణాలు అక్కడే తయారు చేయిస్తున్నాం. అన్నిటికీ సిస్టమ్ ఉంది. నేను ఆర్టిస్ట్‌ను కాదు. చిన్న గీత చెబితే.. వర్క్‌కి అర్థమవుతుంది. ఇది మా అమ్మ కోసం, నా భార్య కోసం, చెల్లి, కూతురు, స్నేహితుడి గిఫ్ట్.. అని ఆలోచించి చెబుతా. బాగోకపోతే పక్కన పెట్టేస్తా. నాకు నచ్చితే అందరికీ నచ్చుతుంది.

● రానున్న పదేళ్లలో లలితా జువెలర్స్ ఎంత మార్కెట్ చేయబోతోంది?

మనం ఏదీ ఊహించం. ఎవ్వరుం ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు. రోజురోజుకీ కొనుగోలుదారులు పెరుగుతున్నారు. విదేశీ మార్కెట్లో బంగారం ధరలు నిర్ణయిస్తోంది. మన దేశం చేతిలో ఉన్నది 12.5 శాతం కస్టమ్ డ్యూటీనే! ఒక రీల వాడిన తర్వాత దాని విలువ సున్నా! బంగారం అలా కాదు. ఇప్పుడు కొంత పెట్టి కొంటే.. కొన్నాళ్లకి దాని విలువ పెరుగుతుంది. తగ్గదు.

● యువతకు మీరిచ్చే సలహా..

మీరు సంపాదిస్తే హ్యాపీ. ఫెయిల్ అయిన వాళ్లు నా దగ్గరికి వచ్చి మాట్లాడితే గంటలో దాని గురించి తెలుసుకొని.. సరైన దారిలో ఎలా వెళ్లాలో చెప్తా.

> ఓ రోజు రాత్రి మా లలితా జువెలర్స్ పెద్దాయన దగ్గరికి రూ.20,000 కలెక్షన్ కోసం వెళ్లాను. అప్పుడాయన 'ఆత్మహత్య చేసుకుంటా' అన్నారు. 'ఎందుకు సార్?' అంటే.. సమస్య చెప్పారు. ఎంత? అనంటే 'కొన్ని కోట్లు' అని చెప్పారు. నేను చూసుకుంటా అన్నానంతే! వెంటనే 'మేనేజింగ్ డైరెక్టర్ నువ్వే' అని రాసిచ్చారు. రెండేళ్లు గడిచినా వ్యాపారం అర్థం కాలేదు. తర్వాత గేమ్ అర్థమైంది. నష్టం వచ్చిందని నేను మూడు నెలలకే పని వదిలేసుంటే.. ఈ రోజు కిరణ్‌కుమార్ అడ్రస్ ఇలా ఉండేది కాదు.

నా అభివృద్ధిని వాళ్లు చూడలేదు

నా హాబీ పనే. సినిమాలు చూడను. నెల్లూరు నుంచి మిత్రులు వస్తే పెగ్గు వేస్తానంతే. అంతకుమించి ఎలాంటి అలవాట్లూ లేవు. ఏడాదికి మూడుసార్లు విదేశాలకు వెళ్తాను. ఇంట్లో ఎందుకు ఆఫీస్‌కు వచ్చేయ్ అని భార్యకు చెబుతుంటా. ఈ మధ్య నా భార్య వ్యాపారంలోనూ కొన్ని బాధ్యతలు చూస్తోంది. మాకు కూతురు, కొడుకు ఉన్నారు. పిల్లలు బడికెళ్తున్నారు. మా అమ్మానాన్న నా అభివృద్ధిని చూడకుండానే పోయారు. మేం ఎనిమిది మంది సంతానం. అరుగురు అక్కాచెల్లెళ్లు. ఒక అన్న. నేనే అందరిలో చిన్నవాణ్ని.

రోజుకు 10 కిలోలు అమ్ముతా

బంగారాన్ని బ్యాంకులో కాని అదే ధరకు అమ్మలేం. అది హోలోసేల్ మార్కెట్‌కి వెళ్తుంది. వారు వ్యాపారులకు ఇస్తారు. ఇలా నాలుగు చేతులు మారడంతో.. ధర రెండు నుంచి పది శాతం దాకా పెరుగుతుంది. మా దగ్గర బ్యాంక్ నుంచి నేరుగా కొనుగోలుదారులకు చేరుతుంది. మేమే రోజుకు 90 కిలోల వరకూ అమ్ముతాం. మాకు మిగిలేది 1.23 శాతం. వ్యాపారం పదివేల కోట్ల టర్నోవర్ ఉంటుంది. మొత్తంగా రూ.125 కోట్ల వరకూ వస్తుంది.

బంగారం ఇలా కొందాం

కొన్ని షాపుల్లో కొనుగోలుదారులు రాగానే.. 'అమ్మానాన్న బాగున్నారా' అంటారు. బడేళ్లో కిందట పోయిన తాతయ్య గురించి బాధపడుతూ అడుగుతారు. కాఫీ తీసుకురా..! అని హడావిడి చేస్తారు. ఇలాంటి క్షేమ సమాచారాలు ఎవరినీ అడగను నేను. ఫోన్‌లో బాగున్నావా? అంటేనే నాకు నచ్చదు. నన్ను ఎవరైనా అడిగినా ఇష్టం ఉండదు. టైం వేస్ట్ పనులు ఎందుకు? సబ్జెక్ట్ ఉండాలి. ఇది నా మెంటాలిటీ. డబ్బులు తీసుకొని వచ్చి కొనుక్కోండి. మీకు ఒక్కగ్రాము ఎక్కువ వస్తే.. ఎక్కువైనా కొనండి. లలితా జువెలరీలో మాదిరి ఫొటో తీసుకొని, ఎస్టిమేట్ తీసుకోమని ఎవరైనా చెప్పారా! లేదు కదా!

మోసాలుంటాయి

కొంతమంది వ్యాపారులు బిల్లు ఇవ్వరు. కొనుగోలుదారులూ అడగరు. స్లిప్‌లో రాస్తారు. దీంతో జీఎస్‌టీ కట్టరు. కొనుగోలుదారులు పెద్ద షాపుల్లో అయితే ధరలు ఎక్కువగా ఉంటాయనీ, తెలిసిన వారున్నారనీ ఎక్కువెళ్లకుండానే వెళ్తుంటారు. నాణ్యత గురించి పట్టించుకోరు. లలితా జువెలర్స్‌లో రూ.30,000 అయితే పలానా చోట రూ.29,900కే ఇస్తున్నారని వాళ్లనే నమ్ముతారు.

అందంతో అలరించినా... పెద్దల కథలను పండించినా... ఆమెదో ప్రత్యేకశైలి. 'భరత్ అను నేను' చిత్రంతో తెలుగు ప్రజల మనసుపై చెరగని ముద్ర వేసిన కియారా అడ్వానీని 'హాయ్' అంటూ పలకరిస్తే...

ప్రేమించే పెళ్లాడతా!

● చాలా తక్కువ సినిమాలతోనే పేరు తెచ్చుకున్నారు.. పరిశ్రమలోకి అడుగుపెట్టిన లక్ష్యం నెరవేరినట్టేనా?

లక్ష్యాలెప్పుడూ మారుతూ ఉంటాయి. లేదంటే మనం ఓ చోట ఆగిపోతుంటాం. సినిమా అవకాశాల కోసం నేను ఎన్ని ఆఫీస్ మెట్లెక్కానో, ఎంతమందిని చుట్టూ తిరిగానో నాకు తెలుసు. ఒక్క సినిమా వస్తే చాలు అనుకున్న సందర్భాలున్నాయి. అలా అనుకుంటే తొలి సినిమాతో నా లక్ష్యం నెరవేరిపోయేదేమో. ప్రయాణం ఆగనీయ కూడాలి. సినిమా సినిమాకీ ఎదగడమే నా ముందున్న లక్ష్యం.

● మీకూ సినిమా కష్టాలు తప్పలేదన్నమాట?

నాకు చిత్రపరిశ్రమ పూర్తిగా కొత్త. ఇక్కడెవరూ తెలిసినవాళ్లు లేరు. నా అవకాశాల్నీ నేనే వెదుక్కున్నాను. నా కష్టం నేనే పడ్డాను. అయితే వాటినెప్పుడూ కష్టాలుగా భావించలేదు. ఆమాత్రం ఇబ్బందులు పడకపోతే, మనం ఎదిగినా, ఆ ఎదుగుదలకు ఓ అర్థం ఉండదు. నా తొలి సినిమా 'దోనీ' అని అంతా అనుకుంటారు. అంతకు ముందే ఓ సినిమా చేశాను. అది సరిగా ఆడలేదు. ఆ సినిమా కోసం నేనెంతగా ఎదురుచూశానో నాకే తెలుసు. తొలి సినిమాతో జాతకం మొత్తం మారిపోతుందనుకున్నా. వర్కవుట్ అవ్వలేదు. రెండేళ్ల పాటు ఖాళీగానే ఉన్నాను. ఆడిషన్స్ ఇస్తూనే ఉన్నాను. ప్రతిచోటా మొండిచేయే ఎదురయ్యేది. అవకాశం కోసం ఎంతో మందిని కలిసేదాన్ని. ఇక తిరగడం మానేద్దాం అనుకున్నప్పుడు 'దోనీ'లో అవకాశం వచ్చింది.

"ప్రేమపై నాకు చాలా గౌరవం ఉంది. మా అమ్మానాన్నలది ప్రేమ వివాహమే. వాళ్లని, వాళ్ల ప్రేమని చూస్తూ పెరిగినదాన్ని. వాళ్ల మధ్య అనుబంధం చూస్తుంటే 'నేనూ ప్రేమించి పెళ్లి చేసుకోవాలి' అనుకుంటుంటా. తప్పకుండా నేను ప్రేమించే పెళ్లి చేసుకుంటా. అదెప్పుడన్నది నా చేతుల్లో లేదు. పదో తరగతి చదివేటప్పుడు ఓ అబ్బాయిని చూసి ఆకర్షితురాలినయ్యా. అయితే అది ఆకర్షణే అని నాకు తెలుసు. ఈ విషయం మా అమ్మకే తెలుసు. 'ముందు చదువుపై దృష్టి పెట్టు.. ఈ వయసులో ఇవన్నీ సహజమే' అని చెప్పింది. ఆ తరువాత చదువు ధ్యాసలో పడి ఆ అబ్బాయిని మర్చిపోయా. నేను ప్రేమలో పడితే ఆ విషయం తప్పకుండా ఇంట్లో వాళ్లకు చెబుతా."

"ఫిటినెస్ విషయంలో నేను చాలా జాగ్రత్తగా ఉంటాను. రోజుకి ఒక్క గంటైనా మీ శరీరం కోసం కేటాయించండి. రోజూ జిమ్‌కి వెళ్లి వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదు. కాలినడక కంటే గొప్ప వ్యాయామం లేదు. లేదంటే ఇష్టమైన పాటలు పెట్టుకుని డాన్స్ చేయండి. కాస్త దూరానికైనా బైకుల మీద ఆధారపడడం అలవాటైపోయింది. దాని బదులు నడవడం అలవాటు చేసుకుంటే మన ఆరోగ్యంతో పాటు, పర్యావరణమూ బాగుపడుతుంది"

● 'లస్ట్ స్టోరీస్'తో మీకు మరింత గుర్తింపు వచ్చింది. కాకపోతే విమర్శలూ ఎదుర్కోవాల్సివచ్చింది. ఆ వెబ్ ఫిల్మ్ చేయకుండా ఉండాల్సింది అని ఎప్పుడైనా అనుకున్నారా?

ఒక్క క్షణం కూడా అనుకోలేదు. 'లస్ట్ స్టోరీస్' చేయకపోతే నేను చాలా కోల్పోయేదాన్ని. అందులో నా పాత్రని ఒకొక్కరూ ఒక్కో కోణంలో చూశారు. కొంతమందికి చిరోదం కనిపించింది. ఇంకొంతమందికి ఓ వివాహిత ఎదుర్కొనే సమస్య కనిపించింది. ఇంకొంతమందికి శృంగారం కనిపించింది. నా వరకూ నాలో నటిని ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా ఆ వెబ్ ఫిల్మ్ నిలిచింది. 'దోనీ' సినిమా చేశాకా నేను చాలామందికి ఆడిషన్స్ ఇవ్వాల్సివచ్చింది. కానీ.. 'లస్ట్ స్టోరీస్' తరువాత ఆ అవసరం రాలేదు.

● మీ ఇంట్లోవాళ్లతో 'లస్ట్ స్టోరీస్' చూడడం ఇబ్బందిగా అనిపించలేదా?

మా అమ్మ, నేనూ కలిసి ఆ సిరీస్ చూశాం. తనతో చూస్తున్నప్పుడు ఒళ్లంతా చెమటలు పట్టేశాయి. తను ఎలా అర్థం చేసుకుంటుందో అనే కంగారు వచ్చేసింది. అమ్మ నన్ను తప్పుగా అర్థం చేసుకోలేదు.

● మహేష్‌బాబు, రాంచరణ్ లాంటి స్టార్‌లతో పనిచేసే అవకాశం వచ్చింది. వాళ్లిద్దరిలోనూ మీరు గమనించిన ప్రత్యేకతలేంటి?

ఇద్దరూ పెద్ద పెద్ద కుటుంబాల నుంచి వచ్చి నటులైనవాళ్లే. కాకపోతే.. ఎవరి కాళ్లపై వాళ్లు నిలబడ్డారు. వాళ్లే కష్టంతో స్టార్లుగా ఎదిగారు. '..భరత్ అనే నేను' సినిమాకి ముందు మహేష్ గురించి నాకు పెద్దగా తెలీదు. దక్షిణాదిన తనో 'పెద్ద స్టార్' అనే తెలుసు. తన సినిమాలు కొన్ని చూశాను. 'సెట్లో అడుగుపెట్టాకే నిజమైన మహేష్‌ని చూశాను. తన సెన్సాఫ్ హ్యూమర్‌కి అభిమానిని అయిపోయా. చరణ్ కూడా అంతే. చాలా సింపుల్‌గా ఉంటాడు. తోటి నటీనటుల్ని గౌరవించే పద్ధతి నచ్చుతుంది.

● 'చిత్రసీమలో పురుషాధిపత్యం ఎక్కువ' అని చెబుతుంటారు. దీన్ని మీరు ఒప్పుకోలేరా?

ఈ రోజుల్లో పురుషాధిక్యత గురించి మాట్లాడుకోవడం నాకే కాస్త ఇబ్బందిగా ఉంటుంది. ఇప్పుడు ఆడ, మగ అనే తేడా లేదు. ప్రతి రంగంలోనూ సమాన అవకాశాలు దొరుకుతున్నాయి. లేని చోట్ల పోరాడి సాధించుకుంటున్నారు. అయితే ఈ పోరాట స్ఫూర్తి ఇంటి దగ్గర నుంచే మొదలవ్వాలి. ఇంట్లో భార్య, భర్త ఇద్దరూ తమ బాధ్యతల్ని సమానంగా పంచుకోవాలి.

● జీవితంలో ఒడిదొడుకులు ఎదుర్కొనే విషయంలో మీ దృక్పథం ఎలా ఉంటుంది?

పెయిల్యూర్స్ అంటే నాకు భయం లేదు. ఓ విధంగా మనల్ని సరిగా గైడ్ చేసేవి పరాజయాలే. నా తొలి సినిమా ఫ్లాప్. ఆ సినిమాతో నేను చాలా విషయాలు నేర్చుకోగలిగా. ఎవరు కష్టాల్ని వాళ్లే దిగమింగుకుని ముందడుగు వేయాలి. మన పరాజయాలకు మరొకర్ని నిందించడంలో అర్థం లేదు.

– మహమ్మద్ అన్వర్

ఈనాడు సినిమా

ప్రభాస్

ప్రభాస్ కారు కోసం రూ.5 కోట్లు

రూ.5 కోట్లంటే ఈ రోజుల్లో ఓ సినిమా తీసేయొచ్చు. కొత్తవాళ్లతో అయితే రెండు మూడు సినిమాలు లాగించేయొచ్చు. ఇలాంటి రోజుల్లో సినిమాలో ఉపయోగించే ఓ కారు కోసం రూ.5 కోట్లు ఖర్చు పెట్టేశారు. కొన్ని సన్నివేశాల్లో కనిపించే కారు కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టడం విశేషమే. ప్రభాస్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'సాహో'. దాదాపు రూ.300 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన చిత్రమిది. యాక్షన్ సన్నివేశాల కోసం భారీగా ఖర్చు పెట్టారు. మొత్తం బడ్జెట్‌లో 30 శాతం యాక్షన్ సన్నివేశాలకే కేటాయించారు. ఈ సినిమా కోసం ఓ స్పోర్ట్స్ కారుని ఆస్ట్రియాలో ప్రత్యేకంగా డిజైన్ చేయించారు. అక్కడ 'సాహో'కి సంబంధించిన సన్నివేశాల్ని తెరకెక్కించేటప్పుడు ఆ కారుని ఉపయోగించారు. ప్రస్తుతం ఈ కారు చిత్రబృందం దగ్గరే ఉంది. 'సాహో' ప్రచారంలో బాగంగా ఈ కారుని అభిమానులకు పరిచయం చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. సుజీత్ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించింది. ఆగస్టు 30న 'సాహో' విడుదల కానుంది.

లేనిదాని కోసం ఆరాటపడి నా చుట్టూ ఉన్న అందమైన లోకాన్ని చూడలేకపోయాను.
చిత్రం: ఓ బేబీ
– సంపినవారు: బీఎస్ ప్రసాద్, చాగల్లు


'ఓ బేబీ'

అన్నీ రుచి చూస్తాం!

- కొత్త కథలకు పట్టంకడుతున్న ప్రేక్షకులు
- ధైర్యంగా తీస్తున్న దర్శకులు


'ఇస్మార్ట్ శంకర్'

కథనే నమ్మి చేశారా? అయితే కచ్చితంగా అది మెదడుకు పదును పెట్టే సినిమా అయ్యుంటుంది! జీవిత కథా చిత్రమా... అంటే అది ఆర్ట్ సినిమా అన్నమాట! కాన్సెప్ట్ సినిమాలా? వాటిని చూడటానికి ప్రత్యేకంగా ఓ వర్గం ఉంటుందిలే!

– ఇలా కొంతకాలంగా విడుదలకి ముందే మన సినిమాపై ఓ ముద్ర పడిపోయింది. అందుకు తగ్గట్టుగా ప్రేక్షకులు కూడా విడిపోయారు. అది చూసి దర్శకనిర్మాతలు కూడా మా సినిమాకి 'టార్గెట్ ఆడియెన్స్ వీళ్లే.. వాళ్లకి నచ్చితే చాలు' అంటూ పరిమితుల మధ్య సినిమాలు తీయడం అలవాటు చేసుకున్నారు. జోనర్ ఏదైనా కావొచ్చు... వాటికి ఎలాంటి పేర్లైనా ఉండొచ్చు. కానీ ప్రతి సినిమా లక్ష్యం ప్రేక్షకుడికి వినోదం పంచడమే. కానీ వినోదం ఉన్న సినిమాలన్నీ విజయం సాధిస్తాయనుకోవడానికి వీలు లేదు. కారణం ముందే వాటిపై ఒక ముద్ర వేయడం, ఒకొక్క సినిమాని ఒక్కో వర్గం ప్రేక్షకులకే పరిమితం చేయడం. దాంతో మాస్ సినిమాలు తప్ప మిగతావి అంతగా ఆదరణకి నోచుకొనేవి కావు. వీటి మధ్యలో కొన్ని మంచి చిత్రాలు వచ్చినా అవి మరుగున పడిపోయేవి తప్ప, వాటికి కనీసం గుర్తింపు కూడా దక్కేది కాదు. అది గమనించే సినీ పండితులు 'తెలుగు ప్రేక్షకుల్ని ఒక రకమైన సినిమాలకే అలవాటు చేశారు' అంటూ వాపోయేవారు. కానీ క్రమంగా ఆ పరిస్థితుల్లో మార్పు చోటు చేసుకొంటోంది. 'వినోదం పంచితే చాలు... అది ఏ తరహా సినిమా అయినా చూసేస్తాం' అంటున్నారు ప్రేక్షకులు. ఇటీవల వచ్చిన సినిమాలు, వాటికి దక్కిన ఆదరణని చూస్తే అదే నిజమనిపిస్తోంది.

ఎన్ని రకాలో

'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'... అడొక డిటెక్టివ్ సినిమా.
'మల్లేశం'... ఓ జీవిత కథ.
'బ్రోచేవారెవరురా'... వినూత్నమైన ఓ కాన్సెప్ట్.
'కల్కి'... ఓ థ్రిల్లర్ కథ.
'ఓ బేబీ'.. భావోద్వేగాల ప్రయాణం..

- ఇలా నెల రోజుల వ్యవధిలో తెలుగు ప్రేక్షకులు పలు రకాల రుచుల్ని ఆస్వాదించారు. అగ్ర తారలు ఉన్నారా లేరా? ఇది ఏ జోనర్ సినిమా? అని ఆలోచించకుండా ప్రచార చిత్రాలు నచ్చగానే వినోదం పంచుతాయనే భరోసా లభించగానే టిక్కెట్టు కొనేశారు. వసూళ్లలో తేడాలు ఉండొచ్చు కానీ... ఇటీవల విడుదలైన 'దొరసాని', 'నిను వీడని నీడని నేనే' వరకు ప్రతి సినిమా కూడా ప్రేక్షకులపై ప్రత్యేకమైన ముద్ర వేసింది. వీటి తర్వాత వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ప్రేక్షకులకు చాలా రోజుల తర్వాత మళ్లీ మాస్ రుచిని చూపించింది. అలా ఇళ్కడ అన్ని రకాల సినిమాలకీ ఆదరణ దక్కుతుందనే ఓ బలమైన సంకేతం ప్రేక్షకుల నుంచి పరిశ్రమకి వెళ్లినట్లైంది. ఇదివరకు ఓ కొత్త ప్రయత్నం గురించి ఆలోచన రాగానే ప్రేక్షకులు ఆదరిస్తారో లేదో అనే భయం ఉండేది. కానీ ఇప్పుడు దర్శకులు ధైర్యంగా కొత్త కథల్ని తెరపైకి తీసుకొస్తున్నారు. అందుకు తగ్గట్టే ప్రేక్షకుల నుంచీ ఆదరణ లభిస్తోంది.

ఇద్దరూ మారారు

తెలుగు సినిమాలో కొత్తదనం ఎక్కడ? అనే ప్రశ్న వచ్చినప్పుడు ప్రేక్షకులు ఇలాంటి సినిమాల్నే చూస్తున్నారు కాబట్టే, మేం అవే తీస్తున్నాం' అనేవారు దర్శకనిర్మాతలు. ప్రేక్షకులేమో 'మీరు అవే తీస్తున్నారు కాబట్టే, మేం వాటినే చూస్తున్నాం' అనేవారు. చిత్రసీమలో కొత్తదనం, కొత్త రకమైన చిత్రాలంటే కోడి ముందా? గుడ్డు ముందా? అన్నట్టుగా ఉండేది పరిస్థితి. కానీ ఇప్పుడు ఇటు ప్రేక్షకుల్లోనూ, అటు దర్శకుల్లోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే తరచుగా కొత్త కథలు తెరపైకొస్తున్నాయి. "ఆర్ట్ కథానాయకులు కూడా ఇటీవల కంటెంట్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. కథా బలమున్న చిత్రాలే చేస్తున్నారు. దాంతో ప్రేక్షకులు ఆ తరహా చిత్రాలకి అలవాటు పడిపోయారు. మొదట్నుంచీ వైవిధ్యమైన కథలతో ప్రయాణం చేస్తున్న మేం చాలాంటి కథానాయకులకీ అది చాలా మేలు చేసింది. ఇప్పుడు మా సినిమాలకీ మంచి ప్రారంభ వసూళ్లు వస్తున్నాయి. ఇదివరకు మా సినిమాలకు 'బాగుంది' అనే మాట వినిపించాకే ప్రేక్షకులు థియేటర్లకి వచ్చేవాళ్లు. ఇప్పుడు ముందే సిద్ధమైపోతున్నారనిపిస్తోంది" యువ కథానాయకుడు శ్రీవిష్ణు. "కాన్సెప్ట్ సినిమాలకీ మంచి రోజులొచ్చాయి. అన్ని వర్గాల ప్రేక్షకులూ చూడటానికి ఇష్టపడుతున్నారు. దానివల్ల మా అందరిలోనూ ధైర్యం వచ్చింది" అంటున్నారు కథానాయిక సమంత.

అనుష్క

డబ్బులు పోయాయని ఎవ్వరూ చెప్పకూడదు

- సందీప్ కిషన్

సీతారామ్, అన్నాసింగ్, సందీప్ కిషన్, తమన్, శివ చెర్లి

"నేను నిర్మాతగా మారి తీసిన చిత్రం 'నిను వీడని నీడను నేనే'. నేను డబ్బులు సంపాదించాలని ఈ సినిమా తీయలేదు. 'మీ సినిమా వల్ల డబ్బులు పోయాయి' అని ఒక్క పంపిణీదారుడితో కూడా అనిపించుకోకూడదు అని తీశాం" అన్నారు సందీప్ కిషన్. దయా పన్నెం తెరకెక్కించిన ఈ చిత్రం ఇటీవలే ఈ విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం రాత్రి హైదరాబాద్‌లో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సందీప్ మాట్లాడుతూ "ఈ సినిమా విడుదల రోజు ఒత్తిడికి గురయ్యాను. సాయంత్రానికి టాక్ తెలిసిపోయింది. సోమవారం నుంచి పరిశ్రమ పెద్దలు కూడా నా సినిమా గురించి గొప్పగా మాట్లాడటం మొదలెట్టారు. రోడ్డుమీద వెళ్తుంటే కొంతమంది నా దగ్గరకు వచ్చి 'మీ సినిమా సూపర్ భయ్యా' అని చెప్పడం ఆనందాన్ని కలిగించింది. మొన్న విశాఖపట్నం నుంచి ఓ పెద్దావిడ ఫోన్ చేసి 'మా మనవడు ప్రేమలో విఫలమై ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సినిమా చూసుంటే ఆ నిర్ణయం తీసుకునేవాడు కాదు' అన్నారు. ఆ మాట విని నా కళ్లలో నీళ్లు తిరిగాయి. ఈ సినిమా కొన్న పంపిణీదారులు ఆనందంగా ఉన్నారన్నారు. "సందీప్ కష్టాన్ని ప్రేక్షకులు గుర్తించారు. సందీప్ నాకు మంచి స్నేహితుడు. తను గెలవాలని ఈ సినిమా చేశాన"న్నారు సంగీత దర్శకుడు తమన్. కార్యక్రమంలో సీతారామ్, శివ చెర్లి పాల్గొన్నారు.

ఎవరికి వారే ఏదో నాటికి
ఎరుగము ఎటకో బదిలీ
మూడు దినాల ముచ్చటయే
ఈ లోకంలో మన మజిలీ
నిజాయితీగా ధర్మపథాన
చనుము ధర్మమే తోడు
గీతం: పరుచూరి
చిత్రం: బలవైపం
రచన: సదుజ్ఞాల జూనియర్
– సంపినవారు: ఎ.వెంకటేశ్వరరావు, డొడ్డిగుంట

గీతోపదేశం

అంతా 'నిశ్శబ్దం'

అనుష్క, మాధవన్ ప్రధాన పాత్రల్లో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఓ చిత్రం తెరకెక్కుతోంది. తమిళంలో 'సైలెన్స్' అనే పేరు పెట్టారు. తెలుగులో 'నిశ్శబ్దం' అనే పేరు నిర్ణయించారు. అనుష్క కథానాయికగా అడుగుపెట్టే వన్నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఆ టైటిల్‌ని శనివారం ప్రకటించారు. హేమంత్ మధుకర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. అంజలి, సుబ్బరాజు కీలక పాత్రధారులు. కోన ఫిలిం కార్పొరేషన్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్నాయి. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల నిర్మాతలు. చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. త్వరలోనే ఫస్ట్ లుక్, టీజర్ విడుదల చేస్తారు.

'బ్రోచేవారెవరురా'


'మల్లేశం'

'కల్కి'

'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'

యువతకు ప్రేరణ.. 'సైమా'

శాన్వి, శ్రియ, ప్రియదర్శి, అమీమా, రాహుల్ రామకృష్ణ, నిధి అగర్వాల్

"సైమా' పురస్కారాలివ్వడం నాకు ప్రత్యేకమే. ఆ వేదికతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. 'సైమా'కు శ్రీకారం చుట్టి అప్పుడే ఎనిమిదేళ్లు గడిచాయంటే నమ్మబుద్ధి కావడం లేద"న్నారు ప్రముఖ కథానాయిక శ్రియ. సౌత్ ఇండియన్ మూవీ అవార్డ్స్ (సైమా) సన్నాహక కార్యక్రమం శనివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా తెలుగు, కన్నడ భాషల్లో తెరకెక్కించిన లఘు చిత్రాలకు 'సైమా' అవార్డులు అందజేశారు. శ్రియ మాట్లాడుతూ "లఘు చిత్రాల్ని ప్రోత్సహించి, అవార్డులు ఇవ్వడం వల్ల యువతరంలో ఉండే ప్రతిభ బయటకు వస్తుంది. వాళ్లకు 'సైమా' ఓ ప్రేరణగా నిలుస్తుంద"న్నారు. "సైమా' ఓ బ్రాండ్‌గా మారిపోయిందం"న్నారు నిధి అగర్వాల్. "వచ్చే నెల 15, 16లో ఖతార్‌లో 'సైమా' వేడుక నిర్వహిస్తాం. దక్షిణాదికి చెందిన పలువురు ప్రముఖ సినీ తారలు పాల్గొంటార"ని 'సైమా' ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణు ఇందూరి, రియాన్, తిరుమలరెడ్డి, ప్రియదర్శి, శాన్వి, ఆషిమా, రోహిణి శర్మ తదితరులు పాల్గొన్నారు.

లంకె బిందెల కథ

కారుణ్య, శ్రీరామ్

శ్రీరామ్ నిమ్మల, కారుణ్య కత్రేన్ జంటగా నటిస్తున్న చిత్రం 'ఉత్తర'. తిరుపతి యస్. ఆర్ దర్శకుడు. తిరుపతి, శ్రీపతి గంగదాస్ నిర్మాతలు. ఈ సినిమా ట్రైలర్‌ను ప్రముఖ నిర్మాతలు తమ్మారెడ్డి భరద్వాజ, రాజ్ కందుకూరి శనివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. దర్శకుడు మాట్లాడుతూ "లంకె బిందెల చుట్టూ తిరిగే కథ ఇది. ఇందులోని పాత్రలు సహజంగా ఉంటాయి. ఉత్తర కనిపించే ప్రతి సన్నివేశంతో ప్రేక్షకులు కనెక్ట్ అవుతార"న్నారు. "సినిమా ఇంత బాగా రావడానికి కారణమైన చిత్రబృందంలోని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అన్నారు నిర్మాత. ఈ కార్యక్రమంలో కత్తి మహేష్, అశ్వత్, చరణ్‌బాబు, శ్రీరామ్ నిమ్మల, కారుణ్య కత్రేన్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గంటల ప్రేమ

శ్రీపవార్, రాజ్ కందుకూరి, కృతి

శ్రీపవార్ కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం '2 అవర్స్ లవ్'. కృతి గార్గ్ నాయిక. శ్రీనిక క్రియేటివ్ వర్క్స్ సంస్థ నిర్మిస్తోంది. శనివారం హైదరాబాద్‌లో నిర్మాత రాజ్ కందుకూరి ట్రైలర్‌ని విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ "కథపై నమ్మకంతో దర్శకత్వం చేశా. రెండక్షరాల ప్రేమకీ, రెండు గంటలకీ మధ్య సంబంధమేంటన్నది తెరపైనే చూడాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో కృతి గార్గ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత అబిల గంజి తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ మంగళ్'కు ఇస్రో ప్రశంసలు

మంగళ్‌యాన్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో అంగారకుడి పైకి ఉపగ్రహాన్ని పంపించి చరిత్ర సృష్టించింది భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో). ఆ ప్రయోగం నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం 'మిషన్ మంగళ్'. మంగళ్‌యాన్ విజయవంతం వెనుక ఉన్న శాస్త్రవేత్తల కృషిని ఈ చిత్రం ఆవిష్కరించనుంది. జగన్ శక్తి దర్శకుడు. ఇస్రో శాస్త్రవేత్తలుగా అక్షయ్ కుమార్, విద్యా బాలన్, నిత్యా మేనన్, తాప్సి, సోనాక్షి సిన్హా, కృతి కుల్హరి నటించారు. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఇస్రో బృందం కూడా 'మిషన్ మంగళ్' ట్రైలర్‌ను ప్రశంసించింది. "ఇస్రో శాస్త్రవేత్తలకు వృత్తి పట్ల ఉండే నిబద్ధత, వారు ఎదుర్కొనే బాధేద్వేగాలను "మిషన్ మంగళ్' ట్రైలర్ చక్కగా ఆవిష్కరించింది. 'మిషన్ మంగళ్' చిత్రబృందానికి శుభాకాంక్షలు"అని ఆ సంస్థ ట్విటర్‌లో పేర్కొంది.

నిత్యా మేనన్, కృతి కుల్హరి, తాప్సి, అక్షయ్, విద్యా బాలన్, సోనాక్షి

వసుంధర

కష్టం ఎదురైనప్పుడే దాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకుంటాం.
కన్నీరొచ్చినప్పుడే బాధను ఎలా దిగమింగాలో నేర్చుకుంటాం.
యుద్ధం వచ్చినప్పుడే పోరాటం అలవడుతుంది.
అవమానాలే... అవకాశాలు సృష్టిస్తాయి.
వైఫల్యమే... విజయానికి సోపానమవుతుంది.
ఇవన్నీ మనకు తెలియడం కాదు... పిల్లలకూ చెప్పినప్పుడే...
ఓటమిని సానుకూలంగా తీసుకుంటారు.
విజయానికి పునాది ఓటమి అని అర్థంచేసుకుంటారు.

ఓటమి మంచిదే!

పిల్లలు పెంపకం

అన్నింటికీ పోటీనే...

● బాగా చదవాలి... పెద్ద ఉద్యోగం చేయాలి... ఇల్లు, కారు, ఆస్తులు సంపాదించుకోవాలి... అంటూ పిల్లలకు చిన్నతనం నుంచీ నూరిపోస్తారు తల్లిదండ్రులు. పిల్లలు ఓ వైపు మంచి మార్కులు తెచ్చుకుంటున్నా ఇంకా బాగా చదవాలి అంటూ ఒత్తిడి తెస్తారు. తరగతిలో ఓ నలభైమంది ఉంటే... ఒకరిద్దరికి మాత్రమే పస్ట్ వస్తుందనీ, వారిలో తమ పిల్లలు ఉండొచ్చు, ఉండకపోవచ్చనే కోణంలో ఎవ్వరూ ఆలోచించరు. ఇక, మరోవర్గం తల్లిదండ్రులు ఉంటారు. తమ పిల్లలకు పెద్దగా మార్కులు రావని తెలిసినా... 'చదువు, చదువు' అంటూ విపరీతంగా ఒత్తిడి తెస్తారు. వాళ్లకు పుస్తకాలు తప్ప మరే ప్రపంచం లేకుండా చేస్తారు.

● ఈ రోజుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు 'అన్నింట్లో గెలవాలి.. అన్నీ సాధించాలి' అనే నేర్పిస్తున్నారు. అక్కడే సమస్య ఎదురవుతుంది. ఏ మాత్రం వైఫల్యం ఎదురైనా వాళ్ల జీవితం దుర్భరమవుతుందనే భయంతో అవసరానికి, వయసుకు మించి కష్టపడతారు. ఆ ప్రభావంతో చిన్న వైఫల్యాన్నీ తట్టుకోలేని స్థితిలో ఉంటారు.

● చాలామంది పెద్దవాళ్లు చేసే మరో పొరపాటు తమ చిన్నారుల్ని ఇతరులతో పోల్చడం. 'వాళ్లు చూడు ఎన్ని సాధిస్తున్నారో.. నువ్వేం చేయలేకపోతున్నావు.. నీకు సిగ్గుగా అనిపించడంలేదా...' అని అవకాశం వచ్చిన్నప్పుడల్లా అంటూంటారు.

● ఓ పోటీకి వెళ్తున్నా, ఓ పరీక్ష రాస్తున్నా... పస్ట్ రావాలి అని అంటారు. పెద్దవాళ్ల దృష్టిలో అది చిన్నదే కావొచ్చు కానీ... ఆ మాటలు పిల్లలపై తీవ్ర ఒత్తిడిని పెంచుతాయని ఆలోచించరు.

● 'చదువుల్లో తప్పుచ మార్కులు.. ఆటల్లో రాణించలేవు... నీ వల్ల నేను చుట్టాల్లో, బయట తలెత్తుకోలేక పోతున్నా...' అని అవమానపరిచే పెద్దవాళ్లు ఉంటారు. అక్కడితో ఆగిపోరుగదా... అవకాశం వచ్చినప్పుడల్లా నలుగురిలో కించపరిచినట్లు మాట్లాడతారు. వీటన్నింటితో పిల్లలు మానసికంగా కుంగిపోతారు.

ఏం చేయాలి మరి...

పెద్దవాళ్ల ఆలోచనావిధానంలో మార్పు రావడమే కీలకం. సానుకూల దృక్పథంతో పిల్లల్ని పెంచాలే తప్ప... వాళ్లపై ఒత్తిడి తెస్తూ కాదు. అది ఎలాగంటే...

■ విజయంతోపాటు వైఫల్యమూ జీవితంలో ఓ భాగమని వాళ్లకు అర్థమయ్యేలా చెప్పాలి. ఒకసారి కాదు, మరోసారి ఓడిపోయినా ఏమీ కాదని పిల్లలకు తెలుసుకోవాలంటే... తల్లిదండ్రులూ ఆ కోణంలో ఆలోచించగలగాలి. పిల్లలు పెరిగేకొద్దీ ఏ అంశాల్లో రాణిస్తున్నారు... వాళ్ల ఆసక్తులు, అనాసక్తులు తెలుసుకోవాలి. భవిష్యత్తుకు పునాది కేవలం చదువుతోనే సాధ్యం అనే ధోరణి వదిలేయాలి. మరెన్నో అంశాలు ఉన్నాయని వాళ్లకు వివరించాలి.

■ సిసీ ప్రముఖులు, పెద్దవాళ్ల పారిశ్రామికవేత్తలు చెప్పే మాట 'నాకు ఇతరులతో పోటీ లేదు. నాకు నేనే పోటీ. ఎప్పటికప్పుడు నన్ను నేను మెరుగుపరుచుకుంటా...' అనే. పిల్లలకు ఈ దృక్పథాన్ని అలవాటు చేయాలి. ఇతరులతో పోలిక, పోటీ ఎందుకంటే... వాళ్లకు వాళ్లే పోటీగా మారాలి. త్రైమాసిక పరీక్షల్లో నలభైశాతం వస్తే.. తరువాతి పరీక్షల్లో అరవైశాతం తెచ్చుకునేలా చూడాలి. ఒకేసారి వందశాతం అంటే పిల్లలు సాధించలేక ఒత్తిడికి గురవుతారు.

■ పరాజయం అనేది ఎదుగుదలలో ఓ భాగం. విజయానికి పునాది అనేది పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. ఉదాహరణకు ఆటలపోటీలో పస్టు రాలేదా.. . ఓడిపోయావు అని ఆనడం కన్నా... పాల్గొనడంలో నీ కృషి చూసావు. ఎళ్లడ పోరాటం చేశావో గమనించు అనో. ఇప్పుడు కాకపోతే మరోసారి ప్రయత్నించు అని చూడండి. మరోసారి కచ్చితంగా విజయం సాధిస్తారు.

■ మీ అనుభవాలు వివరించండి. చిన్నప్పుడు మీరు ఏయే సందర్భాల్లో ఓడిపోయారో, ఎలా నిలదొక్కుకుని విజయం సాధించారో తెలియజేయండి. ప్రముఖుల స్ఫూర్తి కథలు చెప్పి చూడండి. కచ్చితంగా పిల్లల్లో మార్పు వస్తుంది. ఓటమి రుచి తెలిస్తేనే గెలుపును ఆస్వాదించగలుగుతారని చెప్పండి.

■ పరాజయం ఎదురైతే చేసే పనిని వదిలేయడం సరికాదని తెలియజేయాలి. ఆ పనిని మరింత శ్రద్ధగా, నేర్పుగా, పట్టుదలతో చేయమని అర్థంమనని వివరించాలి. ఈ విషయాల్స్నీ చిన్నతనం నుంచే విద్యార్థులు అలవరచుకుంటే విజయాలకు ఆనందించకుండా, వైఫల్యాలకు కుంగిపోకుండా ఉంటారు.

వైఫల్యం మామూలే...

ఓ లక్ష్యాన్ని పెట్టుకోవడం, చేరుకోవాలనుకోవడం మంచిదే. ఒకవేళ సాధించలేపోయినా దాన్ని తట్టుకునే శక్తి అలవడేలా పిల్లల్ని తీర్చిదిద్దడం అందరి బాధ్యత.
వైఫల్యం చూడనిదే ఆ అనుభవాల నుంచి నేర్చుకోనిదే విజయం సాధ్యం కాదని అర్థమయ్యేలా చెప్పాలి. ఈ తరహా కౌన్సెలింగ్ ఇంట్లోనే కాదు. స్కూల్లోనూ టీచర్ల నుంచి పిల్లలకు అందితే చిన్న విషయాలకే పెద్ద నిర్ణయాలు తీసుకోకుండా ఉంటారు. సాధారణంగా పిల్లలు జీవితం సాఫీగా సాగుతుందనే భావనలో ఉంటారు కానీ... ఎవరికైనా ఎత్తుపల్లాలనేవి సర్వసాధారణమనని తరహా చెప్పాలి. థామస్ ఆల్వా ఎడిసన్ వందలసార్లు విఫలమయ్యాకే విజయం సాధించాడని అంటూనే మరి కొన్ని కథలు చెప్పి చూడండి. పిల్లల్లో కచ్చితంగా మార్పు వస్తుంది. ఓ లక్ష్యం చేరుకోలేకపోయినా తరువాత ఏం చేయొచ్చనే కోణం లోనూ ఆలోచించాలి. ప్లాన్ బి ఉండాలన్న మాట. లక్ష్యం వాస్తవికంగా, వాళ్ల ప్రతిభ ఆధారంగా ఉంటే చాలు. – **ఉపారెడ్డి**, డ్రైవ్‌మల్, సీఈఓ, మెరీడియన్ స్కూల్స్, హైదరాబాద్

సొంత నిర్ణయాలు తీసుకునేలా...

మా పాప ఐదో తరగతి చదువుతోంది. చదువుల్లో, ఆటపాటల్లో భాగంగా చిన్నచిన్న పోరపాట్లు చేస్తుంది. అవన్నీ సహజమని తనకు అర్థమయ్యేలా వివరిస్తా. ఎందులోనైనా సరే ఓటమి ఎదుర్కోవలేనే, దాన్ని గుణపాఠంగా మార్చుకుని తరువాత కష్టపడకపోతే... విజయం సాధించడం అసాధ్యమని చెబుతుంటా. ఓ ఉద్యోగినిగా నేను ఎదుర్కొనే సవాళ్లు, ఒత్తిళ్లు, సమస్యలు వివరిస్తూనే వాటిని ఎలా పరిష్కరించుకుంటానో అనుభవాలతో సహా చెబుతా. మా అమ్మాయి తనకేదయినా సమస్య ఎదురైతే... సొంతంగా పరిష్కరించుకుంటానని ధైర్యంగా చెబుతుంది.

లీనా జోసెఫ్, సీనియర్ మేనేజర్ టీసీఎస్

పోటీ అవసరమే కానీ...

పిల్లలకు చిన్నప్పటి నుంచి ఆరోగ్యకరమైన పోటీని నేర్పించాలి. పోటీ ప్రధానం కానీ, గెలవడం కాదని తెలియజేయాలి. దేంట్లోనైనా గెలుపు ఓటములు సహజమని చెప్పాలి. చిన్నారులకు ఆత్మాభిమానం అలవాటు చేయాలి కానీ... అతి సున్నిత మనస్తత్వం కాదు. వందమంది తెలివైనవారు పాల్గొన్న పోటీల్లో అతి కొద్ది తేడాతో ఎవరో ఒకరు విజేత ఆవుతారు. అంతమాత్రాన మిగతా అందరూ తెలివిలేనివారు కాదని ఉదాహరణలతో చెప్పాలి. గెలవకపోయినా సానుకూల దృక్పథంతో తీసుకోవాలని వివరించాలి. టీచర్లూ ఇదే నేర్పించాలి. పిల్లలు కాస్త సున్నితంగా ఉండే... ఓడిపోయి ఐంటికి వచ్చినప్పుడు వారికి ఆ విషయాన్ని గుర్తు చేయకూడదు. వారి మనసు మార్చేలా చూడాలి.

– *డాక్టర్ గౌరీదేవి*, మానసిక నిపుణులు

ఆభరణం... ఆరోగ్యంగా

దీని పేరు... బెల్లాబీట్ లీఫ్ అర్టన్ స్మార్ట్ జ్యూయలరీ హెల్త్ ట్రాకర్. ఇదో ఆభరణం. దీన్ని బ్రేస్‌లెట్, నెక్లెస్, క్లిప్‌లా ధరించవచ్చు. వేడుకల్లో, కళాశాలలో మిమ్మల్ని ఆకట్టుకునేలా చేస్తుంది. ఆదునికంగా ఉండేందుకే కాదు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకూ తోడ్పడుతుంది. రోజులో మనం ఎంత పని చేస్తున్నాం... శరీరం నుంచి ఎన్ని కెలొరీలు ఖర్చవుతున్నాయి... ఎంత సేపు నిద్రపోతున్నాం... అందోళన, ఒత్తిడి స్థాయులు వంటివన్నీ తెలియజేస్తుంది. శ్వాస వ్యాయామాలనూ తెలియజేస్తుంది. నెలసరికి సంబంధించిన వివరాలు చెబుతుంది. ఈ ఆభరణాన్ని చెళ్ళ, స్టీల్‌లో తయారు చేశారు. దీనిపై ఎటువంటి తెరలు, బటన్లు లేవు. సీటిలో తడిచినా పాడవదు. ఆన్‌లైన్‌లో ఇది లభ్యమవుతుంది. ఇది యాప్‌సాయంతో పనిచేస్తుంది.

చక్కెరతో నలుగు

సబ్బు, ఫేస్‌వాష్.. . వీటితో శరీరాన్ని, ముఖాన్ని శుభ్రం చేసుకుంటూం సరే... మరి మృతకణాలు పోయి, చర్మం మెరవాలంటే... ఇలాంటి స్క్రబ్స్ ప్రయత్నించి చూడండి.

కాఫీపొడితో: పావు కప్పు బొప్పున కాఫీపొడి, చక్కెర, రెండు పెద్ద చెంచాల ఆలివ్ నూనె, మూడు విటమిన్-ఇ మాత్రలు తీసుకుని అన్నింటినీ కలపాలి. మొదట చర్మాన్ని శుభ్రం చేసుకోవాలి. ఆ తరువాత ఈ మిశ్రమాన్ని శరీరమంతా రాసి, నెమ్మదిగా మర్దన చేయాలి. పది నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేయాలి. వారంలో రెండు మూడు సార్లు ఇలా చేయొచ్చు. కాఫీలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి చర్మానికి పోషణ అందిస్తాయి. చక్కెర మృతచర్మాన్ని తొలగిస్తుంది. ఆలివ్‌నూనె చర్మాన్ని తేమగా ఉంచుతుంది.

కొబ్బరినూనెతో: అరకప్పు చక్కెర, పావుకప్పు కొబ్బరినూనె తీసుకోవాలి. ఈ రెండింటినీ కలిపి చర్మానికి రాసుకోవాలి. నెమ్మదిగా మర్దన చేస్తే... మృతకణాలు పోతాయి. అరగంట తరువాత గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. అలంకరణ తాలూకు అవశేషాలు ఉన్నా పూర్తిగా పోతాయి. చర్మం తేమగా, తాజాగా మారుతుంది.

ఆలివ్‌నూనె, పిప్పర్‌మెంట్, చక్కెరతో: అరకప్పు ఆలివ్‌నూనె, కప్పు చక్కెర, చెంచా పిప్పర్‌మెంట్ నూనె తీసుకోవాలి. అన్నింటినీ కలిపి శరీరానికి రాసుకోవాలి. పది నిమిషాలు మర్దన చేసి... గోరువెచ్చని నీటితో కడిగేయాలి. చర్మం మృదువుగా మారుతుంది.

ఎప్సమ్ సాల్ట్‌తో: కప్పు ఎప్సమ్ సాల్ట్, రెండు చుక్కల ఎసెన్షియల్ నూనె, మూడు చుక్కల జోజోబా నూనె తీసుకోవాలి. అన్నింటినీ కలిపి శరీరానికి రాసుకోవాలి. అది పూర్తిగా ఆరాక గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. ఎప్సమ్ సాల్ట్‌కు మృతకణాలు తొలగించే గుణాలు ఉంటాయి. గరుకు చర్మాన్ని మృదువుగా చేస్తుంది. కండరాలకు విశ్రాంతినిస్తుంది. ఒళ్ళ నొప్పులున్నా పోతాయి.

బంగారం వెండి

20న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ. లలో)	
అర్మమెంట్ (గ్రా)	3,345 / 3,363
వెండి (గ్రా)	44.00 / 44.60

	హైదరాబాద్		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం		విశాఖపట్నం	
బంగారం(24క్యా)	36,120	36,400	36,140	36,410	34,800	34,780	36,120	36,340	35,900	36,200
అర్మమెంట్	33,710	33,970	33,500	33,700	32,300	32,220	33,450	33,630	33,380	33,660
వెండి(కిలో)	41,500	42,100	41,700	42,300	41,000	41,200	41,500	42,000	42,500	42,500

మెడ వంచితే... నొప్పి మాయం

విధుల్లో భాగంగా కనీసం ఏడెనిమిది గంటలు కూర్చునే కంప్యూటరుతో పనిచేస్తాం. దాంతో మెడనొప్పి సహజంగానే ఎదురవుతుంది. ఆ సమస్యను నివారించాలంటే... ఈ వ్యాయామాలు చేయండి..

● నిటారుగా నిల్చుని, తలను కుడివుజానికి ఆనించే ప్రయత్నం చేయాలి. తరువాత ఎడమ భుజానికి ఆనించాలి. ఇలా రెండు వైపులా కలిపి నలభైసార్లు చేయాలి.

● తలను పైకెత్తాలి... ఆ తరువాత చుబుకాన్ని ఛాతీకి ఆనించాలి. మళ్లీ తల పైకెత్తాలి. ఇలా కనీసం ఇరవైసార్లు చేయాలి.

● తలను చాలా నెమ్మదిగా గుండ్రంగా, సవ్య, అపసవ్య దిశలో ఇరవైసార్లు తిప్పాలి.

● తలను కుడి వైపు ఒకసారి, ఎడమవైపు మరోసారి తిప్పాలి. రెండువైపులా కలిపి నలభైసార్లు తీ వ్యాయామం చేయడం తప్పనిసరి.

డా॥ వి. సోనిక్

వీటివల్ల మెడ నొప్పి తగ్గడమే కాదు, డబుల్‌చిన్ సమస్య ఉన్నా చాలా సులువుగా తగ్గి, ముఖం తీరైన ఆకృతిలో కనిపిస్తుంది.

రంగే కాదు... డిజైనూ ముఖ్యమే!

✔ చాలామంది పెట్టీకోట్ చీరకు మ్యాచ్ అయ్యిందా లేదా అనే చూసుకుంటారు తప్ప... ఇంకేమీ ఆలోచించరు. ఈ రోజుల్లో పీటిల్లోనూ రకరకాల డిజైన్లు వచ్చాయి. స్లిమ్ పెట్టీకోట్స్ ఆని ఉంటాయి. వీటి డిజైను సిరుదులు నుంచీ వెడల్పుగా కాకుండా సన్నగా వస్తుంది. సేవ్‌వర్ పెట్టీకోట్స్ మరో రకం. అంటే మీరు ఎలా ఉన్నా... చీరకట్టుకున్నాక తీరైన శరీరాకృతిలో కనిపించేలా చేస్తాయివి. కుర్రాళ్లకు రెండువైపులా చీలికలు ఉన్నట్లు... కొన్ని ఇప్పుడు చీలికలతో వస్తున్నాయి. దానివల్ల కొంత సన్నగా కనిపిస్తారు. ఒకవేళ మీరు నెట్టెడ్ చీరల్ని కట్టుకుంటుంటే... జతగా ఏదో ఒకటి కాకుండా మెరిసే శాటిన్ రకాలూ దొరుకుతాయి. వాటివల్ల నిండుగా కనిపిస్తారు. ఇవన్నీ పలు రంగుల్లోనూ దొరుకుతున్నాయి కాబట్టి మీకేది నప్పుతుందో దాన్ని ఎంచుకోవడం మంచిది.

చీరలు కట్టుకుంటే సన్నగా ఉంటారంటారు. కానీ నేను మాత్రం లావుగా కనిపిస్తున్నా. ముఖ్యంగా నడుముభాగం చాలా వెడల్పుగా కనిపిస్తోంది. దీనికి పరిష్కారం పెట్టీకోట్‌లు ఎంచికోగల్గి ఉండాలని స్నేహితులు అంటున్నారు. నిజమేనా?

- ఓ సోదరి

డియర్ వసుంధర

నిహారికారెడ్డి
డిజైనర్

మీ ప్రశ్నలు ఇరవై vasufash@eenadu.net కు పంపించగలరు.

హైకూలు రాస్తుంది.. బొమ్మలూ వేస్తుంది!

ప్రముఖులు ఏం చేసినా దానికో అర్థం ఉంటుందంటారు. టెక్ ప్రతిభావని పద్మశ్రీ వారియర్ సైతం ఆ జోన్‌లోకే వస్తారు. మోటరోలా, సిస్కో వంటి సంస్థల్లో కీలక పదవుల్లో అధిరోహించిన ఆమెకు సిలికాన్ వ్యాలీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం వైనాకు చెందిన ఎన్ ఎవో సంస్థకు సీఈఓగా వ్యవహరిస్తున్నారు. తెలుగింటి ఆడపడుచు అయిన పద్మశ్రీ ఉద్యోగం, కుటుంబమే కాదు.. .తన అభిరుచులకూ తగిన ప్రాధాన్యం ఇస్తారు. తాజాగా ఖాళీ సమయంలో చిత్రలేఖనానికి ప్రాధాన్యం ఇస్తానంటూ ఆమె వేసిన బొమ్మను ట్విటర్‌లో పోస్టు చేశారు. ఎవరైనా సరే... తమకంటూ కొంత ఖాళీ సమయం కేటాయించుకుంటేనే నాయకురాలిగా ఎదగడం సులువు అంటారు. హార్మోనీ పేరుతో మధుబని పెయింటింగ్ వేశారామె. దాన్ని పెట్టడమే కాదు, మధుబనీ కళలో ఉన్న ప్రత్యేకతల్నీ వివరించారు. ట్విటర్ ఖాతాలో ఆమెకు ఉన్న 1.5 మిలియన్ ఫాలోవర్లలో చాలామంది నుంచి ప్రశంసలు అందాయి. గతంలోనూ సరస్వతి-గాడెస్ ఆఫ్ నాలెడ్జ్ పేరుతో కేరళ ప్రత్యేకమైన మ్యూరల్ ఆర్టిక్ కాన్వాస్ పెయింటింగ్ వేశారు. రోజువారీ ఒత్తిళ్లకు దూరంగా ఉండేందుకు ఇలాంటి అభిరుచులు తోడ్పడతాయని చెబుతారు పద్మశ్రీ. చిన్నతనం నుంచీ చిత్రలేఖనం అలవాటు ఉన్నా కొంతకాలం క్రితం హైకూలూ రాయడం మొదలుపెట్టారు. ఓ సారి ఎయిర్ పోర్ట్‌లో ఓ హైకూ పుస్తకాన్ని కొనడమే దానికి కారణం. అది చదివాక ప్రకృతి తనతోనే ఉన్నట్టు భావించారట. అప్పటినుంచీ హైకూలు రాస్తున్నారు. ఇవి కాకుండా వారాంతంలో ఓ రోజు స్వార్థపూలు నిర్వహించే ఔత్సాహిక మహిళల కోసం కొన్ని కార్యక్రమాలు ఇంట్లోనే నిర్వహించడం పద్మశ్రీకి అలవాటు. ఐవన్నీ అప్‌డేట్ కావడానికి, డిజిటల్ డీటాక్సీఫికేషన్‌కు సాయపడతాయని చెబుతారామె. ఒత్తిడి తగ్గించుకునేందుకు ఆమె వారంలో ఓ రోజు ట్విన్నులకీకి పూర్తిగా దూరంగా ఉంటారు. 'అమ్మాయిలు ట్విన్నులకీకి దగ్గరవ్వాలి. సామాజిక మాధ్యమాలు తెచ్చిన మార్పుల్ని స్వాగతించాలి. అదే సమయంలో పరిమితుల్ని పెట్టుకోవాలి. ఇంటర్నెట్‌కి దూరంగా ఉండాల్సిన అవసరం లేదు. ఈ రోజుల్లో ఇంటర్నెట్‌లో ప్రతి సమస్యకు పరిష్కారం వెతకొచ్చు. అయినా దాన్ని ఎవరు ఎలా వినియోగించుకోవాలో తెలుసుకోవాలి. నేను వారంలో ఓ రోజు పూర్తిగా ట్విన్నులకీకి దూరంగా ఉంటా. ఆ సమయంలో నా అభిరుచులకు ప్రాధాన్యం ఇస్తా. రోజూ రాత్రుళ్లు ఓ ఐదైన నిమిషాలు ధ్యానం చేస్తా. తరువాత ల్యాప్‌టాప్, ఫోన్ వంటి గాడ్జెట్‌లు పక్కనపెట్టేసి పుస్తకాలు చదువుతా....' అని చెబుతారు పద్మశ్రీ వారియర్.

ఈ వారం సోపతులు

ఆమె లక్ష్యం డాక్టర్ అయినా మొక్కల గురించి పరిశోధనలు చేసి శాస్త్రవేత్త అయ్యింది. ఎక్కువ దిగుబడులు ఇచ్చే సిరి ధాన్యాలను ఉత్పత్తి చేయడంలో పీహెచ్‌డీ చేసింది. దేశంలోని అత్యున్నత విద్యాసంస్థలో పరిశోధనలు చేసి, ఐసీఏఆర్ అందించే జవహర్‌లాల్ నెహ్రూ అవార్డుకు ఎంపికైంది. ఈ నెల 16న కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఐసీఏఆర్ డైరెక్టర్ త్రిలోచన్ మహాపాత్ర చేతుల మీదుగా ఆ అవార్డు అందుకుంది. ఆమే శ్రీకాకుళం జిల్లాకు చెందిన రాధికా రమ్య.

పరిశోధనకే పురస్కారం

ఎంసెట్‌లో సరైన ర్యాంకు రాకపోవడంతో ఆదార్య ఎగ్రిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం(అమ్మదాలవలస)లో బీఎస్సీలో చేరా. ఇదే యూనివర్సిటీ నుంచి ఎంఎస్సీ మైక్రోబయాలజీ, తరువాత పీహెచ్‌డీ పూర్తి చేశా. క్షేత్రస్థాయి శిక్షణలో భాగంగా బాపట్ల, రాజేంద్రనగర్ శాఖలకూ వెళ్లా. వీటిలో నేను ఎంచుకున్న అంశం జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్. కొత్త రకం సంకర జాతి మొక్కలతో దిగుబడులు పెంచాలనేది ఇందులో ముఖ్యాంశం. దీనిపైనే పరిశోధనలు చేసి, పీహెచ్‌డీ పట్టా అందుకున్నా. యూనివర్సిటీలో గైడ్ సహకారంతో ముందడుగు వేశా. అమ్మానాన్న, రాజారావు, వనజాక్షి, భర్త పృథ్వీకృష్ణ అందించిన సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నా.

అవార్డు వచ్చిందిలా...

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసర్చ్(ఐసీఏఆర్) గుర్తించిన 34 విశ్వవిద్యాలయాల నుంచి పరిశోధనల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ఇద్దరికి జవహర్‌లాల్ నెహ్రూ అవార్డు ఇస్తారు. 2018కి నాతో పాటు దీప్తి బజ్‌కి చెందిన రాజేష్ అనే వ్యక్తిని ఈ అవార్డు వరించింది. సజ్జ పంటలో దిగుబడులు పెంచే అంశంపై నేను పరిశోధనలు చేశా. తృణధాన్యాల్లో ఉండే పోషకాల గురించి ఇప్పుడిప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. భవిష్యత్తులో వీటి వాడకం పెరుగుతుందనే నేపథ్యంలో అత్యధిక దిగుబడులు ఇచ్చే సంకర జాతి మొక్కలపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా అందుకున్నా. మా పరిశోధనా పత్రాలు అంతర్జాతీయ పత్రికలలోనూ ప్రచురితమయ్యాయి. అర్హత ఉండని దరఖాస్తు పంపించా కానీ అవార్డు వస్తుందని ఊహించలేదు. భవిష్యత్తులో బోదనా రంగంలోకి రావాలని ఉంది. అవకాశం వస్తే శాస్త్రవేత్తగా సేవలందించేందుకు సిద్ధం.

క్షేత్రస్థాయి శిక్షణలో ఇబ్బందులు ఎదురవుతాయనే కారణంతో ఈ రంగంలోకి రావడానికి అమ్మాయిలు భయపడుతుంటారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అబ్బాయిలతో పాటు అమ్మాయిలకూ ఇప్పుడు సమాన అవకాశాలు ఉన్నాయి.

పరదేశి పసందు!

వియత్నాం... మనసు దోసెన్!

వియత్నాంలో ఏ వీధికయినా వెళ్లండి. ఏ ఇంటికైనా వెళ్లండి. సూపర్‌మార్కెట్, రెస్టాంట్.. ఎక్కడికయినా సరే! పొద్దుబ్బుంచి మొదలుపెట్టి సాయంత్రం వరకూ తెల్లని మంచుపొరలాంటి ఓ వంటకాన్ని వెదుకు కర్రతో తిరిగేస్తూనో, దానికోసం పిండి కలుపుతూనో కనిపిస్తారు చాలామంది. స్థానికంగా ఈ వంటకాన్ని బాన్‌కుయోన్ అంటారు. ఇంగ్లిష్‌లో 'రైస్ పేపర్స్' అనీ 'రైస్ షీట్స్' అనీ అంటారు. చూడ్డానికి అచ్చంగా మన దోసె తీరుగానే ఉండే ఈ షీట్స్ తయారీ కాస్త వైవిధ్యంగానే ఉంటుంది. బియ్యాన్ని రోజంతా నానబెట్టి... తర్వాత మెత్తగా రుబ్బుతారు. మనం ఇడ్లీలు తయారు చేసుకునే పాత్ర లాంటి దానికి కాటన్‌క్లాత్‌ను కట్టి దానిమీద ఈ బియ్యప్పిండిని దోసెలా పోసి మూత పెట్టేస్తారు. ఇలా ఆవిరిమీద ఉడికిన రైస్‌షీట్స్ ఫ్రిజ్‌లో నాలుగురోజుల వరకూ నిల్వ ఉంటాయి. ఈ షీట్స్ మధ్యలో ఉడికించిన రొయ్యలు, చికెన్, కాయగూరముక్కలు పెట్టి మడత వేస్తారు. ఇవే షీట్స్ రెడీమేడ్‌గా కూడా దొరుకుతాయి. ఇంట్లో రైస్ రోల్స్ చేసుకునే ముందు.. ఈ షీట్స్‌ని రెండు నిమిషాలు నానబెడితే సరి. వియత్నామీ స్త్రీలు ఎక్కువ మంది వీటి తయారీతోనే ఉపాధి పొందుతున్నారు. ఇంట్లోనే తయారుచేసుకోవాలి అనుకునే వారికి బాన్‌కుయోన్ కిట్లు దొరుకుతాయి.

"ఆ కమ్మదనం.. ఆ రుచి..
ఆ కరకరలు.. ఘుమఘుమలు..
పాంకములు.. రాకలు.. పోకలు..
వడుపులు.. నీకే చెల్లు పకోడి.."
చిలకమర్తి లక్ష్మీనరసింహం అంతటి కవి..
పకోడి రుచికి పట్టుబడి ఆశువుగా అందుకున్న కొన్ని
పద్యాల్లో ఒకదాని భావమిది. చిరుజల్లుల్లో చిరుతిండి.. గజగజ
చలిలో వీధితిండి. ఆఫీస్ నుంచి అలసి వచ్చిన వారికి
ఉత్సాహాన్నిచ్చే జంక్‌తిండి. సెనగపిండి కమ్మదనం.. ఉల్లి
చల్లదనం.. అల్లం ముద్ద ఘాటుదనం.. వాములోని సుగంధం..
కలిపి పకోడిని మలిపాల్దులో మేలి అల్పాహారంగా మార్చేశాయి.
పకోడి అనగానే ఉల్లిపాయతో మాత్రమే చేస్తారనుకోవద్దు. సెనగపిండిని
మాత్రమే వాడతారని భావించొద్దు. ఈ కరకరలు రకరకాలుగా తయారు
చేసుకోవచ్చు..

సాహో రే పకోడి

కరకరా కొరకరా!

బెంగాల్‌లో లేత జనవనార చిగుళ్లని సెనగపిండిలో ముంచి పకోడీలు వేసుకుంటారు. దీన్నే పాత్‌పతర్ బోరా అంటారు.

విజయవాడలో.. ఇడ్లీ పిండి, దోసె పిండిలో ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి చేసే పునుగులు భలే రుచిగా ఉంటాయి.

ఢిల్లీలో

రామ్‌లడ్డూ..

కావాల్సినవి: నానబెట్టిన పెసరపప్పు, సెనగపప్పు- అరకప్పు చొప్పున, పచ్చిమిర్చి- నాలుగు, అల్లం- చిన్నముక్క, కొత్తిమీర తురుము- చెంచాన్నర, ఉప్పు, పసుపు- తగినంత, కారం- అరచెంచా, జీలకర్ర- అరచెంచా, మిరియాలపొడి- అరచెంచా, ముల్లంగి తురుము- కప్పు, నిమ్మకాయ- ఒకటి, నూనె- తగినంత, స్వీట్ చట్నీ, గ్రీన్‌చట్నీ

తయారీ: నానబెట్టిన పెసరపప్పు, సెనగపప్పులని నీళ్లు వెయ్యకుండా మిక్సీలో కచ్చాపచ్చాగా రుబ్బుకుని తగినంత ఉప్పువేసి పది నిమిషాలపాటు పక్కన పెట్టుకోవాలి. దీనికి తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర తురుము, తరిగిన అల్లం, పసుపు, కారం, జీలకర్రపొడి, మిరియాలపొడి వేసి కలుపుకోవాలి. కడాయిలో నూనె వేసి వేడయ్యాక పెసరపప్పు మిశ్రమాన్ని చిన్నచిన్న ఉండలుగా చేసి వేయించుకోవాలి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకుని ముల్లంగి తురుముని చల్లుకోవాలి. అపైన స్వీట్‌చట్నీ, గ్రీన్‌చట్నీ కూడా వేసుకుంటే భలే రుచిగా ఉంటాయి.

గ్రీన్‌చట్నీ: కొత్తిమీర- కప్పు, పుదీనా- అరకప్పు, వుట్నాలపప్పు- చెంచా, అల్లం- చిన్నముక్క, వెల్లుల్లి- రెండురేకలు, పచ్చిమిర్చి- రెండు, జీలకర్ర- అరచెంచా, నిమ్మరసం- చెంచా, ఉప్పు- తగినంత

తయారీ: నీళ్లు లేకుండా అన్నింటిని మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. దీన్ని తడి లేకుండా జిప్‌లాక్ బ్యాగులో వేసుకుని ఫ్రిజ్‌లో ఉంచితే వారం రోజులు నిల్వ ఉంటుంది.

స్వీట్‌చట్నీ: బెల్లం- అరకప్పు, చింతపండుగుజ్జు- రెండు చెంచాలు, కారం- అరచెంచా, జీలకర్రపొడి- అరచెంచా, ఉప్పు- తగినంత

తయారీ: బెల్లం, చింతపండుని తగినన్ని నీళ్లలో నానబెట్టుకుని పొయ్యిమీద మరిగించుకోవాలి. ఇందులో ఉప్పు, కారం, జీలకర్రపొడి వేసి దింపుకోవాలి. తడి తగలకుండా చూసుకుంటే ఫ్రిజ్‌లో రెండు వారాలు నిల్వ ఉంటుంది.

కర్ణాటకలో..

మంగళూరు బజ్జి

కావాల్సినవి: మైదా- కప్పు, బియ్యప్పిండి- రెండు చెంచాలు, పచ్చిమిర్చి- రెండు, తురుమిన అల్లం- చెంచా, కరివేపాకు- రెబ్బ, తాజా పెరుగు- పావుకప్పు, పంచదార- కొద్దిగా, వంటసోడా- పావుచెంచా, నూనె- తగినంత, ఉప్పు- తగినంత

తయారీ: పెరుగు, మైదా, బియ్యప్పిండి, ఉప్పు... వీటన్నింటిని ఉండలేకుండా కలుపుకోవాలి. ఇప్పుడు.. తురుమిన అల్లం, కరివేపాకు, పచ్చిమిర్చి, పంచదార వేసి కలుపుకోవాలి. చివరగా వంటసోడా కలిపి అరగంటపాటు పక్కన పెట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని చిన్నచిన్న ఉండల్లా చేసుకుని నూనెలో అన్నివైపులా సమంగా కాలేట్టు వేయించుకోవాలి. వీటిని కొబ్బరిచట్నీతో తింటే రుచిగా ఉంటాయి.

అసోంలో

గసగసాల వడలు

కావాల్సినవి: గసగసాలు- అరకప్పు, ఉల్లిపాయ ముక్కలు- పావుకప్పు, పచ్చిమిర్చి- నాలుగు, పసుపు- పావుచెంచా, కారం- అరచెంచా, ఉప్పు- తగినంత, బియ్యప్పిండి- రెండు చెంచాలు, ఆవనూనె- పావుకప్పు, గోరువెచ్చని నీళ్లు- పావుకప్పు

తయారీ: చెంచా గసగసాలు పక్కన పెట్టుకుని.. మిగతా వాటిని గోరువెచ్చని నీళ్లలో అరగంటపాటు నానబెట్టుకోవాలి. నీటిని వడకట్టి గసగసాలు, పచ్చిమిర్చిని మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని ఉప్పు, పసుపు, కారం, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, బియ్యప్పిండి వేసి చక్కగా ఉండలేకుండా కలుపుకోవాలి. వాటిని చిన్న ఉండలుగా చేసుకుని పైన గసగసాలు అద్దుకోవాలి. వీటిని ఆవనూనెలో వేయించుకోవాలి.

గుజరాత్‌లో

డకోర్‌నాగోటా

కావాల్సినవి: సెనగపిండి- కప్పు, బొంబాయిరవ్వ- అరకప్పు, పచ్చిమిర్చి, అల్లం ముద్ద- చెంచా, జీలకర్ర- చెంచా, పసుపు- అరచెంచా, గరంమసాలా- అరచెంచా, కారం- అరచెంచా, సోంపు- చెంచా, కచ్చాపచ్చాగా దంచిన ధనియాలు- అరచెంచా, నువ్వులు- చెంచా, దంచిన మిరియాలు- చెంచా, వంటసోడా- పావుచెంచా, పంచదార- చెంచా, నిమ్మరసం- చెంచా, నీళ్లు- అరకప్పు, కొత్తిమీర తరుగు- అరచెంచా, ఉప్పు- తగినంత, నూనె- మూడు చెంచాలు

తయారీ: నూనె తప్పించి మిగిలిన అన్నింటిని తగినన్ని నీళ్లుపోసి పకోడీ పిండిలా కలుపుకోవాలి. ఈ పిండిని అరగంటపాటు పక్కన పెట్టుకోవాలి. తర్వాత ఉండలు చేసుకుని నూనెలో దోరగా వేయించుకుంటే కరకరలాడే గుజరాతీ పకోడీలు సిద్ధం.

తెలుగు రాష్ట్రాల్లో

పల్లీపకోడీ

కావాల్సినవి: పల్లీలు- కప్పు, కారం- పావుచెంచా, ఉప్పు- తగినంత, సెనగపిండి- రెండు చెంచాలు, గరంమసాలా- పావుచెంచా, నూనె- వేయించడానికి సరిపడేంత

తయారీ: ముందుగా పల్లీలను నీటిలో ఓ ఐదు నిమిషాలపాటు నానబెట్టి నీటిని వడకట్టేయాలి. ఒక గిన్నెలో సెనగపిండి, కారం, ఉప్పు, గరంమసాలా వేసి అన్నింటిని బాగా కలిపి పల్లీలపై చల్లి కలుపుకోవాలి. ఇలా చేస్తే పల్లీలకు పిండి బాగా పడుతుంది. ఆవనంగా నీటిని కలపాల్సిన అవసరం లేదు. వీటిని నూనెలో వేయించుకుంటే రుచికరమైన పల్లీ పకోడీలు సిద్ధం.

కొత్త పరికరం!

ఆ మూడూ ఆదా!

ఎక్కువ సమయం లేదు. ఓ పళ్ళు వేపుడు అవుతోంది. మరోపళ్ళు అన్నం ఉడుకుతోంది. ఇంకా ఆమ్లెట్ వేసుకోవాలి. చాలా పనులున్నాయి. మరెలా? డివైడర్ ఫ్రైయింగ్ పాన్స్ ఉంటే మీ సమయాన్నే కాదు... గ్యాస్‌ని కూడా ఆదా చేసుకోవచ్చు. రెండు లేదా మూడు భాగాలుగా విడదీసి ఉండే ఈ పాన్స్‌లో ఒకే సారి ఎక్కువ వంటలు చేసుకోవచ్చు. ఎక్కువ పాత్రలని తోమాల్సిన అవసరం కూడా ఉండదు. నీరూ ఆదా అవుతుంది.

పాఠక వంట

సూపీ నూడుల్స్!

కావాల్సినవి: నూడుల్స్- కప్పు, క్యాబేజీ తురుము- అరకప్పు, క్యారెట్- ఒకటి, ఉల్లిపాయ- ఒకటి, క్యాప్సికమ్- ఒకటి, పచ్చి బఠాణీలు- రెండు చెంచాలు, నీళ్లు- టీటరు, సన్నగా తరిగిన వెల్లుల్లి పలుకులు- చెంచా, ఉప్పు- చెంచా, మిరియాలపొడి- చెంచా, మొక్కజొన్నపిండి- చెంచా, తరిగిన ఉల్లిపాయ- చెంచా



తయారీ: పచ్చి బఠాణీలు, ఉల్లిపాయ తప్పించి మిగతా కాయగూరలు, వెల్లుల్లి పలుకులని కుక్కర్‌లో రెండు విజిల్స్ వచ్చేంతవరకూ ఉడికించుకోవాలి. కుక్కర్ మూత తీసి కాయగూరముక్కలని వడకట్టి పక్కన పెట్టుకోవాలి. కాయగూరలు ఉడికించిన నీటిలోనే పచ్చి బఠాణీలు, నూడుల్స్, ఉప్పు, మిరియాలపొడి వేసుకుని ఉడికించుకోవాలి. కొద్దిగా నీళ్లు తీసుకుని అందులో మొక్కజొన్నపిండి వేసి కలిపి ఉడుకుతున్న నూడుల్స్‌లో వేసుకోవాలి. కొద్దిగా చిక్కగా మారగానే కాయగూరముక్కలు, ఉల్లిపాయ వేసుకుంటే సూపీ నూడుల్స్ సిద్ధం.

- పద్మావతి,
హైదరాబాద్

ఈనాడు పెళ్లిపందిరి.నెట్
శుభమస్తు కళ్యాణప్రాప్తిరస్తు
మీకు నచ్చే పెళ్లి సంబంధాల కోసం ఉచితంగా రిజిస్టర్ చేసుకోండి...
www.eenadupellipandiri.net
గమనిక : రిజిస్ట్రేషన్ కోసం ID Proof తప్పనిసరి.
040-49051234, 8008928686, 8008938686

ఈనాడు పెళ్లిపందిరి

అనువైన సంబంధాల ఎంపికలో మీ ఆత్మీయ బంధువు

TG

వివాహ శుభ సమయాల్లో కళ్యాణ మండపాలు పెళ్లి కాయక ఈనాడు లో ప్రకటన
వివరాలకు మీ దగ్గరలోని "ఈనాడు" కార్యాలయాన్ని సంప్రదించండి

వధువు కావలెను

Kapu 27, 5'9", MBBS, MB(Robotics) 40Cr ★ 28, 6' BE (BITS) MB, MNC 38L PA 50 Cr ★ 28, 5'8", BE (IIT), ME (IIT) MNC 20L PA ★ 29, 6' BE, MBA, MNC 24L PA ★ 9989019946 (A)

మాల 26 B.Tech ఫైనల్ కెమికల్ ఇంజనీర్ జాబ్ వరుడికి USA/ Canada ఇంటింపా వరువు కావలెను. SMS 6309071289 (A)

క్షత్రియ రాజులు Govt జాబ్/ సొంత ఇల్లు/ 44Y/ రెండో పెళ్ళి వరుడికి సాంప్రదాయం బట్టిన వరువు కావలెను. ☎ 63026 38569 (B).

కమ్మ 33 Y/ఆ 5'10" MCA టీజీం 1,40,000/- PM, Sr.SWE, Hyd సొంత ఇల్లు, పెళ్ళిపెట్టే వరుడికి తగిన వధువు కావలెను. Direct 8121232121, 7013990923 (A).

మాల:- B.Tech (IT), MBA (IIM)/ 5'11"/ 27Y/ V.Fair/ 10Cr/ నెలకు 2 లక్షల జీతంతో జాబ్ చేస్తున్న వరుడు కొరకు (అర్జెంట్)గా సంబంధం ☎ 81065 01199 ★ 92484 94810 (B).

Kamma/ M.Tech, NIT/ 26/ HPCL/ B.LPA/ 5 Cr ★ Group -V 5'9"/ 30 ★ B.Tech/ 6/ 28/ CAG/ 10 Cr ★ M.Tech, NIT/ 6/ 26/ AEE, Govt., 66,000/- తుమ్మల నుజాత. ☎ 81217 95788 (B).

Kamma/ DM, Nuero/ 5'8"/ 29/ 5 Cr ★ M.Ch/ GNCO/ 5'8"/ 30/ 20 Cr ★ M.Ch, Nuero/ 6'/ 30/ 100 Cr ★ MD, Gen/ 6'/ 26/ 30 Cr ★ MS Gen/ 27/ 60 Cr తుమ్మల నుజాత ☎ 99632 32768 (B).

Kamma/ B.Tech, IIT, MBA/ 5'10"/ 29/ 225L/ 5 Cr ★ BEMS/ 5'9"/ 29/ 300L/ 20Cr ★ B.Tech, IIT, MS/ 6'/ 27/ 140L/ 10Cr తుమ్మల నుజాత ☎ 99482 17771 (B).

Kamma/ CA, MBA, ISB/ 6'/ 29/ 50LPA/ 5Cr ★ B.Tech IIT/ 5'10"/ 28/ 18 LPA/ 15 Cr ★ B.Tech, MBA/ 5'9"/ 28/ 32 LPA/ 20Cr తుమ్మల నుజాత ☎ 81217 95788, 0866-2438222 (B).

మంచి రోమన్ గల అందమైన వధువుకి ఏ బారత బయట లేదా అందమైన యువతి ప్రైవేటు కాని / పబ్లిక్ కాని 30 నుండి 40 వరకు లోపు కావలెను. వరుడు పట్టిన లేదు. 90104 66787(J)

MBBS డాక్టర్ స్వంతం క్లినిక్ సొంతం బిసి 5'8" 67 సంబంధ వధువు కావాలి. కులం, మతం, జాతి, చదువు ప్రసక్తి లేదు. నో బ్రోకర్లు ☎ 8247801549 (A).

నాయుడు (క్షత్రియుడు) 5'11" 27Y కంప్యూటర్ ఇంజనీర్ అమెరికాలో అందమైన వరుడికి ఆళ్ళయినా, అందమైన వధువు B.Tech, డిగ్రీ చదివిన వధువు కావలెను. అమెరికాలో జీవించున్న బర్త్‌డేట్ కలుపుకున్న వారికి ప్రాధాన్యత ☎ 8330944112 (A).

Reddy/ B.Tte/ MS/ Business/ 28/ 5'11"/ 400 Cr ★ B.Tte/ 29/ 6'/ 300 Cr ★ 30/ 5'11"/ 200 Cr. Cont: K.C.Reddy - B.Hills - Hyd- Mar-Bureau. Ph: 9849821309 (A)

Reddy/ MBBS/ PG/ Doc ★ 29/6'/ 150 Cr ★ 30/ 5'11"/ 150 Cr ★ 30/ 6'/ 75 Cr ★ 31/ 5'11"/ 80 Cr ★ Cont. K.C.Reddy - Mar-Bureau-B.Hills-Hyd. Ph: 9347807015/ 9849821309 (A)

Reddy/ B.Tte/ MS/ HI/ USA/ 30/ 5'9"/ 50 Cr ★ 31/5'11" 80 Cr ★ 29/5'11" 100 Cr ★ 26/6'30 Cr ★ 34/ 5'10" 60 Cr. Cont: K.C.Reddy-Mar-Bureau - Hyd. Ph: 9849821309/ 9347807015 (A)

Sunni/ Muslim 37, 5'8", Andhra Working in Hyd, 80L PM, Looking for Suitable Bride. Send Biodata & Photo vaimah.sunnah@hotmail.com (A)

నాయి: M.Tech/ Govt. Asst. ఎన్జిఓ ఇంజనీర్/ R&B/ 60,000/- P.M. 5'10" ఎత్తు, 28 సంలల అందమైన వరుడికి వధువు కావలెను. ☎ 9908222406

పెళ్ళిపందిరి ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

ముదిరాజ్: కట్టుపట్టికలేదు. B.Tech/ C.Govt. Asst. మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్/ 50,000/- PM 5'10" ఎత్తు 29 సంలల అందమైన వరుడికి వధువు కావలెను. ☎ 6309319756

SC మాల వధువు 34/B టెక్/ MBA (IIM)/ Govt.Job/1 లక్ష PM, 32/M టెక్/ A.E./1 లక్ష PM, 33/B టెక్/ MS/ 50L PA వరుడికి వధువు కావాలి. 8978410681 (A)

యాదవ 27 6' M.Tech బిట్స్‌పిలానీ 12 L.p.a., 28 MS USA, 29 B.Tech బ్యాంక్ మేనేజర్, 30 5'8" MDS Dr. Hyd. తీర్థప్రస్థ ☎ 98493 06274 (I)

గంపన్నత, (కిష్ణ), కట్టుపట్టికలేదు. 27/5'10" B.Tech/ SWE/ Infosys 80,000/-PM అందమైన వరోపాధికి వధువుకి తగిన వధువు కావలెను. ☎ 9246964555 (A)

SD మాల కట్టుపట్టికలేదు. 29/10" B.Tech (Bital M.Tech Group -B ఆఫీసర్ C.Govt. 75 వేల P/M వరోపాధికి వధువుకి అందమైన వధువు కావలెను. ☎ 7207041141 (A)

SD మాదిగ కట్టుపట్టికలేదు. 29/ 5'10" B.Tech (IIT) M.Tech Sr. Engr, BHEL 80 వేల P/M వరోపాధికి వధువుకి అందమైన వధువు కావలెను. ☎ 9949005247 (A)

నాయుబ్రాహ్మణ అబ్బాయి B.Tech, C.Govt. SBI బ్యాంక్, Asst. మేనేజర్/ 60,000/- PM, 5'10" ఎత్తు, 28 సంలల అందమైన వధువుకి వధువు కావలెను. ☎ 7288966723 (A)

బ్రాహ్మణ 6K నియోగి 28 పెళ్ళి MS/ ఇన్‌ఫోసిస్/ 7L/ PA/ 30Y 5'5" లోపాలను పూర్తయాక్ష 18 పాయం Hydలో స్థిరపడిన కుటుంబం సంప్రదిం ☎ 9441780727 (A)

బిష్ణ/ B.Tech/ C.Govt. టెక్నికల్ ఇంజనీర్ (ECIL)/ 68,000/- PM/ 5'10" ఎత్తు/ 28 సంలల వరుడికి తగిన వధువు కావలెను. ☎ 7288048678 (A)

SD మాదిగ/ M.Tech (EEE)/ Govt A.E (ట్రాన్స్‌కో)/ 12 Lakhs P.A/ 5'8" ఎత్తు/ 28 సంలల వరుడికి తగిన వధువు కావలెను. ☎ 9908209244 (A)

నాయి మాదిగ/ B.Tech/ Govt. బ్యాంక్ Asst. మేనేజర్ (సింధికేట్ బ్యాంక్)/ 65000/- PM/ 5'8" ఎత్తు/ 28 సంలల వరుడికి తగిన వధువు కావలెను. ☎ 9703978131 (A)

మంచి రోమన్ గల అందమైన వధువుకి ఏ బారత బయట లేదా అందమైన యువతి ప్రైవేటు కాని / పబ్లిక్ కాని 30 నుండి 40 వరకు లోపు కావలెను. వరుడు పట్టిన లేదు. 90104 66787(J)

MBBS డాక్టర్ స్వంతం క్లినిక్ సొంతం బిసి 5'8" 67 సంలల వధువు కావాలి. కులం, మతం, జాతి, చదువు ప్రసక్తి లేదు. నో బ్రోకర్లు ☎ 8247801549 (A).

నాయుడు (క్షత్రియుడు) 5'11" 27Y కంప్యూటర్ ఇంజనీర్ అమెరికాలో అందమైన వరుడికి ఆళ్ళయినా, అందమైన వధువు B.Tech, డిగ్రీ చదివిన వధువు కావలెను. అమెరికాలో జీవించున్న బర్త్‌డేట్ కలుపుకున్న వారికి ప్రాధాన్యత ☎ 8330944112 (A).

Reddy/ B.Tte/ MS/ Business/ 28/ 5'11"/ 400 Cr ★ B.Tte/ 29/ 6'/ 300 Cr ★ 30/ 5'11"/ 200 Cr. Cont: K.C.Reddy - B.Hills - Hyd- Mar-Bureau. Ph: 9849821309 (A)

Reddy/ MBBS/ PG/ Doc ★ 29/6'/ 150 Cr ★ 30/ 5'11"/ 150 Cr ★ 30/ 6'/ 75 Cr ★ 31/ 5'11"/ 80 Cr ★ Cont. K.C.Reddy - Mar-Bureau-B.Hills-Hyd. Ph: 9347807015/ 9849821309 (A)

Reddy/ B.Tte/ MS/ HI/ USA/ 30/ 5'9"/ 50 Cr ★ 31/5'11" 80 Cr ★ 29/5'11" 100 Cr ★ 26/6'30 Cr ★ 34/ 5'10" 60 Cr. Cont: K.C.Reddy-Mar-Bureau - Hyd. Ph: 9849821309/ 9347807015 (A)

Sunni/ Muslim 37, 5'8", Andhra Working in Hyd, 80L PM, Looking for Suitable Bride. Send Biodata & Photo vaimah.sunnah@hotmail.com (A)

నాయి: M.Tech/ Govt. Asst. ఎన్జిఓ ఇంజనీర్/ R&B/ 60,000/- P.M. 5'10" ఎత్తు, 28 సంలల అందమైన వరుడికి వధువు కావలెను. ☎ 9908222406

మనసు గెలవడానికి చూడాలి!

సంసార రథానికి భార్యాభర్తలు రెండు చక్రాలు. రెండు చక్రాలూ సమానంగా సమన్వయంగా నడిస్తేనే సంసార రథం సజావుగా నడుస్తుంది. ఇది ఎప్పటినుంచో మన పెద్దలు చెబుతున్న మాట. చక్రాలలో ఒక చక్రం తనను తాను ఎక్కువ అనుకుంటూ రెండో చక్రాన్ని తొక్కుతూ పోతానంటే రథం బోల్తా కొట్టక తప్పదు. భార్యే భర్తే అరిషడ్వర్గం ప్రదర్శించి బాగస్వామిని ఇబ్బంది పెడితే సంసారమూ దెబ్బతిని పోతుంది. ఈ ఎరుక నేటి ఆధునిక కాలంలోనూ కరువవుతుండడం బాధాకరం.

ప్రపంచ వ్యాప్తంగా నూటికి ముప్పై అయిదు మంది మహిళలు గృహహింసకు లోనవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజాగా వెల్లడించింది. దీన్నుబట్టి సంసార రథచక్రాలలో ఒకదాని పరిస్థితి దయనీయంగా ఉందో అర్థమవుతుంది. నవదంపతులు ఈ సత్యాన్ని గుర్తించి తమ జీవితభాగస్వామి ప్రాధాన్యాన్ని అర్థంచేసుకోకపోతే సంసారాలు దారుణంగా దెబ్బతింటాయి. కుటుంబాన్ని రీలిచిత్రపల్చిన స్త్రీ, గృహహింసకు కారణంగా మానసికంగా, భౌతికంగా నలిగిపోతే ఆ ఇల్లు నరక సదృశమవుతుందన దలంటే సంసారం ఏముంది?

ఆమెతోనే ప్రపంచం..

వివాహం జరిగింది ముదలు ఇల్లు, పిల్లలు, భార్యతలూ, బంధువులూ అంటూ నిత్యం శ్రమించే భాగస్వామిని గుర్తించకపోగా, 'ఆఫీసులో కష్టపడి వచ్చింది నేను.. ఇంట్లో చేసే పనే ముంటుంది' అన్నట్లు చులకనగా చూసే భర్తలు తమ ధోరణి మార్చుకోవాలి. నా మాటే శాసనం అంటూ పెత్తనం చెలాయించే పద్ధతులకు స్వస్తి పలకాలి. లేకుంటే వీటి ప్రభావం చిన్నలపై పడుతుంది. తర్వాత పర్యవసానాలు మరింత దిగజారిపోతాయి. కుటుంబం గొరవం రోడ్డున పడే పరిస్థితులూ దాపురిస్తాయి. ఇది తెలిసిన దాలామంది భర్తలు - భార్య కష్టాన్ని గుర్తించి చేదోడువాదోడుగా నడుచుకుంటున్నారు.

అంత చదువు చదివి..

మృదంగాన్ని, భార్యను ఆడపాదడపా వాయిస్తుంటే తప్పు సరిగా మాటవినని పూర్వకాలంలో ఓ శతకకారుడు చెప్పాడు. ఇదొక గొప్ప సంప్రదాయమనుకొందరు అనుకోవడం దురదృష్టం. సరే ఆయనేదో వందల ఏళ్ల క్రితం ఆమాట చెబితే నేటి ఆధునిక వాదులు సైతం ప్రేమగా ఉంటే క్రమశిక్షణ అలవడదని, భార్యను కొట్టడం తప్పనిసరి అని అనుకోవడం వారి అనాగరిక తకు తార్కాణం. జీవితభాగస్వామిని చేదించలుకు గురి చేస్తున్నవారిలో కొందరు ఉన్నత చదువులు చదివిన వారే కావడం ఆశ్చర్యాన్నికి గురిచేస్తుంది. ఉన్నత పద వులో గిరాజిట్టేవారు కూడా ఇలాంటి అమానుషాలకు ఒడిగట్టడం హైన్యం అన్పిస్తుంది. 'ఎంత చదువు చదివి ఎన్ని మెన్నునగిరి హీనమవనగుణులు మానసేలేద' అన్న వేమన మాట వీరికి అక్షరాలా వర్తిస్తుంది. గొప్ప గొప్ప చదువులు చదివి విజ్ఞానాన్ని అర్థించినా లాభం ఎంటి? 'కలకంఠి కంట కన్నీరొలికిన ఆ ఇంట సిరి ఉండదా ఇలుడు' అన్న ఆలోచన అవసరం. చదువుతో వచ్చే సంస్కారం భార్యను హింసించమని ఎళ్లడా చెప్పలేదు. బాగస్వామిని మనసుతో గెలవాలికానీ, భయంతో కాదు. భార్యంతో బాసిన కాదు వంశాభివృద్ధికి కారకు రాలు.. కుటుంబ నౌకకు చుక్కాని అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. తనకూ ఓ మనసుంటుందని, ఆమెకూ కొన్ని అభిప్రాయాలూ ఆలోచనలూ ఉంటాయనే నిజాన్ని నవదంపతులు గ్రహించాలి. అప్పుడే ఆ సంసారం సిరిగలదాయం పచ్చతోరణంలా జాగిస్తుతుంది.

గృహహింసకు కారణంగా రకరకాల తలనొప్పులు, నడుం నొప్పులు, పొత్తికడుపులో నొప్పులు, జీర్ణక్రియ సమస్యలు ఆమెలో తలెత్తవచ్చు. ఇంకా కుంగుబాటు, ఒత్తిడి, నిద్రలేమి సమస్యలు, సరిగా ఆహారం తీసుకోలేకపోవడం వంటివెన్నో బాగస్వామిని బాధించే ప్రమాదం ఉంది. అంతేకాదు.. ఒకరకమైన అప్రధ్రత్త బావానికి గురై ఆత్మహత్యాయత్నాలూ దారితీయ వచ్చు. కనుక నవదంపతులు ఇలాంటి పరిస్థితులను తమ కుటుంబానికి దాపురించకుండా ముందున్న జాగ్రత్తలు తీసుకోవడం మంచిది.

దర్శేచ.. ఆర్థేచ.. కామేచ.. మోక్షేచ.. నాతిచరామి అని అగ్నిసాక్షిగా ప్రమాణం చేసిన క్షణం నుంచి భర్త ఆమె ప్రపంచం. ఆత్మింటివారిని తనవాళ్లనిని మనస్సూర్యి లగించలేనిది భర్తే. కలిసి జీవించే కలతలలో కాదు కలిమితోనే బరోసా ఇవ్వాల్సింది కూడా అతనే. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా నిన్ను మా ఇంటి మహాలక్ష్మిగా చూసుకుంటామని మెట్టింటివారు కూడా ప్రేమదారలతో ఆమెను తమలో కలుపుకోవాలి.

- శాంతి జలసూత్రం

ఈ కథనాలపై మీ అభిప్రాయాలు, సూచనలు **pelli@eenadu.net** కు మెయిల్ చేయండి.

వరుడు కావలెను

Kapu 25, 5'4", MBBS, MD 20Cr ★ 24, 5'4", MS, MBA 20Cr ★ 26, 5'3", B.S US Citizen 20Cr ★ 26, 5'6", BE (IIT) MNC 24L PA ★ 28, 5'4", BE, MNC 25Cr ★ 9998019945 (A)

మాల:- MBBS, MS (Gynic)/ 6'2"/ 28/V.Fair/ 5Cr/ MBBS, MD (Pediatrics)/ 5'4"/ 28/ 10Cr పెడిట్రీషన్‌గా పనుచున కారక అర్జెంటుగా సంప్రదించండి ☎ 7659 0661 ★ 81065 01199 (B).

Kamma/ MD, Gen/ 5'5"/ 25/ 15 Cr ★ MS, Gen/ 5'7"/ 25/ 25 Cr ★ MS, Gynec/ 5'7"/ 25/ 15 Cr ★ MS, ENT/ 5'3"/ 25/ 2 Cr ★ తుమ్మల నుజాత ☎ 99632 32768 (B).

Kamma/ BEMS/ 5'5"/ 25/ 100L/ 10Cr ★ B.Tech, BITS, MS/ 5'7"/ 24/ 25 Cr ★ BEMS/ 5'3"/ 24/ 80L/ 25 Cr ★ BEMS/ 5'5"/ 25/ 100L/ 100Cr తుమ్మల నుజాత ☎ 81217 95786 (B).

Kamma/ B.Tech, MBA, IIM/ 5'7"/ 24/ 18LPA/ 20Cr ★ B.Tech/ 5'6"/ 24/ CAP - Gemini/ 15Cr ★ B.Tech/ 5'6"/ 22/ IBM/ 12Cr తుమ్మల నుజాత ☎ 99482 17771 (B).

Reddy/ B.Tte/ Most Beautiful/ 26/ 5'5"/ 70 Cr ★ 28/5'2"/ 50 Cr ★ 26/ 5'7"/ 50 Cr ★ 27/5'3 1/2"/ 40 Cr ★ Cont: K.C.Reddy - Mar - Bureau-Hyd- Ph: 9849821309/ 9347807015 (A)

Reddy/ MBBS/ PG/ 26/ 5'3"/ 50 Cr ★ 23/ 5'7"/ 40 Cr ★ 25/ 5'4"/ 10 Cr ★ 25/ 5'6"/ 30 Cr ★ 23/ 5'5"/ 30 Cr ★ Cont: K.C.Reddy - Mar - Bureau - B.Hills Hyd. Ph: 9849821309/ 9347807015 (A)

Reddy/ B.Tte/ MS/ HI/ USA ★ 28/ 5'3"/ 15 Cr ★ 29/5'10"/ 10 Cr ★ 27/ 5'7"/ 15 Cr ★ 29/ 5'4"/ 30 Cr ★ 26/ 5'4"/ 25 Cr ★ Cont. K.C.Reddy - Mar-Bureau Hyd. Ph: 9849821309/ 9347807015 (A)

నాయుబ్రాహ్మణ డాక్టరు, 31ఏళ్ళ, 30, 5'2" PG (గైనకాలజీ) ఫైనల్ yr వరుడుకు డాక్టరు వరుడు కావలెను. Hyd. 9701526472/ 9160982472 (A)

నేత్రిరి: 40 ఇల్లు ఉన్న B.Tech/ C.Govt P.O/ కెనరాబ్యాంక్/ 40,000/- PM, 5'4" ఎత్తు 25 సంలల అందమైన వరుడుకు వధువు కావలెను. ☎ 9618006271

యాదవ: B.Tech/ C.Govt Jr. ఇంజనీర్/ DRDO/ 60,000/- PM, 6'5" ఎత్తు, 24 సంలల అందమైన వరుడుకు వరుడు కావలెను. ☎ 8008939661

హిందూమాల: M.Tech/ Govt. Asst. ఇంజనీర్/ జపరేమేన్ Dept/ 50,000/- PM, 5'5" ఎత్తు, 25 సంలల అందమైన వరుడుకు వరుడు కావలెను. ☎ 9966760501

హిందుమాదిగ: B.Tech/ Govt. Asst. ఇంజనీర్/ జపరేమేన్/ 60,000/- PM, 5'4" ఎత్తు, 25 సంలల అందమైన వరుడుకు వరుడు కావలెను. ☎ 9618007823

బిసి పట్టిపుచి లేదు 40Y/ తుల్జ బ్రాహ్మణ/ జాబ్ లేదు/ 5'4", సైజర్/ 3rd మ్యాక్ /MA/Govt. లేదర్ /70K PM (సొంత ఇల్లు) పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. (ఇష్టపడు OK) 7893741393 (A)

బిసిపట్టిపుచి లేదు 25Y/5'5" తుల్జ రెడ్డి/ జాబ్ లేదు/ M.A.,B.Ed/ Govt స్కూల్ టీచర్/ 65K (PM) సొంత ఇల్లు వధువుకి వరుడు కావలెను. ☎ 9246333320 (A)

నెంబోట్లోళ్ళు, కులపట్టిపుచిలేదు ఆస్తిపాస్తులేదు. 51/5'4"/ ఫైర్ రాలా రాలా అందమైన వధువుకు వరుడు కావలెను. వాట్సప్ నంబర్. 9949599523 (A)

రజక 24/5'5" B.Tech, SWE, IBM, 35,000/-Pm V.Fair అందమైన వరోపాధికి వధువుకి తగిన వరుడు కావలెను. ☎ 9573450303 (A)

బ్రాహ్మణ 22 సంలల 5'4", 10th, 28సంలల 5'5" Inter గల అందమైన జాబ్, పురోహితం ఆ ఫిజిసిస్ గల వరుడు కావలెను. శాఖలేదు లేదు సంలల 9703254044 (A)

పద్మశాలి 24/5'5" B.Tech/ SWE/ Infosys 40,000/- PM V. Fair అందమైన వరోపాధికి వధువుకు తగిన వరుడు కావలెను. ☎ 9246191907 (A)

పద్మశాలి, లేదో మ్యారేజ్ 29/ 5'4"/ ఇ.సి.ఇ బ్రాహ్మణ్ 15 లక్షల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కులపట్టిపుచిలేని వరుడు కావలెను. ☎ 9121540854 (A)

చెలమ 24/ 5'5" B.Tech/ SWE/ Wipro 35,000/- PM V.Fair అందమైన వరోపాధికి వధువుకి తగిన వరుడు కావలెను. ☎ 9246555529 (A)

కులపట్టిపుచిలేదు, క్రైస్తవ 49 5'3" ఓన్లీ సోల్ హాస్పిటల్ క్లినిక్ కుపన్ కి రోజో నర్సర్ ఓన్లీ కోరికోలు కుపన్ కి ఇల్లు ఉన్నవారు ఇంటర్ వరుడుకు వధువుకు వరుడు కావలెను. 9010181127 (A)

విశ్వబ్రాహ్మణ 24/5'5" B.Tech/ SWE/ Accenture 40,000/- PM V.Fair అందమైన వరోపాధికి వధువుకు తగిన వరుడు కావలెను. ☎ 9246151501 (A)

డాక్టర్ PG 2nd మ్యాకో, 34, 5'5", అందమైన వధువుకి కావు/ గౌడ్ (Caste No Bar) S/W, వరోపాధికి వరుడు కావలెను. సంప్ర: 9347033171 (A)

కమ్మ 41 సంల 5'6 సైజర్ గుడ్‌బుకీపర్ (ఫిజి) ఎలాంటి బారదలుంటేనే వధువుకు వరుడు కావలెను. యేమరుగు కోటీశ్వరురావు. ☎ 99491 78816, 77319 71097 (I)

కాపు 28Y B.Tech, 20 కోట్ల స్థిరాస్తి కలిగి సెటిల్డ్ లేని అందమైన వధువుకు వరుడు కావలెను. (ఇష్ట కుల పట్టిపుచి లేదు) Send Photos Whats app: 72072 14721 (N)

రెడ్డి, విడో 30 Yrs, B.Tech 25 కోట్ల ప్రాపర్టీ కలిగి పిల్లలు లేని ఎంబిసి వధువుకు వరుడు కావలెను. (ఇష్టపడు పట్టిపుచి లేదు) Send Photos Whatsapp:81210 16556 (N)

కాపు, కులపట్టిపుచిలేదు (2nd మ్యారేజ్) 25/5'5"/ B.Tech/ SWE/ TCS/ 40,000/- pm V. Fair అందమైన వరోపాధికి వధువుకు తగిన వరుడు కావలెను. ☎ 9246333320 (A)

నెంబోట్లోళ్ళు, కులపట్టిపుచిలేదు ఆస్తిపాస్తులేదు. 51/54"/ ఫైర్ రాలా రాలా అందమైన వధువుకు వరుడు కావలెను. వాట్సప్ నంబర్. 9949599523 (A)

రజక 24/5'5" B.Tech, SWE, IBM, 35,000/-Pm V.Fair అందమైన వరోపాధికి వధువుకు తగిన వరుడు కావలెను. ☎ 9573450303 (A)

బ్రాహ్మణ 22 సంలల 5'4", 10th, 28సంలల 5'5" Inter గల అందమైన జాబ్, పురోహితం ఆ ఫిజిసిస్ గల వరుడు కావలెను. శాఖలేదు లేదు సంలల 9703254044 (A)

పద్మశాలి 24/5'5" B.Tech/ SWE/ Infosys 40,000/- PM V. Fair అందమైన వరోపాధికి వధువుకు తగిన వరుడు కావలెను. ☎ 9246191907 (A)

రెడ్డి, లేదో మ్యారేజ్ 29/ 5'4"/ ఇ.సి.ఇ బ్రాహ్మణ్ 15 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కులపట్టిపుచిలేని వరుడు కావలెను. ☎ 9121540854 (A)

కులపట్టిపుచిలేదు, వెనిలి, 26Y, 5'4", డిగ్రీ, ఫైనల్, 2 సొంత రెస్టారెంట్లు, 20 కోట్ల ఆస్తి గల అందమైన వధువుకు తగిన 1, 2 వరుడు కావలెను. ☎: 8367388142 (A)

Kamma ★ 27, 5'4", V.Fair, MBA, 30L PA, 60 Cr. ★ 26, 5'4", V.Fair, BE, MBA, Business, Hyd, 50 Cr ★ 23, 5'7", V.Fair, BE, 60L, 5 Cr. ★ Ph: 8143563383. (A)

క్షత్రియ రాజులు (కళ్ళరువంశం)/ 51Y/ 5'4"/ ఎబిసి/ సెటిల్‌డ్‌బిజినెస్/ రిజర్వ్ సెటిల్డ్ ఎమిరేట్/ మంచి కుటుంబానికి చెందిన వధువుకి వరుడు కావలెను. ☎: 7997216075. (C)

బ్రాహ్మణ/ 6000 నియోగుల/ 45Y/ 5'3"/ ఎబిసి/ గవర్నమెంట్ పెన్షనర్స్/ సొ రిజర్వ్/ సొంత ఇల్లు/ ఆర్గనైజర్ లాబ్స్/ ఉన్న వధువుకి వరుడు కావలెను. ☎: 7997216075. (C)

★ ★ ★

మాదిగ, క్రిస్టి 28Y, 5'.8", I వధువుకి; కట్టు బ్రహ్మ లేని I-Hub క్రిస్టియన్ వరుడు కావ కావ, 34Y లోపు, 5'.8" పై పైజీ, గౌర, స్థైర్య జాబ్ గల వారు మాత్రమే. సేం క్యాస్ట్ (or) BCలైన్ సంప్ర: పైజీ, ☎ 8985019454 (N).

అర్చకుడైన అందమైన అమ్మాయి 28కేసింగ్ 23Y/ 5'4"/ B.EdW/ Infosys/ 35 వేలు P.M మంచి కుటుంబానికి చెందిన జాబ్/ బిజినెస్ వరుడు కావలెను. ☎ 7993843731

★ ★ ★

వివాహ వేదిక

Free Registration (Online/ Whatsapp/ Phone Call) 50,000 సంలలాలు బలిగిన ఎక్లిక సంప్ర 97016 59125 www.jeelakarrabellam.com

20 సంలలు ఆనుబడం కల్గిన బ్రాహ్మణ వివాహ వేదిక శ్రీ సత్యసాయి మాతృవేదిక 9849414069/ 040- 66317515 satyasaiavivahavedika.com (A)

P.Supriyareddy, Rich Reddy Boys & Girls, India & Abroad Matches, All Emp/ Govt/ Pvt/ SWE/ Doc's/ Business/ Divorces from all Rgions. Contact: Srinagar Colony, Hyd. Ph: 040-23544820, 23545762. Email: palletisupriyareddy@gmail.com (A)

kapunadupellipandiri.com కాపులకు మాత్రమే 15 సంల ఆనుబడం రిచ్ కాపు బాచ్‌లు & గల్లుకు India & Abroad Matches ☎ 9390557593 (A).

Reddys Marriage Bureau Provides Matches for Boys & Girls For Communities Like Reddys Brahmins Gouda Balija Kammas Mohini- 9819617839 reddysmariagebureau2019@gmail.com Globe Estate C-9, 303, 3rd Floor MIDC Phase-I, Dombivli (E) (A)

వేమన యాదవ/ కట్టు వివాహసంబంధాల్లో గోకుల్ మ్యారేజెస్ వధువులాయాదవుల్ www.gokulmarriage.com Hyd: 9440831748 Gunt: 9440759945, VSP- 9441735157 (A)

What's App Your Photo & Biodata to 9347262769 we will send the suitable matches. www.pellisandadi.com (A)

బిసి పట్టిపుచిలేదు వారికి అన్ని కులాల /1వ / 2 వ/ లేదో / ప్రైవేట్/ పబ్లిక్/ పిల్లలుకి/ పెద్దవారికి/ Age: 22-70 నుండి స్త్రీలు, పురుషులకు పర్ఫెక్ట్ లాస్ట్ టీమ్. ☎: 7893689763 (A)

మాల, మాదిగ, IAS, IPS, IRTS, MBBS, MD, MS, USA, Govt. Jobs, SWE, 78930 13265 (N).

విశ్వబ్రాహ్మణ పరిచయవేదిక, కుసుమమాధవనాథ్ కళ్యాణ మండపం, జిన్నారమ్ సెంటర్, గుంటూరు. తేది 28-07-2019 (ఆదివారం). ☎ 89784 91703 (I)

Mala (SC) Free మాలమహానాడు ఆధ్వర్యంలో వివాహ సంబంధాల సెటిల్‌మెంట్ కొరకు సంప్రదిం 90109 22444/ 75694 60054.

గమనిక

పెళ్ళిపందిరి ప్రకటనలకు ప్రతి స్పందనచేయుముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కొయిచోలతో మరియు మీరు చేసుకునే అర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాల కొరకు రుజువు దిపాజిట్ చేయడం(ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) తగిన వాస్తవతకు సంబంధించిన ముందు అర్గోగపరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డాక్టర్/ డాక్టర్/ 6000 ప్రొఫెక్ట్ అన్ని కులాల MBBS, MD, MS, DM, MCH, BDS, MDS, డిప్లొమాలు 1వ, 2వ, ఇంటర్ & సీనేల సంబంధాల పెళ్లిగా కుదుర్చబడును. మా బ్రాంచెస్. బైజాగ్, హైదరాబాద్ ☎ 9999830619 (A)

బ్రాహ్మణ వధువు వరుల సంబంధాలకై సంప్ర: For Quick Marriage ★ Suresh ☎ 7702262508/ Blue Trend Matrimonial (P) Ltd. (A)

క్రిస్టియన్ వధువు వరుల సంబంధాలకై సంప్ర: For Quick Marriage ★ Shyam ☎ 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd (A)

బ్రాహ్మణ వధువు, వరుల సంబంధాలకై సంప్రదించండి.. S.N.శర్మ, Hyd. ☎ 9248600342, 8019207503. brahmininformation.matri@gmail.com (A)

బిసి Govt ఎంప్లాయీస్ ★ పెళ్లయ్యి కొడు అన్ని మతాల, భాషల 1వ, 2వ, లేదో/మళ్లీ పెళ్లి వివాహాలు & Govt ఎంప్లాయీస్ సంబంధాలు కొరకు సంప్రదిం పెళ్లిపై ☎ 778013525 (A)

1989 నుండి అలర్జీ ఇండియా/ అల్లాడో, 1వ, 2వ, లేదో మ్యారేజెస్ & ఇంటర్‌కాస్ట్ ఉత్తర/ దక్షిణ భారతీయుల, వేలుపుల చిట్టెపిల్ల విద్యార్థుల, హైదరాబాద్ ☎ 040-27619998/ 9396617778/ 9849027778 (A)

కాపు డాక్టర్, ఇంజినీర్, ఎంప్లాయీస్, బిజినెస్, USA, ఇండియా పెళ్ళి సంబంధాలకు సంప్రదిం P.వెంకయ్య, తాడేపల్లిగూడెం. W.G.Dt. 94407 79840, 91826 43397 (M)

అన్ని కులములు, మతములు వారికి 10 రోజులలో 2వ పెళ్ళి సంబంధములు చూడబడును. 8186852050, 77028720050 (A)

సెనైలీ కాపు: డాక్టర్, డాక్టర్ స్పెషాలిస్ట్ ఆఫర్స్ బిజినెస్ & ఆంధ్రకి A/P తెలంగాణ/ కర్ణాటక & వేళ, చదివే సంబంధాలు పార్టీగా కుదుర్చబడును. ☎ 9121010959 (A)

SC మాల, మాదిగ వధువులకు వివాహ వయసు మీరిన 28-7-195 మాల 2.నుండి పొం 6 గంల వరకు. స్థలం: సూర్యనగర్ పెళ్ళిపీట ఆర్గానైజేషన్, ఖమ్మం. ☎ 9391198332. (A)

కాపు మహిళ కాపు. బలిజ, వెలమ వధువులకు వివాహ వేదిక వేడుక. 28-07-1985 9.30 AM to 2

మళ్లీ రూ.15 కోట్లే

11వ ఏటా అదే పారితోషికం

దిల్లీ: ముకేశ్ అంబానీ తన వార్షిక వేతనాన్ని వరుసగా పద కొండో ఏడాదీ రూ.15 కోట్లకు పరిమితం చేసుకున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) వైర్షిక్ హోదాలో ముకేశ్ 2008-09 నుంచి జీతభత్యాలు, కమిషన్ అన్నీ కలిపి రూ.15 కోట్లు తీసుకుంటున్నారు. ఈ నిర్ణయం వల్ల దాదాపు ఏటా రూ.24 కోట్లకు పైగా ఆయన వదులుకుంటుండటం గమనార్హం. మరోవైపు మార్చి 31, 2019తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ముకేశ్ బందువులు నిఖిల్, హితాల్ మేస్వానీ సహా శాశ్వత డైరెక్టర్లందరి వేతనాలు గణనీయంగా పెరగడం విశేషం. 'మా వైర్షిక్, ఎండీ ముకేశ్ అంబానీ తన పారితోషికాన్ని మళ్లీ రూ.15 కోట్లకే పరిమితం చేసుకున్నారు. యాజమాన్య వేతన స్థాయిలు పరిమితంగా ఉండాలని చెప్పేందుకు తాను ఓ ఉదాహరణగా నిలవాలన్న ఆయన అభిమతానికి ఈ నిర్ణయమే నిదర్శనమని ఆర్ఐఎల్ తన వార్షిక నివేదికలో పేర్కొంది. ఆ నివేదిక ప్రకారం..

- ముకేశ్ అంబానీ 2018-19లో జీతం, భత్యాలు కింద రూ.4.45 కోట్లు తీసుకున్నారు. 2017-18లో జీతభత్యాలైన రూ.4.49 కోట్లతో పోలిస్తే ఇది కాస్త తక్కువ. కమిషన్ రూ.9.53 కోట్లలో ఎటువంటి మార్పు లేదు. ఇతర భత్యాలు మాత్రం రూ.27 లక్షల నుంచి రూ.31 లక్షలకు పెరిగింది. ఇవి పదవీ విరమణ ప్రయోజనాలు రూ.71 లక్షలుగానే ఉన్నాయి.
- సీతారమన్ వేతనాల పరిమితిపై చర్చ సందర్భంగా అక్టోబరు 2009న అంబానీ తన వేతనాన్ని స్వచ్ఛందంగా రూ.15 కోట్లకు పరిమితం చేసుకున్నారు. ఇతర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల వేతనాల పెరిగినప్పటికీ.. తాయన మాత్రం అప్పటి నుంచి రూ.15 కోట్లకే తన వార్షిక వేతనాన్ని పరిమితం చేసుకుంటూ వస్తున్నారు.
- 2018-19లో ముకేశ్ బందువులు నిఖిల్ ఆర్. మేస్వానీ, హితాల్ ఆర్ మేస్వానీల పారితోషికం ఒక్కొక్కరికి రూ.20.57 కోట్లకు పెరిగింది.
- ముఖ్య ఉన్నతాధికారులో ఒకరైన పి.ఎమ్.ఎస్.ప్రసాద్ వేతనం అంతకుముందు ఏడాదితో పోలిస్తే 2018-19లో రూ.8.99 కోట్ల నుంచి రూ.10.01 కోట్లకు పెరిగింది.
- రిఫైనరీ విభాగం అధినేత పవన్ కుమార్ కపిల్ వేతనం 2018-19లో రూ.4.17 కోట్లకు పెరిగింది.
- నీతా అంబానీ సహా రిలయన్స్ ఇండస్ట్రీస్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు సిట్టింగ్ ఫీజు కాకుండా ఒక్కొక్కరికి రూ.1.65 కోట్లు దాటిన కమిషన్ లభించింది.
- నీతా అంబానీ సిట్టింగ్ ఫీజు కింద రూ.7 లక్షలు స్వీకరించారు. 2017-18లో ఆమె తీసుకున్న రూ.6 లక్షలతో పోలిస్తే ఇది ఎక్కువ.

షిర్డీ ఆలయానికి భద్రతా పరికరాలు విరాళంగా ఇచ్చిన నీతా

షిర్డీ సాయిబాబా దేవాలయానికి భద్రతా పరికరాలను నీతా అంబానీ విరాళంగా ఇచ్చారు. వీటి విలువ రూ.1.17 కోట్లకు పైగానే ఉంటుంది. బ్యాగ్ స్కానర్లు, మెటల్ డిటెక్టర్లు, వాకీ టాకీ సెట్లూ లాంటి భద్రతా పరికరాలను నీతా విరాళంగా ఇచ్చారని షిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్కు చెందిన ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.

ఈనాడు బిజినెస్ వారాంతం

కోడిగుడ్లు

20న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

హైదరాబాద్	350	పరంగల్	353
చిల్లరగా (ఒక గుడ్డు)	4.10	విశాఖపట్నం	350
బెంగళూరు	395	చెన్నై	390
ఇన తేదీకి		చిత్తూరు	383
విజయవాడ/గోదావరి	340	నమక్కల్	380

ఆ ఎర్ర సంచీ వెనుక..

గుట్టువిప్పిన ఆర్థికమంత్రి

సారణంగా బడ్జెట్ అనగానే మనకు గుర్తుకొచ్చేది హల్వా కార్యక్రమం.. ఆ తర్వాత సూట్ కేసు పట్టుకుని పార్లమెంటు ముందు ఆర్థిక మంత్రి పోటీలు దిగడం. అయితే ఆ సూట్కేసు సంప్రదాయాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పక్కనపెట్టేశారు. ఎర్రటి పట్టు వస్త్రంలో దస్త్రాలను తీసుకొచ్చి వార్తల్లో నిలిచారు. అయితే అందులో చిన్న సందేశం ఉందని ఆమె అంటున్నారు. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా చెన్నైకి వచ్చిన ఆమె ఆ వస్త్రం వెనక కథను శనివారమిక్కడ జరిగిన ఇంటర్నేషనల్ బిజినెస్ కాన్క్లేవ్లో చెప్పారు. 'ఆ రోజున నేను లెదర్సూట్కేసు తీసుకురాకోవడం పెద్ద వార్తే అయింది. అయితే అందులో వార్త లేదు...ఒక సందేశం ఉంది. ఒక చిన్న సందేశం ఉంది. సూట్కేసు గురించి ఆలోచించినప్పుడు నా మనసులో ఇతర ఆలోచనలు వస్తాయి. మా ప్రభుత్వంలో సూట్కేసుల మార్పిడి సంప్రదాయం ఎప్పుడూ లేదు. అందుకే నేను సూట్కేసును తీసుకురాలేదు. మా ప్రభుత్వంలో సూట్కేసును తీసుకురావాల్సిన అవసరం ఉండదు. పారదర్శకతను బలోపేతం చేయడం కోసం మా ప్రభుత్వం టెండర్ వ్యవస్థను తీసుకొచ్చిందంటూ ఆ వస్త్రం వెనక కథను వివరించారు.

ఏడాదిన్నరకే మూసివేత

బిర్లా బ్యాంక్

దిల్లీ: ఆదిత్య బిర్లా ఐడియా పేమెంట్స్ బ్యాంక్(ఏబీఐపీబీఎల్) తన కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. 'అంచనాలకు అందని పరిణామాలు' నేపథ్యంలో ఇక ఈ ఆర్థిక నమూనా అసాధ్యమని తేలినట్లు వివరించింది.

కార్యకలాపాలు ప్రారంభించిన 17 నెలల తర్వాత బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. సంస్థ తన కార్యకలాపాలను స్వచ్ఛందంగా నిలిపివేస్తున్నట్లు మా అనుబంధ కంపెనీ ఆదిత్య బిర్లా ఐడియా పేమెంట్స్ బ్యాంక్(ఏబీఐపీబీఎల్)కు చెందిన బోర్డు డైరెక్టర్లు నిర్ణయించారు. వీటికి నియంత్రణ సంస్థల అనుమతుల లభించాల్సి ఉందని ఎక్స్ఛేంజీలకిచ్చిన సమాచారంలో వొడాఫోన్ ఐడియా తెలిపింది. ఆగస్టు 2015 ఆర్బీఐ 11 సంస్థలకు లైసెన్సులను జారీ చేయగా.. ఫిబ్రవరి 2018 ఆదిత్య బిర్లా ఐడియా పేమెంట్స్ బ్యాంక్ కార్యకలాపాలు మొదలుపెట్టిన విషయం తెలిసిందే.

దోమలపై సాంకేతిక యుద్ధం

ఈనాడు - హైదరాబాద్

దోమ.. చూడ్డానికి చిన్నదే అయినా.. అది సృష్టించే సమస్యలు మాత్రం అనంతం. చిన్న జబ్బుల నుంచి ప్రాణాంతక వ్యాధుల వరకూ దీనిద్వారానే వ్యాప్తి చెందుతాయి. నగరాల్లో స్వచ్ఛమైన చెరువులు కనుమరుగై.. దోమల వ్యాప్తి పెరిగిపోతోంది. ఇలాంటి వాటిపై సాంకేతిక యుద్ధం ప్రకటించింది అంకుర సంస్థ. దాని పేరే మారుత్ డ్రోన్స్ ముంబై, గుజరాత్ వెళ్కులపై రసాయనాలు వెదజల్లేలా డ్రోన్లను సృష్టించింది. దీంతోపాటు వ్యవసాయంలోనూ పంటలపై పురుగుల మందును పిచికారీ చేయడానికీ వీటిని అభివృద్ధి చేసింది.. డ్రోన్లతో మరిన్ని ప్రయోగాలు చేస్తామని చెబుతున్నారు.. సంస్థ వ్యవస్థాపకుడు ప్రేమ్ కుమార్ విస్తావత్. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే..

మేము ఉంటున్న ఇల్లు ఒక చెరువు పక్కనే ఉండేది.. అప్పుడు ఉన్న దోమలు, గుర్రపు డెబ్బతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఎలాగైనా ఈ దోమలను నివారించేందుకు మానవ అవసరం లేకుండా ఏదైనా చేయాలని అనుకుంటూ ఉండేవాడిని. ఆ తర్వాత నేను ఐఐఐటీరింగ్ కోసం ఐఐటీలో చేరాను. చదువు పూర్తయ్యాక కూడా ఏడైనా వ్యాపారంలోకి రావాలనే ఆలోచనతో ఉన్న నేను ఏడేళ్ల క్రితం ఒక సంస్థను ప్రారంభించాను. అది బాగా పనిచేస్తోంది. అయినప్పటికీ.. చిన్నప్పటి నుంచీ నాకున్న కోరిక ఈ కొత్త సంస్థ ప్రారంభించేందుకు కారణమయింది. పాత సంస్థను భాగస్వాములుగా ఉన్న మా మిత్రులు నిర్వహిస్తుండగా.. నేను ఈ కొత్త సంస్థకు శ్రీకారం చుట్టాను.

చెరువుల్లో దోమలు పెరిగిపోవడం వల్ల ఎన్ని ఇబ్బందులు వస్తున్నాయన్న సంగతి ప్రత్యేకంగా చెప్పుకుర్లేదు. ప్రభుత్వం కూడా వీటి నివారణకు ఎంతో డబ్బు ఖర్చు చేస్తోంది. అయినా ఫలితాలు అంతంత మాత్రమే.. మేము చేసే పనేమిటంటే.. ముందుగా ఒక చెరువును ఎంచుకొంటాం. అందులో కాలువ్లం ఎలా ఉంటే దోమల సాంద్రత, వాటి ద్వారా మలేరియా, చికన్ గున్యా, డెంగీలాంటి జబ్బులు రావడానికి ఎంత మేరకు అవకాశం ఉంది అనేది కృత్రిమ మేధ ద్వారా విశ్లేషిస్తాం. అధికంగా జబ్బులు వచ్చే ప్రాంతాలను గుర్తించి, అక్కడ డ్రోన్ల ద్వారా దోమల నివారణ రసాయనాలు వెదజల్లుతాం.

ఇప్పటికే హైదరాబాద్లోని పలు చెరువుల్లో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సహకారంతో ఈ ప్రయోగాలు చేపట్టాం.. మంచి ఫలితాలు సాధించాం. మూసీ నదిలోనూ మా ప్రయోగం సఫలం అయ్యింది. ఈ డ్రోన్లన్నీ కృత్రిమ మేధతోనే నడుస్తాయి.. వీటికి ఒకసారి ఎంత పరిధిలో ప్రయాణించాలన్నది మ్యాప్లో నిర్దేశిస్తే.. ఆ మేరకు ఇవి తిరుగుతాయి. ఒక డ్రోన్కు 10 లీటర్ల వరకూ దోమల నివారణ మందులను వెదజల్లే శక్తి ఉంటుంది.

అనుగుణంగా డ్రోన్లను పనిచేయిస్తుంది. కూలీలకు ఎంత ఖర్చు అవుతుందో అంత మొత్తమే మేము తీసుకుంటున్నాం. దీని ఖర్చు వీలైనంత తగ్గించాలనే ప్రయత్నాల్లో ఉన్నాం. ఈ రెండు డ్రోన్లతో పాటు.. ఆవసరమైనప్పుడు మందులు, రక్తనాలు లేవి అత్యవసరంగా చేరవేసేలా డ్రోన్లను అభివృద్ధి చేయాలనేది మా భవిష్యత్తు ప్రణాళిక.

పెట్టుబడి సొంతంగా..

మా దగ్గర ఉన్న డబ్బును పెట్టుబడిని పెట్టాం. మిత్రులు సాయికుమార్ చింతల, సూరజ్ పెద్దిరాజ్తో కలిసి టి-హబ్లో ఈ సంస్థను ఏర్పాటు చేశాం. ఇప్పుడు మా సంస్థలో మొత్తం ఏడుగురం ఉన్నాం. సామాజిక సమస్యపై కృషి చేస్తున్నాం కాబట్టే, కొన్ని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. ఐఐటీ హైదరాబాద్ నిధి ప్రయాస్ నుంచి గ్రాంటు లభించింది. టి-హబ్ ల్యాబ్ 32లోనూ ఎంపికయ్యాం. ఇటీవలే ఫేస్బుక్-ఇండియా ఇన్నోవేషన్ యాక్సిలేటర్ కింద ఎంపికయ్యాం. ఎమర్జింగ్ స్టార్టప్ కింద తెలంగాణ ప్రభుత్వం నుంచీ అవార్డు లభించింది. ఆదాయాల పరంగా ప్రభుత్వ సంస్థలతో ఒప్పందం ద్వారా, రైతులకు అందిస్తున్న సేవల ద్వారా ఆదాయం వస్తోంది.

విస్తరణపై ఇప్పుడిప్పుడే దృష్టి సారించాం. హైదరాబాద్లోని చెరువులన్నింటినీ మా డ్రోన్లకు ఉపయోగించి, శుద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. మా కార్యక్రమాన్ని చూసి వియత్నాం తదితర దేశాల నుంచి మమల్ని సంప్రదిస్తున్నారు.

వ్యవసాయంలోనూ సాయం

పంటలకు పురుగుల మందును పిచికారీ చేయడం కష్టంతో కూడుకున్న పనే. చాలామంది రైతులు ఈ రసాయనిక మందుల వల్ల ఆనారోగ్యం పాలయ్యే సంఘటనలు తెలుసు కదా.. దీనిని అరికట్టేందుకు పొలంలో ఒక రోజంతా చేసే ఈ పనిని కేవలం 10 నిమిషాల వ్యవధిలో చేసేందుకు మా డ్రోన్లను అభివృద్ధి చేశాం. కనీసం 10 ఎకరాల పంట పొలం ఉన్నవారికి ఇవి చాలా ఉపయోగపడతాయి. వరి, మిరప, బంగాళాదుంప తదితర పంటలపై మా డ్రోన్లతో మంచి ఫలితాలు వచ్చాయి. పురుగుల ప్రభావం ఎక్కువ ఎక్కువగా ఉంది, ఎక్కువ ఎంత మోతాదులో మందు వెదజల్లాలి అనేది మా కృత్రిమ మేధ విశ్లేషిస్తే, దానికి

అనుమతి తీసుకుంటూ..

మామూలుగా డ్రోన్లకు అనుమతి ఉండదు. మేము డ్రోన్లను వినియోగించుకునేందుకు ప్రత్యేక అనుమతులు తీసుకుంటాం. వీటికోసం తెలంగాణ ఐటీ శాఖ మాకు సహాయం చేస్తోంది. పంట పొలాల్లో పనిచేస్తున్నట్లు కూడా స్థానిక పోలీసుల నుంచి అనుమతి తీసుకుంటాం. త్వరలోనే తెలంగాణ డ్రోన్ పాలసీ రానుంది. ఇది వస్తే.. మా పని తేలికవుతుంది. డ్రోన్ల డిజైన్లను మేమే చేస్తున్నాం. మా డిజైన్లను బట్టి, అవసరమైన విడిభాగాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. పలు రక్షణ సంస్థలు నిమా కోసం మా డ్రోన్లను వినియోగిస్తున్నాయి.

హెచ్డీఎఫ్సీ బ్యాంక్ లాభంలో 18% వృద్ధి

దిల్లీ: హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఏప్రిల్- జూన్ త్రైమాసికానికి ఏకీకృత ప్రాతిపదికన రూ.5,676.06 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఏడాది క్రితం ఇదే సమయంలో నమోదైన రూ.4,808.35 కోట్లతో పోలిస్తే లాభం 18.04 శాతం పెరిగింది. వడ్డీ ఆదాయంలో వృద్ధి బ్యాంకు లాభం పెరిగేందుకు దోహదం చేసింది. మొత్తం ఆదాయం కూడా రూ.28,000.06 కోట్ల నుంచి రూ.34,324.45 కోట్లకు పెరిగింది. సమీక్ష త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం కింద రూ.29,176.45 కోట్లను హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆర్జించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం రూ.23,978.67 కోట్లుగా నమోదైంది.

స్టాండలోన్ ప్రాతిపదికన..

ఏప్రిల్- జూన్లో స్టాండలోన్ పద్ధతిలో హెచ్డీఎఫ్సీ బ్యాంక్ నికర లాభం 21 శాతం పెరిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో స్టాండలోన్ లాభం రూ.4,601.44 కోట్లు కాగా.. సమీక్షా త్రైమాసికంలో అది రూ.5,568.16 కోట్లకు చేరింది. ఆదాయం కూడా 22.7 శాతం వృద్ధితో రూ.26,367 కోట్ల నుంచి రూ.32,361.80 కోట్లకు పెరిగింది. ఫలితాలకు సంబంధించి మరికొన్ని వివరాలు ఇలా..

- జూన్ చివరి నాటికి హెచ్డీఎఫ్సీ బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.33 శాతం నుంచి 1.4 శాతానికి పెరిగింది. నికర నిరర్థక ఆస్తులు కూడా 0.41 శాతం నుంచి 0.43 శాతానికి పెరిగాయి.
- విలువ రూపేణా స్థూల నిరర్థక ఆస్తులు రూ.9,538.62 కోట్ల నుంచి రూ.11,768.95 కోట్లకు, నికర నిరర్థక ఆస్తులు రూ.2,907.10 కోట్ల నుంచి రూ.3,567.18 కోట్లకు పెరిగాయి.
- సమీక్ష త్రైమాసికంలో మొండి బకాయిలు, ఇతరత్రా అవసరాలకు రూ.2,613.70 కోట్లు మేర హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కేటాయింపులు జరిపింది. ఏడాదిక్రితం ఇదే త్రైమాసికంలో కేటాయించిన రూ.1,628.40 కోట్లతో పోలిస్తే ఇది ఎక్కువ.
- ఏకీకృత రుణాలు 17.2 శాతం వృద్ధితో రూ.7,51,386 కోట్ల నుంచి రూ.8,80,939 కోట్లకు పెరిగాయి.
- రూ.2 ముఖ విలువ గల ఒక్కో షేరుపై ప్రత్యేక మధ్యంతర డివిడెండు కింద రూ.5 (250%) చెల్లించేందుకు డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది. అలాగే బ్యాంకు కార్యకలాపాలు ప్రారంభమై పాతికేళ్లు పూర్తవుతున్న సందర్భంగా మరో రూ.2 (100%) డివిడెండు చెల్లించేందుకూ ప్రతిపాదించింది.

భారతీయ నిపుణ @ అమెరికా

70 శాతం హెచ్-1బీ వీసాలు మనోళ్లకే ● అత్యధికంగా సాఫ్ట్వేర్ ఇంజినీర్లకే..

ఈనాడు - హైదరాబాద్

అమెరికా ప్రభుత్వం నిపుణులకు ఇచ్చే హెచ్-1బీ వీసాల్లో 70 శాతం వరకు భారతీయులకే దక్కుతున్నాయి. కొన్నేళ్ల నుంచి భారతీయ నిపుణులకు దక్కే ఈ వీసాల వాటా పెరుగుతూ వస్తోంది. వాటిని పొందేవారిలో అత్యధికంగా సాఫ్ట్వేర్ ఇంజినీర్లే ఉంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా కంపెనీలు సాఫ్ట్వేర్ సేవలను అందిస్తుండటం.. ఆ రంగంలోని నిపుణులు భారత్లోనే అధికంగా ఉండటంతో హెచ్-1బీ వీసాలు ఎక్కువగా వారికే దక్కుతున్నాయని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ వీసాల జారీలో ఒక్కో దేశానికి గరిష్ఠంగా 15శాతానికి మించి ఇవ్వరాదన్న ప్రతిపాదన ఇటీవల వచ్చినా అది కార్యరూపం దాల్చలేదు.

ఎందుకు ఈ వీసాలు?

అమెరికాలో కంపెనీలు.. ముఖ్యంగా ఐటీ పరిశ్రమలు ఎక్కువ. వాటికి అవసరమైన నిపుణులు అక్కడ లేనందున ఇతర దేశాలకు చెందిన నైపుణ్యం ఉన్న ఉద్యోగులను ఎంపిక చేసుకుంటాయి. అందుకు ముందుగా హెచ్-1బీ వీసా కోసం ప్రభుత్వానికి ఆ కంపెనీలు దరఖాస్తు చేస్తాయి. దీన్ని తాత్కాలికంగా ఆ దేశంలో పనిచేయడానికి ఇచ్చే వీసాగా చెప్పొచ్చు. కంపెనీల ద్వారా అందిన దరఖాస్తుల్లో లాటరీ పద్ధతిలో అమెరికా ప్రభుత్వం ఎంపిక చేస్తుంది.

చదువు.. ఉద్యోగం అక్కడే

భారత్లో ఏటా బీటెక్ పూర్తి చేస్తున్న 7-8 లక్షల మందిలో దాదాపు 50 వేల మంది వరకు అమెరికాలో మాస్టర్ డిగ్రీ చేసేందుకు వెళ్తున్నారు. అందులో తెలుగు రాష్ట్రాల వాటా 30 శాతం వరకు ఉంటుందని అంచనా. వారిలో కూడా అక్కడ 80 శాతం వరకు కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగే పూర్తిచేస్తారు. అక్కడ రెండేళ్లపాటు చదివిన తర్వాత మూడేళ్లపాటు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ) ద్వారా కంపెనీల్లో ఉద్యోగం చేయవచ్చు. ఆ లోపు హెచ్-1బీకి దరఖాస్తు చేసుకుంటారు. వస్తే అక్కడే ఉద్యోగం చేసుకోవచ్చు. భారతీయ విద్యార్థులు.. వీసా రాకుంటే చాలా మంది తక్కువ రుసుములున్న విశ్వవిద్యాలయాల్లో మరో పీజీ చేస్తుంటారు. అమెరికాలో ప్రస్తుతం ఓపీటీ చేస్తున్న వారితో కలుపుకొని 2.10 లక్షల మంది భారతీయ విద్యార్థులున్నారు.

యూఎస్సీఐఎస్ ప్రకారం భారతీయులకు హెచ్-1బీ వీసాలిలా..

ఆర్థిక సంవత్సరం	మొత్తం వీసాల జారీ	భారతీయులకు దక్కింది	శాతం
2012	1,35,530	80,630	59.50
2013	1,53,223	99,705	65.10
2014	1,61,369	1,08,817	67.40
2015	1,72,748	1,19,952	69.40
2016	1,80,057	1,26,692	70.40
2017	1,79,049	1,29,097	72.10
2018	1,79,660	1,25,528	69.90

అవంతీ ఫీడ్స్కు రూ.101 కోట్ల లాభం

ఈనాడు, హైదరాబాద్: రొయ్యల మేత తయారీ, ప్రాసెసింగ్ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్న అవంతీ ఫీడ్స్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.1111.52 కోట్ల మొత్తం ఆదాయాన్ని, రూ.101.27 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. త్రైమాసిక ఈపీఎస్ రూ.6.82 ఉంది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో మొత్తం ఆదాయం రూ.1049.03 కోట్లు, నికర లాభం రూ.89.67 కోట్లు, ఈపీఎస్ రూ.6.29 ఉన్నాయి. దీంతో పోలిస్తే మొత్తం ఆదాయం, నికర లాభం స్వల్పంగా పెరిగినట్లు స్పష్టమవుతుంది. కంపెనీ వర్గాల సమాచారం ప్రకారం ఇటీవల వేసవి ఎక్కువ కాలం పాటు ఉండటంతో రొయ్యల చెరువులను వ్యాధులు చుట్టుముట్టాయి. దీంతో దేశవ్యాప్తంగా రొయ్యల సాగు క్షీణించింది. దీంతో మేత అమ్మకాలు తగ్గి కంపెనీ అధిక ఆదాయాలను నమోదు చేయలేకపోయింది. మరో పక్క ఎగుమతుల కోసం ప్రధానంగా యూఎస్ మార్కెట్ వైపే చూడకుండా ఇతర దేశాలకు సైతం ఎగుమతులను పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు పేర్కొంటున్నాయి. 'హెచ్' కార్యకలాపాలు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమవుతాయని వివరిస్తున్నాయి.

అమరరాజా ఆదాయం రూ.1825 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ బ్యాటరీల తయారీ కంపెనీ అయిన అమరరాజా బ్యాటరీస్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రూ.1825.18 కోట్ల మొత్తం ఆదాయాన్ని నమోదు చేసింది. దీనిపై రూ.140.91 కోట్ల నికర లాభం, రూ.8.25 ఈపీఎస్ ఉన్నాయి. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో మొత్తం ఆదాయం రూ.1792.38 కోట్లు ఉండగా, నికర లాభం రూ.113.03 కోట్లు, ఈపీఎస్ రూ.6.62 ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం పూర్తి కాలానికి ఈ సంస్థ రూ.6,839.88 కోట్ల మొత్తం ఆదాయాన్ని, రూ.483.49 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. వార్షిక ఈపీఎస్ రూ.28.31 ఉంది.

2 ఔషధ హక్కుల విక్రయం పూర్తి: డాక్టర్ రెడ్డీస్

ఈనాడు, హైదరాబాద్: జెంట్రిస్ (సుమిట్రిప్టాన్ ఇంజెక్షన్), తోసిమ్రా (సుమిట్రిప్టాన్ నాసల్ స్ప్రే) ఔషధాలకు సంబంధించి యూఎస్ మార్కెట్లో హక్కుల విక్రయాన్ని పూర్తిచేసినట్లు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ వెల్లడించింది. ఈ ఔషధాలపై తన అనుబంధ కంపెనీ ప్రామియస్ ఫార్మాకు గల హక్కుల విక్రయం నిమిత్తం కొంతకాలం క్రితం ఆప్షెర్-స్మిత్ లేబొరేటరీస్తో డాక్టర్ రెడ్డీస్ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి అన్ని లాంఛనాలు పూర్తికావటంతో అధికారికంగా విక్రయం పూర్తయినట్లు డాక్టర్ రెడ్డీస్ తాజాగా ప్రకటించింది. ఈ విక్రయం వల్ల 70 మిలియన్ డాలర్లు ఇప్పుడు డాక్టర్ రెడ్డీస్కు లభిస్తాయి. మరిదశలో కొన్ని వ్యాపార లక్ష్యాల సాధనను బట్టి మరో 40.5 మిలియన్ డాలర్లు వచ్చే వీలుంది. ఈ ఔషధాలను తీవ్రమైన మైగ్రేన్ తలనొప్పిని అదుపు చేయటానికి వినియోగిస్తారు.

ఇది ఖర్చుల ఫేస్‌యాప్

ఫేస్ యాప్... ఫేస్ యాప్
ఇప్పుడంతా దీని హవా నడుస్తోంది...
సెలబ్రిటీల దగ్గర్నుంచి సామాన్య జనాల వరకూ...
అందరిలో క్రేజీ పెంచేసింది...
దీంతో మనం ముసలి వాళ్లమైతే ఎలాగుంటామో సరదాగా చూసుకుంటున్నాం...
భవిష్యత్తులో మనం ఉండేతీరును ఇప్పుడే చూసి మురిసిపోతున్నాం...
మరి ఓ ముప్పై ఏళ్ల తర్వాత... ఆర్థికంగా ఎలా ఉండాలో తెలుసుకునే ప్రయత్నం చేశామా!
ఇప్పటి ఖర్చులతో లెక్కలు చూసుకుంటే... ఒక వ్యక్తి వయసు 30 ఏళ్లనుకుందాం... అతను 60 ఏళ్లకు పడని విరమణ చేస్తాడనుకుంటే... అంటే ఇంకా 30 ఏళ్ల సమయం ఉంది..
ఇప్పుడు నెలకు అయ్యే ఖర్చు.. 30 ఏళ్ల తర్వాత ఎంత అవసరమో లెక్క చూద్దామా... (ద్రవ్యోల్బణం 6 శాతం వొస్తున అంచనాతో...)

ఇప్పుడు నెలకు ఎంత?	రూ.20,000	రూ.30,000	రూ.40,000	రూ.50,000
30 ఏళ్ల తర్వాత ఖర్చు	రూ.1,14,870	రూ.1,72,305	రూ.2,29,740	రూ.2,87,175

చూశారుగా.. మనం దృష్టి పెట్టాల్సింది.. మన రూపం అప్పుడు ఎలా ఉంటుందన్నది కాదు... పెరిగే ఖర్చులను ఎలా తట్టుకోవాలన్నది...

దీనికోసం ఏం చేయాలన్నదీ తెలుసుకుందాం.. నెలకు ఎంతో కొంత మదుపు చేయడమే.. 12 శాతం రాబడి అంచనాతో ఎంత మదుపు చేస్తే ఎంత నిధి సమకూరుతుందో చూద్దామా!

నెలకు పెట్టుబడి	రూ. 5,000	రూ.10,000	రూ.15,000	రూ.20,000
30 ఏళ్ల తర్వాత అయ్యే మొత్తం	రూ.1,54,04,866	రూ.3,08,09,732	రూ.4,62,14,598	రూ.6,16,19,464

రిటర్నులు దాఖలు చేశారా?

పరిమితికి మించి ఆదాయం ఉన్నవారు తప్పనిసరిగా ఆదాయపు పన్ను చెల్లించాలి.. చెల్లించాల్సిన పన్ను చెల్లించాం కదా.. ఇంకా రిటర్నులు ఎందుకు దాఖలు చేయాలనే సందేహం కూడా చాలామందికి ఉంటుంది. ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడం పన్ను చెల్లింపుదారులకు ఒక బాధ్యత. అంతేకాదు దీనివల్ల భవిష్యత్తులో ఎన్నో ఉపయోగాలూ ఉంటాయి..

గత ఆర్థిక సంవత్సరం అంటే.. 2018-19కి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నులు సమర్పించడానికి చివరి తేదీ జులై 31. అంటే ఇంకా పది రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో.. ఇప్పటికీ రిటర్నులు దాఖలు చేయని వారు చివరి నిమిషం వరకూ వేచి చూడకుండా.. రిటర్నులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ గడువు దాటిన తర్వాత కూడా రిటర్నులు దాఖలు చేయొచ్చు. దీనికిగాను కొంత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. డిసెంబరు 31, 2019 వరకూ అయితే రూ. 5,000. ఆ తర్వాత రిటర్నులు దాఖలు చేయడానికి చివరి తేదీ.. మార్చి 31, 2020. దీనికోసం రూ.10,000 చెల్లించాలి. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే.. రూ. 5,00,000లోపు పన్ను వర్తించే ఆదాయం ఉన్నవారికి ఈ రుసుము రూ.1,000. ఈ రుసుముల భారం ఎందుకు అనుకుంటే.. గడువు తేదీలోగా రిటర్నులు దాఖలు చేయడమే ఉత్తమం.

ముందుగా మీ ఆదాయ వివరాలు, మినహాయింపులకు సంబంధించిన ఆధారాలు సిద్ధం చేసుకున్నారా? ఫారం 16, ఫారం 26ఏఎస్, పన్ను మినహాయింపు కోసం పెట్టిన పెట్టుబడులు ఉదాహరణకు.. పీఎఫ్, జీవిత బీమా పాలసీలు, పిల్లల ఫీజులు, గృహరుణానికి చెల్లించిన వడ్డీ.. అసలు రశీదులు.. ఇలా ప్రతి అంశమూ మీకు అందుబాటులో పెట్టుకోవాలి. ఇతర ఆదాయాలకు సంబంధించి, ఏదైనా మూలం వద్ద పన్ను కోతలు ఉన్నాయా చూసుకోండి.

పన్ను పరిధి లోపు ఆదాయం ఉన్నవారు కూడా రిటర్నులు దాఖలు చేయడం మేలు. పన్ను వర్తించే ఆదాయం లేనప్పుడు రిటర్నులు ఎందుకు అని భావించకూడదు. కొన్నిసార్లు ఒక ఆర్థిక సంవత్సరంలో ఒకటికి మించి ఉద్యోగాల్లో చేరిన సందర్భాలూ ఉంటాయి. ఇలాంటప్పుడు అన్ని ఆదాయాలనూ ఒకచోటకు తీసుకొచ్చి, రిటర్నులు దాఖలు చేయాలి.

ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడం వల్ల ఎలాంటి నష్టం లేకపోగా.. చాలా సందర్భాల్లో వీటి అవసరం ఉంటుంది.

బీమా పాలసీల కోసం..

అధిక మొత్తానికి జీవిత బీమా పాలసీ తీసుకోవాలనుకున్నప్పుడు మీకు ఆ మేరకు ఆదాయం ఉందనే ఆధారం అవసరం. దీనికోసం బీమా సంస్థలు మీ ఆదాయపు పన్ను రిటర్నులను అడిగే అవకాశం ఉంది. సాధారణంగా మూడేళ్ల ఆదాయపు పన్ను రిటర్నులను బీమా సంస్థలు అడుగుతుంటాయి. దీని ఆధారంగా మీకు ఎంత మొత్తానికి బీమా పాలసీ ఇవ్వవచ్చనే విషయంలో ఒక అంచనాకు వస్తాయి. మీకు వచ్చే అన్ని ఆదాయాలనూ విడివిడిగా చూపించడం ఎప్పుడూ కష్టమే. అవన్నీ కలిపి ఒకేచోట చూపించేందుకు ఐటీఆర్ (ఇన్‌కం టాక్స్ రిటర్న్స్) ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఒకటికి మించి ఆదాయ మార్గాలు ఉన్నప్పుడు కచ్చితంగా రిటర్నుల ద్వారా మొత్తం ఆదాయం లెక్క చూపడం తేలికవవుతుంది.

అప్పు కావాలంటే..

భవిష్యత్తులో మీరు రుణం తీసుకొని, ఇల్లు లేదా కారు తీసుకోవాలనుకుంటున్నారా? వ్యక్తిగత రుణం తీసుకోవాలా? కచ్చితంగా మీ దగ్గర కనీసం మూడేళ్ల పన్ను రిటర్నులు దాఖలు చేసిన ఆధారాలు ఉండాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి, రుణం తీసుకునే ఆలోచన ఉంటే.. రిటర్నులు దాఖలు చేయడం మర్చిపోవద్దు.

నష్టం వస్తే..

మీరు వ్యాపారాన్ని నిర్వహిస్తున్నా.. లేదా స్టాక్ మార్కెట్లో మదుపు చేస్తున్న సందర్భాల్లో పెట్టుబడిని నష్టపోయే అవకాశాలు ఉంటాయి. దీన్ని రిటర్నులలో చూపించకొని, ముందుండు సంవత్సరాలకు బదిలీ చేసుకోవచ్చు. అప్పుడు వచ్చిన లాభాలతో ఈ నష్టాన్ని సర్దుబాటు చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే, ఇది వ్యవధిలోపు ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసినప్పుడే అని మర్చిపోకూడదు.

విదేశాలకు వెళ్లాలా?

ప్రస్తుతం విదేశీ పర్యటనలకు వెళ్లేవారి సంఖ్య పెరిగింది. అయితే, ఇలా విదేశీ విహారాలకు వెళ్లాలనుకున్నప్పుడు అవసరమైన వీసా కోసం కచ్చితంగా ఆదాయపు ధ్రువీకరణలు అవసరం. దీనికి రిటర్నుల పత్రాలే అధికారంగా ఆధారమవుతాయి. చాలా దేశాలు తమ వీసా ఇచ్చేందుకు ముందు ఆదాయపు వివరాలను అడుగుతున్నాయి. ఇవి కచ్చితంగా ఉంటే.. వీసా కొంత సులభంగా దొరికేందుకు వీలవుతుంది.

స్వయం ఉపాధి పొందుతుంటే..

వేతనం ద్వారా ఆదాయం పొందేవారికి ఒక కచ్చితమైన ఆధారం ఉంటుంది. దీన్నిబట్టి వారు ఆదాయం ఎంతుందన్నది సులభంగా తెలుసుకోవచ్చు. కానీ, స్వయం ఉపాధి పొందుతున్న వారికి ఆదాయం గురించి కచ్చితమైన అంచనా ఉండదు. ఇలాంటి సందర్భాల్లో ఆదాయాన్ని ధ్రువీకరించుకోవడానికి రిటర్నులు ఉపయోగపడతాయి. ఈ రిటర్నుల ఆధారంగా ఎంత ఆదాయం ఉందన్నది గణించేందుకు వీలవుతుంది. ఈ రిటర్నుల ఆధారంగా అవసరమైనప్పుడు రుణాలు పొందేందుకు ఆదాయ ఆధారంగా చూపించవచ్చు.

రుసుముల భారం లేకుండా...

గత ఆర్థిక సంవత్సరంలో మీరు రిటర్నులు దాఖలు చేశారా? అయితే, ఈ ఏడాది కూడా రిటర్నులు దాఖలు చేయాల్సిందిగా మీకు ఆదాయపు పన్ను శాఖ నుంచి సమాచారం వస్తూనే ఉంటుంది. ఒకవేళ ఆదాయం అంత లేదు కాబట్టి, రిటర్నులు దాఖలు చేయడం లేదు అనే ఆలోచనతో ఉన్నారా? మీకు పన్ను వర్తించే ఆదాయం లేదన్న సంగతిపైనా తెలియజేయాల్సి ఉంటుంది. ఇదంతా పెద్ద తతంగమే. దీని కన్నా ఉన్న ఆదాయం ఎంతో లెక్క చూపించి, రిటర్నులు దాఖలు చేయడమే మేలు. భవిష్యత్తులో ఏదైనా ఆపరాధ రుసుములు పడకుండా చూసుకోవచ్చు.

తెల్లధనం అవుతుంది..

లెక్కల్లో చూపించని ఆదాయం మీ వద్ద ఉంటే అది చట్టవిరుద్ధం. దాన్నే నల్లధనం గానూ పేర్కొంటాం. ఏదైనా తేడా వచ్చినప్పుడు ఈ నల్లధనం వల్ల మీకు చిక్కులు రావచ్చు. ఏటా క్రమం తప్పకుండా ఆదాయం పన్ను రిటర్నులు దాఖలు చేస్తూ.. వచ్చిన ఆదాయం అంతా లెక్కల్లో చూపించారనుకోండి.. అప్పుడు అది అంతా లెక్కల్లోకి వస్తుంది. ముఖ్యంగా బ్యాంకులో జమ చేసిన మొత్తాలకు లేదా ఏదైనా ఆస్తి కొనుగోలు చేసినప్పుడు దీనివల్ల ఎలాంటి కొత్త చిక్కులు రాకుండా ఉంటాయి.

ఎవరికి ఏ ఫారం?

ఇన్‌కంట్యాక్స్‌ఇండియాఈఫైలింగ్ వెబ్‌సైటులోకి వెళ్లి మీకు వర్తించే ఫారాన్ని ఎంచుకొని, రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. అసెస్‌మెంట్ ఇయర్ 2019-20కు సంబంధించిన ఐటీఆర్ ఫారాల్ని ఎంచుకోవాలి. రూ.50లక్షల లోపు ఆదాయం ఉన్నవారు.. ఐటీఆర్-1ను ఎంచుకోవాలి. వేతనం లేదా పింఛను, ఒక ఇంటి ద్వారా ఆదాయం, ఇతర మార్గాల ద్వారా ఆదాయం వచ్చిన వారు దీన్ని ఎంచుకోవచ్చు. ఒకవేళ ఐటీఆర్-1 వర్తించని సందర్భంలో ఐటీఆర్-2లో రిటర్నులు సమర్పించాలి. వృత్తి, వ్యాపారం నిర్వహించేవారు.. ఐటీఆర్ 3, ఐటీఆర్ 4లలో రిటర్నులు దాఖలు చేయాలి.

పన్ను రిఫండు కోరేందుకు...

కొన్ని సందర్భాల్లో మీ ఆదాయ పన్ను వర్తించే మొత్తం కన్నా తక్కువగా ఉండవచ్చు. అయినప్పటికీ మీ యాజమాన్యం లేదా మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్టు చేసిన బ్యాంకు మూలం వద్ద పన్ను కోత విధించి ఉండవచ్చు. ఇలాంటి సందర్భాల్లో ఆ పన్ను వెనక్కి రావాలంటే ఎలా.. మీకు వర్తించే ఐటీఆర్ ఫారంలో రిటర్నులు దాఖలు చేయడం ద్వారా రిఫండును వెనక్కి తీసుకునే అవకాశం ఉంటుంది. కొన్నిసార్లు మినహాయింపులన్నీ సక్రమంగా నమోదు కాకపోవచ్చు. ఇలాంటి వాటిని సరిచేసుకునేందుకూ రిటర్నులు దాఖలు చేయాల్సిందే.

పెట్టుబడి విలువ పడిపోతుంటే..

భారతీయ స్టాక్ మార్కెట్లో అనిశ్చితి ఏర్పడింది. ఏడాది క్రితం ఎన్‌బీఎఫ్‌సీల సంక్షోభం ఏర్పడింది. కొన్ని సంస్థలు తాము తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడంలో విఫలం అయ్యాయి. దీనివల్ల వాటి క్రెడిట్ రేటింగులు తగ్గిపోయాయి. ఈ ఎన్‌బీఎఫ్‌సీలు, రుణ పత్రాల్లో పెట్టుబడి పెట్టిన పలు మ్యూచువల్ ఫండ్ సంస్థల పథకాలు దీనివల్ల కొంత ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొన్నాయి. కొన్ని ఫండ్ల ఎన్ఏవీలు గణనీయంగా పడిపోయాయి. ఇవే కాకుండా.. పనిరీరు బాగాలేని కొన్ని ఫండ్లు సరైన రాబడిని అందించలేకపోయాయి. ఈ నేపథ్యంలో ఫండ్ ఎన్ఏవీలు తగ్గుతుంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుసుకుందాం!

'మ్యూచువల్ ఫండ్ మార్కెట్ ఆధారంగా పని చేస్తాయి..' ఈ హెచ్చరిక ప్రతి ఫండ్ పథకం గురించి వినుంటే ఉంటాం. ఒక్క మ్యూచువల్ ఫండ్లే కాదు.. స్టాక్ మార్కెట్‌తో సంబంధం ఉన్న ఏ పెట్టుబడికైనా ఇదే నిబంధన వర్తిస్తుంది. నష్టభయం ఉన్న చోట రాబడి అధికంగా వస్తుంది. సాధ్యమైనంత వరకూ నష్టాన్ని తగ్గించుకుంటూ.. లాభాలను పెంచుకోవాలి. కారణంలేమైనా సరే.. మీ మ్యూచువల్ ఫండ్లపై వచ్చే రాబడి తగ్గినా.. లేదా రుణాత్మకంగా వచ్చినా.. ఏం చేయాలనేది ఇక్కడ కీలకం.

సరైన పథకమేనా?

మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేప్పుడు మనం తీసుకోవాల్సిన మొదటి జాగ్రత్త ఫండ్ ఎంపికలోనే తీసుకోవాలి. ఏ ఫండ్‌లో మదుపు చేయాలన్నది సరిగా చూసుకోకుండా మదుపు చేసి, చాలామంది పొరపాటు చేస్తుంటారు. ఫండ్ గత చరిత్రను పరిగణనలోనికి తీసుకొని, ఆయా పథకాను ఎంచుకోవడం సాధారణంగా పాటించే విషయం. కానీ, ఇక్కడ గుర్తుపెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే.. గత పనితీరు భవిష్యత్తులోనూ కొనసాగుతుందనేదానికి ఎలాంటి హామీ ఉండదు. ఫండ్ ఎంపికలో పాటించే మరో విధానం రేటింగులను చూడటం. ఇది సరైన పద్ధతి కాదు. రేటింగులకు బదులు వ్యక్తిగతంగా నష్టభయం భరించే సామర్థ్యం ఎలా ఉంటుందన్నది చూడాలి. కొన్నిసార్లు టాప్ రేటింగ్ ఉన్న పథకాను ఎంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. ఇవన్నీ కూడా ఫండ్ ఎంపికలో కొంత సహాయం చేస్తాయి.. కానీ, పూర్తిగా వీటి మీదే ఆధారపడకూడదు. పెట్టుబడి పెట్టబోయే ఫండ్ పనితీరును అర్థం చేసుకోవాలి. దాని లక్ష్యం, వ్యూహం ఏమిటో తెలుసుకోవాలి. నష్టభయం వచ్చే అవకాశం ఎంతుంది? అందులో ఎంత వ్యవధి కొనసాగితే మేలు.. ఇలా అన్ని వివరాలను పరిశీలించాలి. ఇదే విభాగంలో ఉన్న ఇతర పథకాలతో పోలిస్తే.. ఇది ఎందుకు మేలన్నది అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి.

వైవిధ్యమే మేలు..

సరైన పండ్‌ను ఎంపిక చేసుకుంటేనే సరిపోదు. అది ఎంత వరకూ వైవిధ్యంగా ఉందన్నదీ ముఖ్యమే. ఉదాహరణకు మీరు ఐదు మంచి లార్జ్ క్యాప్ ఫండ్లను ఎంచుకున్నారనుకుందాం.. అయినప్పటికీ.. మీరు నష్టపోవచ్చు. అదెలా అనే కదా మీ అనుమానం.. ఒకే పెట్టుబడి వ్యూహానికి పరిమితమైన ఫండ్లలోనే మదుపు చేయడం ఇక్కడ పొరపాటు. ఐదు ఫండ్లలో మదుపు చేయాలనుకున్నప్పుడు అవి వైవిధ్యంగా ఉండేలా చూసుకున్నప్పుడే నష్టభయం పరిమితం అవుతుంది. ఒక ఫండ్ పనితీరు సరిగా లేకపోయినా.. మరో ఫండ్ ఆ నష్టాన్ని భర్తీ చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితినే విశ్లేషిస్తే.. డెట్ ఫండ్లలోనే మొత్తం పెట్టుబడి పెట్టారనుకుందాం.. ఏమిటి పరిస్థితి? అంటే, ఎప్పుడూ పెట్టుబడులలో వైవిధ్యం ఉండాలని చెప్పేది.. అన్ని రకాల పెట్టుబడి వ్యూహాలతో పనిచేసే ఫండ్లను ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టభయాన్ని తగ్గించుకుంటూ.. రాబడిని పెంచుకోవచ్చు.

సమీక్షించుకోండి..

మ్యూచువల్ ఫండ్లలో మంచి రాబడి రావాలంటే.. వాటి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ అవసరమైన మార్పులు చేర్పులు చేసుకోవాలి. అయితే, ఇది రోజువారీ ప్రక్రియ కాకూడదు. ఒక నిర్ణీత కాలాన్ని పెట్టుకొని, వాటిని పరిశీలించాలి. విశ్లేషణలో తేలిన అంశాల ఆధారంగా వేటిని వదిలించుకోవాలి.. వేటిని అట్టే పెట్టుకోవాలి అనేది తెలిసిపోతుంది. క్రమం తప్పకుండా సమీక్షించుకున్నప్పుడే నాణ్యమైన పోర్ట్ పోలియోను సృష్టించుకోగలం.

ఇప్పటికే ఉంటే...

మీరు ఇప్పటికే మదుపు చేసిన మ్యూచువల్ ఫండ్ పథకాలు.. ప్రతికూల రాబడులు ఇస్తే.. ఏం చేయాలి? అనే సందేహం ఉందా.. ముందుగా మీరు ఎంచుకున్న ఫండ్ పథకాలు సరైననేనా అనేది సమీక్షించుకోండి. మీరు పథకాల ఎంపికలో పొరపాటు చేస్తే.. దాన్ని దిద్దుకోండి. వాటిల్లో సిప్ చేస్తుంటే.. వెంటనే ఆ సిప్‌ను ఆపేయండి. ఆ సిప్‌ను మంచి పనితీరు ఉన్న ఫండ్‌కు మళ్లించండి. కొత్త పథకం ఎంపికలో కనీస జాగ్రత్తలు పాటించండి. పాత ఫండ్‌లో నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకునేందుకు సరైన సమయమేనా చూసుకోండి. ఎన్ఏవీ మరీ తక్కువగా ఉంటే.. కొన్నాళ్లు వేచి చూస్తే లాభం ఉంటుందా చూసుకోవాలి. అవసరాన్ని బట్టి నిపుణుల సలహాలు పాటించాలి. కొన్నిసార్లు తాత్కాలిక కారణాల వల్ల ఫండ్ పనితీరు కొంత దెబ్బతినవచ్చు. ఇలాంటప్పుడు ఆందోళన చెందకుండా.. అది మళ్లీ గాడిన పడేదాకా వేచి చూడటమే మేలు.

- నితిన్ వ్యాకరణం, సీఈఓ, www.Arthayantra.com

ఉండాలి సొంత ఆరోగ్య బీమా

➤ నేను సైచేటు ఉద్యోగిని. మా యాజమాన్యం వైద్య ఖర్చుల కింద ఏడాదికి రూ.15,000 చెల్లిస్తుంది. దీంతోపాటు నాకు రూ.2లక్షల వరకూ ఆరోగ్య బీమా పాలసీని కూడా అందిస్తోంది. వీటితోపాటు నేను ప్రత్యేకంగా ఒక ఆరోగ్య బీమా తీసుకోవాలా? నా వయసు 37 ఏళ్లు. నాకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు. పూర్తి ఆరోగ్య బీమా తీసుకోవాలా? లేక టాపప్ పాలసీని ఎంచుకోవచ్చా? **- లోహిత్**

అదనంగా ప్రత్యేక ఆరోగ్య బీమా ఉండాలని అనుకోవడం మంచి నిర్ణయమే. వాస్తవంగా చెప్పాలంటే.. తక్కువ ఆరోగ్య బీమా ఉండటం అంటే.. ఉన్నా లేనట్టే లెక్క. దీనివల్ల పూర్తి రక్షణ లభించదు. కాబట్టి, మీరు అధిక మొత్తానికి బీమా తీసుకోవడమే సరైనది. మీ, మీ కుటుంబ అవసరాలను బట్టి, తక్కువ ఖర్చుతో ఎక్కువ బీమా తీసుకునేందుకు ప్రయత్నించండి. సొంతంగా ఆరోగ్య బీమా పాలసీ ఉండటం వల్ల పాలసీ దీర్ఘకాలం కొనసాగేందుకు వీలవుతుంది. ఉద్యోగాలు మారినప్పుడు ఎలాంటి ఇబ్బందీ ఉండదు. కొత్తగా పాలసీ తీసుకునేప్పుడు అది అందించే ప్రయోజనాలు, వేచి ఉండే సమయం, మినహాయింపులు అన్నీ చూసుకోండి. మీరు బీమా తీసుకునేప్పుడు మీ ఆరోగ్య సమాచారాన్ని అంతా పూర్తిగా తెలియజేయండి. దీనివల్ల భవిష్యత్తు క్లెయిం చేసుకునే విషయంలో ఎలాంటి ఇబ్బందులూ ఎదురవవ్వవు.

➤ నేను పీపీఎఫ్‌లో ఏడాదికి రూ.1,00,000 డిపాజిట్ చేస్తున్నాను. నేను మరో పీపీఎఫ్ ఖాతాను మా అబ్బాయి పేరుమీద ప్రారంభించి, రూ.50,000 పెట్టుబడి పెట్టాలనుకుంటున్నాను. ఈ రెండు ఖాతాల్లో పెట్టిన మొత్తాన్ని అదాయపు పన్ను మినహాయింపు కోసం చూపించుకోవచ్చా? రూ.1,50,000కు మించి ఇందులో జమ చేయవచ్చా? **- రమేశ్**

మీ అబ్బాయి పీపీఎఫ్ ఖాతాలో జమ చేసిన మొత్తానికి మీరు సెక్షన్ 80సీ ప్రకారం పన్ను మినహాయింపు పొందలేరు. అదే సమయంలో రూ.1,50,000కు మించి కూడా ఇందులో జమ చేయలేరు. మీరు అదనంగా ఈ ఖాతాలో జమ చేయాలనుకుంటున్న మొత్తాన్ని జాతీయ పింఛను పథకం (ఎన్‌పీఎస్)లో జమ చేయడం ఒక మార్గం. దీనివల్ల రూ.50,000 వరకూ పన్ను మినహాయింపు కోసం చూపించుకునే వెసులుబాటు లభిస్తుంది.

➤ గత 9 ఏళ్లుగా క్రెడిట్ కార్డు వాడుతున్నాను. ఇటీవల నా క్రెడిట్ కార్డు పరిమితిని బ్యాంకు తగ్గించింది. దీనివల్ల నాకేమైనా ఇబ్బందా? **- భాస్కర్**

క్రెడిట్ కార్డులకు పరిమితి నిర్ణయించడంలో బ్యాంకులు కొన్ని ప్రమాణాలను పాటిస్తుంటాయి. ముఖ్యంగా మీ లావాదేవీలు, బిల్లుల చెల్లింపు చరిత్ర, బ్యాంకు విధానం, ఆర్థిక వ్యవస్థలో మార్పులు ఇలా అనేక రకాలుగా ఈ రుణ పరిమితి ప్రభావితం అవుతుంది. మీరు అప్పుడప్పుడే క్రెడిట్ కార్డు వాడుతున్నా అంటున్నారు.. కొన్నిసార్లు ఇలా తరచూ లావాదేవీలు నిర్వహించని కార్డులతో జరిగే మోసాలను అరికట్టేందుకు కూడా క్రెడిట్ కార్డుల పరిమితిని తగ్గిస్తుంటాయి. నిజంగా మీకు అధిక పరిమితి కార్డు కావాలనుకుంటే.. బ్యాంకును సంప్రదించండి. మీ చెల్లింపుల చరిత్ర, ఆదాయ వివరాలను పరిశీలించి, పరిమితిని పెంచే అవకాశం ఉంది. అవసరం లేని క్రెడిట్ కార్డులను ఎక్కువకాలం కొనసాగించరాదు మంచిది కాదు.

- సాయికృష్ణ పత్రి, సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్

ఛాంపియన్

రెండు నెలలు సైనిక సేవలో

ధోని @ ఆర్మీ

- విండీస్ పర్యటనకు దూరం
- ఇప్పట్లో రిటైర్మెంట్ లేనట్లే

మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని క్రికెట్‌కు వీడ్కోలు పలకనున్నాడా.. లేదా..? అతడు అందు బాటులో ఉంటే సెలక్టర్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? వెస్టిండీస్‌తో సిరీస్‌కు ఎంపిక చేస్తారా.. తప్పించి యువ వికెట్ కీపర్‌కు అవకాశమిస్తారా..? ధోని భవిత వ్యమేంటి..? ప్రపంచకప్ సెమీఫైనల్లో టీమ్‌ఇండియా ఓటమి తర్వాత మొద లైన ప్రశ్నలివి! వీటికే ధోని తాత్కాలి కంగా తెరదించాడు. పారా మిల టరీలోని పారాచూట్ సైనిక దళ విభాగంలో రెండు నెలలు పనిచేయాలని నిర్ణయించుకొన్న అతడు తనంతట తానే జట్టు ఎంపిక ప్రక్రియకు దూరమయ్యాడు.

దిల్లీ

వెస్టిండీస్‌తో సిరీస్‌కు ధోని ఉంటాడా లేదా అన్న చర్చకు తెర. పారామిలటరీ రెజిమెంట్‌లో పని చేయాలని నిర్ణయించుకున్న ధోని ఆట నుంచి విరామం తీసుకున్నాడు. అతడు ఎనిమి దేళ్ల నుంచి పారాచూట్ సైనిక విభాగంలో గౌరవ లెఫ్టినెంట్ హోదాలో ఉన్నాడు. రెండు నెలలు సైనికుడిగా దేశానికి సేవ చేయాలని నిర్ణ యించుకున్నట్లు రెండు రోజుల క్రితమే బీసీసీఐ ఉన్న తాధికారిని వ్యక్తిగతంగా కలిసి కోరాడని తెలిసింది. విండీస్ పర్యటన కోసం తన పేరును పరిగణనలోకి తీసుకో కూడదని తెలిపాడు. తాజాగా అదే విషయాన్ని బీసీసీఐ ప్రతి నిధి.. సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే. ప్రసాద్ దృష్టికి తీసుకె ళ్లాడు. "ధోని విండీస్ పర్యటనకు ఎందుకు దూరం కావాలనుకుంటు న్నాడో బీసీసీఐ ప్రతినిధిని వ్యక్తిగతంగా కలిసి వివరించాడు. ప్రపంచకప్ ఆరంభానికి ముందే అతను ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఇది కేవలం రెండు నెలల విరామం మాత్రమే. రిటైర్మెంట్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకో లేదు. అతడి నిర్ణయాన్ని కెప్టెన్ కోహ్లి, సెలక్టర్లకు తెలియజేశాం" అని బీసీ సీఐ వర్గాలు స్పష్టం చేశాయి. సైనిక విభాగంలో పనిచేయాలనే ధోని నిర్ణ యంపై సామాజిక మాధ్యమాల్లో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

క్రికెట్ ముగిశాకే సైన్యమన్నాడు..!

ధోని కెరీర్‌పై చర్చ వేడెక్కుతున్న సమ యంలో అతడు అనూహ్యంగా ఆటకు రెండు నెలల విరామం ప్రకటించాడు. ఇంతకీ ధోని వ్యూహమేంటి..? వెస్టిం డీస్ పర్యటన ముగిశాక జట్టు ఎంపికకు అతడు అందుబాటులోకి వస్తాడా? వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ వరకు జట్టులో ఉండాలని భావిస్తున్నాడా? లేదంటే ఇప్పటితో ముగించేశాడా..?

ధోని రిటైర్మెంట్‌పై చర్చ ఇప్పటిది కాదు.. నాలుగేళ్లు ముందు ప్రపంచ కప్ ముగిసిన వెంటనే మొదట్లెంది. అప్పటికే టెస్టులకు గుడ్‌బై చెప్పేసిన అతడు వన్డేల, టీ20లు మాత్రమే ఆడు తున్నాడు. ఇప్పుడు ప్రపంచకప్ ముగి యడంతో అంతా అతడి నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ధోని వారసుడిగా గుర్తింపు పొందిన రిషభ్ పంత్ జట్టులో ఉండటంతో జట్టులో మహీ అవసరమేంటని వాదిం చేవారూ లేకపోలేదు. ఒకప్పటిలా ఆట లేజోకోతున్న ధోని స్థానంలో యువ క్రికె టర్‌కు అవకాశం ఇవ్వాలన్న డిమాండ్లు మినికున్నాయి. నిజానికి ధోని జట్టును పట్టుకుని వేలాడే రకం కాదని తెలిసిన విషయమే. 2014లో ఆస్ట్రేలియా పర్యట నలో అన్ని ఫార్మాట్లకు కెప్టెన్‌గా ఉన్న ధోని.. జట్టు 0-2తో టెస్టు సిరీస్ కోల్పో గానే కెప్టెన్సీతో పాటు ఏకంగా టెస్టు క్రికెట్‌కే వీడ్కోలు పలికి అందరికీ షాకి చ్చాడు. వయసు పెరిగిన మాట వాస్త వమే అయినా ఇప్పటికీ జట్టులో అత డిది కీలకపాత్ర. మిడిలార్డర్ బలహీ నంగా ఉండటంతో పాటు.. ఇంకా కుర్రాళ్లు జట్టులో కుదురుకోని నేపథ్యంలో తన లోటు తెలియనంత వరకు అతడు జట్టులో ఉంటాడని.. జట్టులో ఉన్నా తుది జట్టులో ఆడడని ఇంతకు ముందు వార్తలొచ్చాయి. ఇవన్నీ ఊహా గానాలే. అసలు అందుకు ధోని సిద్ధంగా ఉన్నాడా? ఒకవేళ అతడు సిద్ధ పడినా.. సెలెక్టర్ల బృందం, బోర్డు ఒప్పు కుంటాయా అన్నది ప్రశ్నే. ఏదేమైనా రెండు నెలల విరామంతో ధోని రిటై ర్మెంట్‌పై నెలకొన్న చర్చకు తాత్కాలి కంగా బ్రేకులు వేశాడు. ఈ వేడి చల్లా రిన తర్వాత ఏదో ఒక రోజు అతడు బోర్డుకు లేఖ పంపి ఇక ఆడనని తేల్చే సినా ఆశ్చర్యమేం లేదు. 2012లో సియాచిన్ బేస్ క్యాంప్‌కు సందర్శన సమ యంలో ధోని మాట్లాడుతూ.. "ఇప్పుడు నేను ఇక్కడి వరకు రాగలిగానంటే అది క్రికెట్ వల్లే. క్రికెట్ ముగిసిన తర్వాత సైనికుడిగా సేవలు అందిస్తా. ఇప్పుడే వచ్చి నాలోని క్రికెటర్‌ను దెబ్బతీయా లని అనుకోవట్లేదు. క్రికెట్ కెరీర్ ముగిశాక కచ్చితంగా ఆర్మీలో పనిచేస్తా" అని అన్నాడు. సైన్యంలో పనిచేయడం కోసం ఇప్పుడు అతడు విరామం తీసుకోవడం దేనికి సంకేతం!

– ఈనాడు క్రీడావిభాగం

ఎప్పుడూ ముందే

క్రికెట్లో భారత్‌కు ఎన్నో మరపురాని విజ యాలు అందించిన ధోని... లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో సైనిక పరమైన కార్యకలాపాల్లో ఎప్పుడూ ముందుంటాడు. 2011లో గౌరవ హోదా పొందిన ధోని పారాచూట్ విభాగంలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. పలుసార్లు పారా జంప్ చేసిన అతడు 2015లో పారా ట్రూపర్ గుర్తింపు పొందాడు. వివిధ సందర్భాల్లో ధోని దేశభక్తి చాటుతూనే ఉన్నాడు. నిరుడు పద్మభూషణ్ అవార్డు స్వీకరించేందుకు అతను సైనిక దుస్తుల్లో వచ్చాడు. ధోని హెల్మెట్‌పై జాతీయ పతాకం ఉండడం. ఎండుకండే విజిట్‌కేపర్‌గా హెల్మెట్‌ను నేలపై పెట్టాల్సి ఉంటుంది. అలా త్రివర్ణ పతాక గుర్తును నేలపై ఉండడం ఇష్టంలేక అతడు ఏర్పాటు చేసుకోలేదు. ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రి కాతో మ్యాచ్‌లో గ్లోవ్‌పై సైనిక చిహ్నం "బలి దాన్"తో బరిలో దిగాడు. సైన్యంలో చేరడం తన కల అని.. అది గౌరవ హోదాలోనైనా నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉందని ధోని చాలా సందర్భాల్లో చెప్పాడు.

మార్పులెన్నో.. చేర్పులెన్నో!

నేడే విండీస్ పర్యటనకు భారత జట్టు ఎంపిక

ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఓటమికి కారణమైన మిడిలా ర్డర్ సమస్యకు సెలక్టర్లు ఎలాంటి పరిష్కారం కనుగొ న్నారు? ఈ ప్రశ్నకు ఆదివారం సమాధానం లభించే అవకాశ ముంది. వెస్టిండీస్ టెస్టు, వన్డే, టీ20 సిరీస్‌ల్లో పాల్గొనే భారత జట్టును సెలక్టర్లు ఆదివారం ఎంపిక చేయనున్నారు. ఈ పర్యటనకు కెప్టెన్ కోహ్లి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాడా లేదా అన్నది ఆసక్తి కరంగా మారింది. అతడు టెస్టు సిరీస్ మాత్రమే ఆడతా డని ముందట వార్తలొచ్చాయి. ఆ తర్వాత అన్ని సిరీస్‌లకు అందుబాటులో ఉంటాడని తెలిసింది. సెలెక్టర్లు ఎలాంటి

ముంబయి

వెస్టిండీస్‌తో ఆగస్టు 3న ప్రారంభమయ్యే పర్యటనలో మూడు టీ20లు, మూడు వన్డేలు, రెండు టెస్టుల సిరీ స్‌లలో పాల్గొనే భారత జట్టును సెలక్టర్లు ఆదివారం ఎంపిక చేయనున్నారు. ఈ పర్యటనకు కెప్టెన్ కోహ్లి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాడా లేదా అన్నది ఆసక్తి కరంగా మారింది. అతడు టెస్టు సిరీస్ మాత్రమే ఆడతా డని ముందట వార్తలొచ్చాయి. ఆ తర్వాత అన్ని సిరీస్‌లకు అందుబాటులో ఉంటాడని తెలిసింది. సెలెక్టర్లు ఎలాంటి

నిర్ణయం తీసుకుంటారో? ధోని భవిష్యత్‌పై వారు ఎలాంటి వివరణ ఇస్తారనేది ఆసక్తికరమే.

వాళ్లకు అవకాశం వస్తుందా?: ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా మిడిల్ ఆర్డర్ కీలక సమయాల్లో దారుణంగా తడబడింది. నాలుగో స్థానం కోసం తీసుకొచ్చిన రాహుల్‌ను దావన్ స్థానంలో ఓపెనర్‌కు పంపడం, నాలుగో స్థానంలో విజయ్ శంకర్, రిషభ్ పంత్‌లను ఆడించడం లాంటి ప్రయోగాలు చేసింది భారత్. ఈ నేపథ్యంలో నాలుగో స్థానాన్ని ఎవరితో భర్తీ చేస్తారో చూడాలి. భారత్-ఎ తరఫున ఇప్ప టికే బరిబియన్ దీవుల్లో ఆడుతున్న మనీష్ పాండే, శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్‌లకు సెలక్టర్లు అవకాశం ఇవ్వొచ్చు.

జట్టులో కొత్త మొగుళ్లు!: విండీస్ పర్యట నలో వన్డే, టీ20 సిరీస్‌లకు బుమ్రా, షమీలకు సెలక్టర్లు విశ్రాంతినిచ్చే అవకాశాలు కనిపిస్తు న్నాయి. వీళ్ల స్థానంలో లెఫ్టార్మ్ పేసర్ ఖలీల్ అహ్మద్‌తో పాటు ఐపీఎల్‌లో ఆకట్టుకున్న నవ్‌దీప్ సైని, దీపక్ చాహర్ జట్టులోకి వచ్చే చాన్స్ ఉంది. మరో సీనియర్ భువనేశ్వర్‌తో కలిసి వీళ్ల కొత్త బంతి పంచుకోవచ్చు.

టైటిల్ పోరుకు సింధు

ఇండోనేసియా సూపర్ సిరీస్

యమగూచితో నేడే ఫైనల్

ఇండోనేసియా సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పి.వి.సింధు అదరగొడుతోంది. క్వార్టర్స్‌లో ప్రపంచ మాజీ నంబర్‌వన్ ఒకుహరను చిత్తు చేసిన ఈ తెలుగమ్మాయి.. సెమీఫైనల్లో ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ చెన్ యుఫీ (చైనా)ను ఓడించి టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది.

జకర్తా

భారత స్టార్ షట్లర్ సింధు ఈ సీజన్‌లో తొలిసారి సూపర్ సిరీస్ ఫైనల్లో ప్రవేశించింది. శనివారం సెమీస్‌లో ఐదో సీడ్ సింధు 21-19, 21-10తో ప్రపంచ మూడో ర్యాంకర్ చెన్ యుఫీపై గెలిచింది. ఈ మ్యాచ్‌లో తొలి గేమ్‌లో మాత్రమే సింధుకు ప్రత్యర్థి నుంచి గట్టి ప్రతిఘటన ఎదురైంది. ఆరం భంలో 4-1తో వెనకబడిన సింధు.. ఆ తర్వాత విరామ సమయానికి 10-11తో ప్రత్యర్థిని సమీపిం చింది. కొన్ని మెరుపు స్మాషెలు ఆడిన చెన్.. 15-12తో గేమ్ గెలిచేలా కనిపించింది. అయితే గొప్పగా పుంజుకున్న సింధు వరుస పాయింట్లు సాధించి ప్రత్యర్థిని సమీపించడమే కాక.. ఆ తర్వాత 18-18తో స్కోరు సమం చేసింది. స్కోరు 19-19గా ఉన్నప్పుడు చెన్ కొట్టిన షాట్ నెట్‌కు తగలడంతో 20-19తో ఆధిక్యంలోకి వెళ్లిన సింధు.. ఆ తర్వాత మరో మెరుపు షాట్‌తో 21-19తో గేమ్ గెలి చింది. రెండో గేమ్ ఆరంభంలో చెన్ 4-0 ఆధిక్యంలోకి వెళ్లినా.. వరుస పాయింట్లు సాధించిన సింధు ప్రత్యర్థిని దాటేయడమే కాక 16-8తో ముందంజ నిలి చింది. అదే జోరులో సింధు 21-10తో గేమ్‌తో పాటు మ్యాచ్ నెగ్గింది. ఆదివారం టైటిల్ పోరులో సింధు.. అకానె యమగూచి (జపాన్)తో అమీతుమీ తేల్చుకోనుంది. యమగూ చిపై సింధుకు 10-4 విజయాల రికార్డు ఉంది.

ఆటగాళ్లు మారినా.. కొత్త కెప్టెన్, కోచ్ వచ్చినా.. తెలుగు టైటాన్స్ ఆటతీరు మారలేదు. ఎన్నో అంచనా లతో బరిలో దిగిన ఆ జట్టు ప్రో కబడ్డీ లీగ్ తొలి మ్యాచ్‌లో పరాజయం పాలైంది.. సొంత అభిమా నుల నడుమ అన్ని విభాగా ల్లోనూ విఫలమై యు ముంబా చేతిలో ఓటమి మూటగట్టుకుంది. మరో వైపు డిఫెండింగ్ ఛాంపి యన్ బెంగళూరు బుల్స్ బోణీ కొట్టింది. గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ ముఖ్య అతిథిగా హాజరై లీగ్‌ను ఆరంభించారు.

తొలి అడుగులో తడబడి

ఆరంభ మ్యాచ్‌లో టైటాన్స్ ఓటమి ● బోణీ కొట్టిన యు ముంబా, బెంగళూరు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్

సొంత అభిమానుల నడుమ.. పీకేఎల్ ఏడో సీజన్‌ను తెలుగు టైటాన్స్ ఓటమితో మొదలెట్టింది. శనివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడి యంలో జరిగిన తొలి మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 25-31 తేడాతో యు ముంబా చేతిలో ఓడింది. గత సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో సత్తాచాటి ఈ సారి టైటాన్స్ తరఫున బరిలో దిగి అశేల రేపిన సిద్ధార్థ్ దేశాయ్ పూర్తిగా నిరాశపరిచాడు. 14 సార్లు రైడింగ్‌కు వెళ్లిన అతను కేవలం ఐదు పాయింట్లు మాత్రమే సాధించాడు. సిద్ధార్థ్‌ను కట్టడి చేయడమే లక్ష్యంగా కోర్టులో అడుగుపెట్టిన ముంబా విజయవంతమైంది. అతను 33వ నిమి షంలో తన తొలి పాయింటు సాధించాడంటే అతణ్ని ముంబా ఏ స్థాయిలో కట్టడి చేసిందో అర్థమౌతుంది. మ్యాచ్ ఆరంభంలో రెండు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. టైటాన్స్ తరఫున రజ్నీశ్ (8), ముంబా జట్లులో అతుల్ పాయింట్లు తెచ్చి తమ జట్ల ఖాతా తెరిచారు. తొలి ఐదు నిమిషాలు ముగిసే సరికి స్కోరు 3-3తో సమంగా ఉండడంతో పోరు ఉత్కంఠగా సాగుతుందనిపించింది. టైటాన్స్ కంటే మెరుగైన ఆట తీరు ప్రదర్శించిన ముంబా పదో నిమిషంలో 8-5తో ఆధిక్యం సంపాదిం చింది. మరో మూడు నిమిషాలకే టైటాన్స్‌ను ఆలౌటేసు చేసి 12-6తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కెప్టెన్ పజల్ (4) నేతృత్వంలోని డిఫెన్స్ బృందం బలంగా ఉండడంతో టైటాన్స్ ఆటగాళ్లు ఒత్తిడికి లోనయ్యారు. వరుసగా పాయింట్లు కోల్పోయారు. తొలి అర్థభాగం ముగిసే సరికి 10-17తో టైటాన్స్ వెనకబడింది. విరామం తర్వాత కూడా అదే ఆటతీరు ప్రద ర్శించిన టైటాన్స్ 26వ నిమిషంలో మరోసారి ఆలౌటై 13-24తో ఓటమి దిశగా సాగింది. అభిషేక్ సింగ్ (10) రెండు పాయింట్లు తెచ్చినంతో మరో మూడు నిమిషాల ఆట మిగిలి ఉండగా 30-19తో ముంబా ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో టైటాన్స్ పరాజయం ఖాయమైంది. ఐతే చివర్లో టైటాన్స్ పుంజుకొని వరుసగా పాయింట్లు రాబట్టినా అప్పటికే ఆలస్యమైంది. టైటాన్స్ చివరి నిమిషంలో ముంబాను ఆలౌట్ చేసేలా కనిపించింది. తెలివిగా ఆడిన ముంబా ఎలాంటి అవకాశం ఇవ్వలేదు.

బుల్స్ జోరు: పట్నా పైరేట్స్, బెంగళూరు బుల్స్ మధ్య జరిగిన మ్యాచ్ మజాను అందించింది. హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో బెంగళూరు 34-32తో పట్నా పైరే ట్స్‌ను ఓడించింది. బెంగళూరు తర ఫున రైడింగ్‌లో పవన్ షెరావత్ (9), ట్యాక్లింగ్‌లో అమిత్ షెరోన్ (5) సత్తాచాటారు. పట్నా జట్లులో పర్దీప్ నర్వాల్ (10), మహమ్మద్ ఇస్మాయిల్ (9) మెరిశారు. మ్యాచ్ ఆరంభంలో 5-1తో ఆధిక్యం సాధిం చిన బెంగళూరు ఆధిపత్యం చలాయించింది. త్వరగానే పుంజుకొన్న పైరేట్స్ 17-13తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఓ దశలో 22-16తో ఆ జట్టు గెలిచేలా కనిపించింది. కానీ పవన్ మాయ చేసి తన జట్టుకు అది క్యాన్స్లు అందించాడు. చివరి రెండు నిమిషాల ఆట ఉండగా బెంగళూరు 34-31తో నిలిచింది. అదే ఉపులో మ్యాచ్ సొంతం చేసుకుంది.

ప్రో కబడ్డీలో ఈనాడు

బెంగళూరు × గుజరాత్ (రా.7.30 నుంచి)

టైటాన్స్ × తలైవాస్ (రా.8.30 నుంచి)

● శివమ్ స్వర్ణం

దిల్లీ: ప్రెసిడెంట్స్ కప్ బాక్సింగ్ టోర్నీలో స్వర్ణం సాధించిన భారత తొలి బాక్సర్‌గా శివ థాపా రికార్డు సాధించాడు. 63 కిలోల విభాగంలో ఫైనల్ చేరిన అతడు పోటీ లేకుండానే పసిడి నెగ్గాడు. గాయం వల్ల ప్రత్యర్థి జాకీర్ సమీయుల్లీన్ (కజకిస్థాన్) వైదొలగడంతో శివమ్ పతకం సొంతమైంది. ఈ టోర్నీలో భారత్ రజతం సహా రెండు కాంస్యాలు కూడా గెలిచింది.

● భార్య కోసం నిబంధనలు మీరాడు!

దిల్లీ: ప్రపంచకప్ సందర్భంగా ఒక భారత సీని యర్ క్రికెటర్ చర్యలపై బీసీసీఐ దృష్టి సారించింది. నిబంధన ప్రకారం ప్రపంచకప్‌లో 15 రోజుల మాత్రమే క్రికెటర్లు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉండేందుకు వీలుంది. ఒక సీనియర్ ఆటగాడు కెప్టెన్, కోచ్‌కు సమాచారం ఇవ్వకుండా ప్రపంచకప్ జరిగిన అన్ని రోజులు భార్యతోనే కలిసి ఉన్నాడు.

హిమ పాంచ్ పటాకా

ఒకే నెలలో ఐదో స్వర్ణం కైవసం

ప్రేగ్: భారత స్టార్ అథ్లెట్ హిమదాస్ అద్భుత ప్రద ర్శన కొనసాగుతోంది. ఈ వరుసల తార నెల వ్యవ ధిలో ఐదో అంతర్జాతీయ స్వర్ణాన్ని ఖాతాలో వేసుకుంది. శనివారం చెకోస్లవేకియాలో జరిగిన అథ్లెటిక్ మీట్‌లో 400 మీటర్ల పరుగులో హిమ 52.09 సెకన్లలో లక్ష్యాన్ని చేరి పసిడి ఎగరేసుకుపోయింది. ఈ సీజన్లో 400 మీ పరుగులో హిమకు ఇదే ఉత్తమ టైమింగ్. అయితే పసిడి గెలిచిన సెప్టెంబర్‌లో జరిగే ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించే అవకాశాన్ని హిమ త్రుటిలో కోల్పోయింది. ఆమె అర్హత ప్రమా ణాన్ని (51.80 సె) అందుకోలేక పోయింది.

కుర్రాళ్లను సానపట్టాలి...

జెఫ్ థాంప్సన్

ఐసీసీ ప్రపంచకప్‌లో జోటుచేసుకున్న అంపైరింగ్ తప్పి దాలు చరిత్రలో మచ్చగా మిగిలిపోతాయి. ఫైనల్ జరిగి వారం అవుతున్నా, ఇంకా తుది ఫలితాన్ని జీర్ణించుకోలేకపో తున్నా, కిరీట్ ఎన్నో ఉత్కంఠభరిత మ్యాచ్‌లు అడాను. కానీ ఇంతటి తప్పిదాలు చోటుచేసుకున్న మ్యాచ్ చూడలేదు. ఆ రోజుల్లో సాంకేతికత లేదు హుర్రిగా అంపైర్ మీదే ఆధారపడే వాళ్లం. ఇప్పుడు టెక్నాలజీ ఇంతగా అందుబాటులో ఉన్నా తప్పులు దొర్లుతున్నాయి. ఫైనల్‌కు అంపైరింగ్ చేసిన ధర్మసేన, ఎరాస్మస్‌లూ తమ నిర్ణయాల పట్ల చింతిస్తూ ఉండొచ్చు. మ్యాచ్ అధికారులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే విషయంలో బేసిక్ మరిన్ని నిబంధనలు రూపొందించాలి. కప్ ఇంగ్లాండ్ గెలుచ్చుందని ఊహించినా.. న్యూజిలాండ్ నెగ్గాలని కోరుకున్నా, బౌండరీలు పలితాన్ని నిర్ణయిస్తాయని రెండు జట్లు ఊహించలేదు. భారత్ విషయానికొస్తే మిడిలార్డర్ సమస్యలను పరిష్కరించుకోవాలి. యువ ఆటగాళ్లు శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్, మనీష్ పాండే, దీపక్ చాహర్ లాంటి కుర్రాళ్లను టీమ్ ఇండియా సానపట్టాలి.



గడ్డి పోచకూ నోచుకోలేక...

- పచ్చిగడ్డి కొరతతో గ్రాసం దిగుమతి
- పశువులు ఒట్టిపోయి తగ్గుతున్న పాల దిగుబడి
- సాగు అనుబంధ రంగాల్లో సందిగ్ధ పరిస్థితి

'ఈనాడు' ప్రత్యేక ప్రతినిధులు

రాష్ట్రంలో పాడి పరిశ్రమ కళ తప్పింది. మూగజీవాలకు తినేందుకు మేత దొరక్క.. నిర్వహణ భారంగా మారింది. మే, జూన్ నెలల్లో పాల దిగుబడి సాధారణంగా తగ్గుతుంది. వానాకాలం రాగానే తిరిగి ఊపందుకుంటుంది. ఈ ఏడాది ఇప్పటికీ పరిస్థితి చక్కబడలేదు. విజయ డెయిరీ పరిధిలో మే నెలాఖరుకు రోజుకు 4.5 లక్షల లీటర్ల పాలు సేకరించేవారు. అలాంటిది మే, జూన్ రెండు నెలల్లో రోజుకు 2 నుంచి 2.7 లక్షల లీటర్ల పాలు డెయిరీలకు వచ్చాయి. నార్మూల్, ముల్కనూరు, కరీంనగర్ డెయిరీల్లో గడ్డి పరిస్థితులు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో పశువుల విక్రయాలు పెరుగుతుండటంతో వాటి ధరలు తగ్గిపోతున్నాయి. నాలుగు నెలల క్రితం రూ.60 వేలు పలికిన ఓ మోస్తరు పశువు ధర సగానికి పడిపోయింది. ఆర్నెల్లుగా 16 జిల్లాల పరిధిలో 70 మండలాల్లో గడ్డికి కొరత ఏర్పడింది. పశుసంవర్ధక శాఖ అధికారుల అంచనా ప్రకారం నల్గొండ, రంగారెడ్డి, యాదాద్రి జిల్లాల్లో గడ్డి పరిస్థితి కనిష్ఠంగా నల్గొండలో 18 మండలాలు, రంగారెడ్డిలో 16, యాదాద్రిలోని 13 మండలాల్లో మేత దొరకలేదు. మంచిర్యాలలో ఐదు మండలాలు, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో మూడు మండలాలు, భూపాలపల్లి, మహబూబాబాద్, సిరిసిల్ల జిల్లాల్లో రెండు మండలాల్లోనూ ఇదే దుస్థితి కనిపించింది.

పాడి ఆవుకు కాడి కట్టి...

ఆర్థిక ఇబ్బందులతో ఒక ఎద్దును అమ్ముకున్నాడు ఈ రైతు. ఎంతో కొంత పంట వేద్దామని.. తప్పని పరిస్థితుల్లో పాడి ఆవుకు కాడి కట్టాడు. మహబూబ్‌నగర్ జిల్లా రింగవల్లి తండాలోనిదీ దృశ్యం. ఆర్థికంగా కుటుంబాన్ని నెట్టుకొచ్చేందుకు రైతులు చేతిలో ఉన్న ఎద్దులను అమ్మేసుకుంటున్నారు. సాగుపై ఆశ చావక ప్రత్యామ్నాయం వెతుక్కుంటున్నారు.

రాష్ట్రంలో మూగజీవాల సంఖ్య	ఈ ఏడాది జనవరి-జూన్ మధ్య గ్రాసం కొరత
3 కోట్లకు పైనే	1.5 లక్షల ఎంటీలు
జులై-డిసెంబరుల మధ్య కావాల్సిన గ్రాసం 111.27 లక్షల ఎంటీలు	

పశుపోషణ ఎలా?

ఇప్పటివరకు ఆర్థికంగా నిలబెట్టిన పాడి సంపద ప్రస్తుతం భారంగా మారింది. ఆరెకరాల ఆసామిమైనా తీవ్ర వర్షాభావంతో ఒక్క గింజ కూడా విత్త లేకపోయాను. పాడితోనైనా బతుకు వెళ్లదీయాలని ఆసుకున్న రైతులకు పచ్చిగడ్డి కొరత ఎదురవుతోంది. దిక్కులేని పరిస్థితుల్లో ఎండుగడ్డిని దూర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ఒక్కో మోపునకు రూ.140 చెల్లిస్తున్నాం.

–ఎర్రగోని వెంకటేశ్, లింగోజిగూడెం, బోటుపల్లి మండలం యాదాద్రి జిల్లా

యాదాద్రి జిల్లాలో రైతులు నీళ్ల చేసిన ఎండు గడ్డి

సాగు విస్తీర్ణాన్ని బట్టి మేత అంచనా

పంట	వరి	జొన్న	మొక్కజొన్న	పెరుసెనగ	పప్పులు
ఒక హెక్టార్‌లో లభ్యత (మెట్రిక్ టన్నుల్లో)	2.50	4.00	4.00	1.25	1.25

బక్కచిక్కుతున్న గేదెలు



గ్రామ శివారుల్లో బీళ్లు ఎండిపోయాయి. మండుతున్న ఎండలకు పచ్చిగడ్డి అనవాలు లేకుండా పోయింది. ఆ వెంటనే వానాకాలం వచ్చినా వర్షాలు లేక గడ్డి మొలకెత్తలేదు. పశువులు గ్రాసానికి నోరెళ్ల బెడుతున్నాయి. వాటిని కాపాడుకోవడానికి ఎంతని గడ్డి కొనాలి. పాడి పశువులు పాలు ఇవ్వడం లేదు.

– నర్సా నాయక్, కొండయ్య, విఠాలాపూర్ జిల్లా

రాష్ట్రంలో మత్స్య సంపద

చేపలు సాగు చేస్తున్న చెరువుల సంఖ్య	2019-20 సంవత్సరంలో చేపల సాగు లక్ష్యం
21,569	80.69 కోట్ల పిల్లలు
ఏటా చేపల దిగుబడి	చేప పిల్లల పంపిణీ సమయం
2.94 లక్షల మెట్రిక్ టన్నులు	జులై-ఆగస్టు
మత్స్యకారుల కుటుంబాలు	ప్రస్తుత పరిస్థితి
దాదాపు 3 లక్షలు	చెరువుల్లో నీరు లేకపోవడంతో ఎదురుచూపుల్లో మత్స్యకారులు

జీళ్లచెరువులో చుక్కనీరు లేని ఊరచెరువు

చేపలు పెంచితేనే నా నోట్లోకి బుక్కెడు

పాలేరు జలాశయం నుంచి వచ్చే నీటితో ఏటా మా ఊరచెరువు జల కళ సంతరించుకుంటుంది. ఈ పాటికే నీళ్లు వచ్చేవి. గుత్తేదారులు పాటపాడుకుని చేపలు వేసేందుకు సిద్ధమయ్యేవారు. ఈ ఏడాది ఆ ఊసేలేదు. చేపల పెంపకానికి ఇప్పట్లెకే ఎవరూ రాలేదు. చెరువు కింద పొలాలు బీళ్లుగానే కనిపిస్తున్నాయి. నా నెల జీతం రూ.10 వేలు ఇచ్చేదెవరు?

–పుల్లయ్య, ఊరచెరువు కావలిదారు, జీళ్లచెరువు, బమ్మం జిల్లా

ఉపాధ్యాయుల ధర్నాలో మాట్లాడుతున్న కోదండరాం. పక్కన నేతలు

ఉద్యోగుల సంక్షేమంపై శ్రద్ధ లేని ప్రభుత్వం

తెజస అధ్యక్షుడు కోదండరాం విమర్శ

గన్‌పౌండ్, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వానికి కట్టడాల కూల్చివేతలపై ఉన్న శ్రద్ధ ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమంపై లేదని తెలంగాణ జన సమితి(తెజస) అధ్యక్షుడు కోదండరాం విమర్శించారు. సచివాలయం, శాసనసభ భవనాలు బాగున్నప్పటికీ నేలమట్టం చేసి కొత్తవాటిని నిర్మించాలనుకోవడం నిధులు వృథా చేయడమేనని అన్నారు. శనివారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో కోదండరాం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన రంగాలకు చెల్చించాల్సిన నిధులను అనవసర విషయాలకు ఖర్చు పెట్టి ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరిస్తోందన్నారు. ప్రాజెక్టుల విషయంలోనూ వేల కోట్ల రూపాయల అనవసర వ్యయాన్ని నివారిస్తే విద్యా రంగానికి కేటాయింపులు పెంచడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ఇవ్వవచ్చని తెలిపారు. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ.. న్యాయబద్ధంగా వ్యవహరించాల్సిన సర్కార్ గత ఏడేళ్లుగా 400 పై చిలుకు అంతర్ జిల్లా బదిలీల కోసం ఉపాధ్యాయులు ఎదురుచూస్తుంటే పలుకుబడి బదిలీలను ప్రభుత్వమే చేయడం అన్యాయమన్నారు. టీటీఎఫ్ నేత రామకృష్ణ మాట్లాడుతూ.. సీపీఎస్ అంశం రాష్ట్ర పరిధికి సంబంధించిన అంశం అయినప్పటికీ నిర్ణయం తీసుకోకుండా కేంద్రంపై నెట్టడం సరి కాదన్నారు. ధర్నాలో తెలంగాణ ఉర్దూ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మసూద్ అహ్మద్, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ నేతలు ముత్యాల రమేందర్, డి.సంజీవరావు, ఎస్.మల్లయ్య లక్ష్మణ్‌రాథోడ్, సింహాచలం, రాంబాబు, వినోద్, శ్రీనివాస్, బొక్కల ప్రభాకర్ పాల్గొన్నారు.

మహాధర్నాలో మాట్లాడుతున్న ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు భుజంగరావు, వేదికపై ఉపాధ్యాయ నాయకులు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- ఎస్‌టీయూ డిమాండ్
- ఇందిరాపార్కు వద్ద మహాధర్నా

కవాడిగూడ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు బి.భుజంగరావు డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో జరిగిన రాష్ట్రస్థాయి మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉపాధ్యాయులకు ఆశలు కల్పించి ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఉపాధ్యాయులనే జూనియర్ లెక్చరర్లుగా నియమిస్తామని ప్రకటించారని, కానీ ఆ ఊసెత్తడంలేదని ధ్వజమెత్తారు. బదిలీకోసారి హక్కుగా రావాల్సిన వీఆర్సీ జాడ లేదని వాపోయారు. భాగస్వామ్య పింఛను పథకం (సీపీఎస్) రాష్ట్ర పరిధిలో ఉన్నప్పటికీ కేంద్రంపై నెపం మోపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకొందని విమర్శించారు. తాజాగా సీపీఎస్‌కు కట్టుబడి ఉన్నామని, రాష్ట్రాల ఇష్టానికే వదిలేస్తున్నామని కేంద్రం స్పష్టం చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలతో పదోన్నతులు పొందకుండానే వేలాది మంది పదవీ విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెరాస ఎన్నికల ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసు 61 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. స్పెషల్ టీచర్లకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సదానందంగౌడ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, పిల్లలు లేరనే నెపంతో 4000 పాఠశాలలను మూసివేసేందుకు జరుగుతున్న కుట్రను తిప్పికొడతామని హెచ్చరించారు. మహాధర్నాలో నాయకులు బ్రహ్మచారి, బాలక్రిష్ణయ్య, శివశంకర్, ఎ.లక్ష్మణ్, నరేందర్‌రెడ్డి, పుష్పకుమార్, ప్రసూన, భార్గవి, 33 జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న బాల్క సుమన్

సామాజిక మాధ్యమాల్లో వార్తపై స్పందించిన సీఎం

- సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే సుమన్‌కు ఆదేశం

చెన్నూరు, జైపూర్– న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన ఓ వ్యక్తిపై సామాజిక మాధ్యమాల్లో వచ్చిన భూఆక్రమణ ఆరోపణలపై ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించారు. శనివారం చెన్నూరు మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోన్ చేసి సమస్యపై ఆరా తీశారు. బాధితులతో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సుమన్ తెలిపారు. అక్కడికి వచ్చిన బాధితులతో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం జిల్లా పాలనాధికారి భారతి హోళ్లికేరితో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సమస్య ఇదీ.. యాక్షగానం(గోర్లాల) వృత్తి చేసుకుంటూ జీవించే తమకు నర్సింగాపూర్ శివారులోని సర్వే నంబరు 102లో 40 ఎకరాల భూమిపై ఏళ్లుగా హక్కులు ఉన్నప్పటికీ రాజకీయ నాయకుల అండదండలను ఉపయోగించి బినామీ పేర్లతో సదరు వ్యక్తి తమకు అన్యాయం చేశారని వాపోయారు. దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

సైబర్ భద్రతకు త్వరలో కొత్త చట్టాలు

- లింగిక వేధింపులపై మరింత కఠినంగా వ్యవహరిస్తాం
- నేలాఖరుకల్లా పోలీస్ స్టేషన్లన్నీ అనుసంధానం
- తెలంగాణలో మతం పేరుతో సీట్లు గెలవలేదు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి

మల్లఖంబ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించిన విద్యార్థిని జన్నాబాయి పాటిల్‌ను అభినందిస్తున్న కిషన్‌రెడ్డి. చిత్రంలో జస్టిస్ నరసింహారెడ్డి

నూతన విద్యావిధానం రూపకల్పనకు కేంద్రం ప్రయత్నం

నారాయణగూడ, న్యూస్‌టుడే: ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతన విద్యావిధానం రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ నారాయణగూడలోని కేశవ స్మారక విద్యాసంస్థల వ్యవస్థాపక దినోత్సవానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో రెండుసార్లు విద్యా విధానంలో మార్పులు చేర్పులు జరిగాయన్నారు. ప్రస్తుతం వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావిధానాన్ని తీసుకురావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని కిషన్‌రెడ్డి చెప్పారు. ఇదివరకు భారతీయులు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లేవారని.. రాబోయే రోజుల్లో విదేశీయులే ఇక్కడికి వచ్చి చదువుకునేలా విద్యావిధానంలో మార్పులు తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం ప్రారంభించిందని చెప్పారు. ఈ సందర్భంగా మల్లఖంబ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించిన ఇంటర్ విద్యార్థిని జన్నాబాయి పాటిల్‌ను, వివిధ విభాగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో కేశవ స్మారక విద్యా సంస్థల ఛైర్మన్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి, శ్రీధర్‌జీ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు–హైదరాబాద్: ఉగ్రవాదం, మహిళల భద్రత దేశం ముందున్న అతిపెద్ద సవాళ్లని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సైబర్ ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు, సైబర్ భద్రత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకురాబోతుందని వెల్లడించారు. లైంగిక వేధింపుల చట్టాలను మరింత కఠినతరం చేస్తోందని తెలిపారు. ఎఫెఐఆర్ నమోదు కాగానే ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ మంత్రిత్వ కార్యాలయంలో తెలిసేలా దేశంలోని అన్ని పోలీస్‌స్టేషన్లను ఆన్‌లైన్‌తో అనుసంధానం చేసే ప్రక్రియ ఈ నెలాఖరుకు పూర్తవుతుందని చెప్పారు. పోలీసుశాఖ ఆధునికీకరణ, సైబర్ భద్రత తదితర అంశాల్లో రాష్ట్రాలతో కేంద్రం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలి సారి శనివారం ఆయన హైదరాబాద్‌లో విలేకరులతో సమావేశమయ్యారు. పార్టీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావుతో కలిసి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

ఉగ్రవాదానికి హైదరాబాద్ అడ్డాగా మారిందని అనలేదు

"జమ్మూకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు, మహిళల భద్రత, కౌంటర్ టెర్రరిజం వంటి కీలక బాధ్యతలు నాకు అప్పగించారు. నిత్య విద్యార్థిలా హోంశాఖను అధ్యయనం చేస్తున్నా. వివిధ రాష్ట్రాల్లో పరిస్థితులు తెలుసుకుంటున్నా. వామపక్ష తీవ్రవాదంపై ఆయా రాష్ట్రాలే చర్యలు తీసుకుంటాయి. కేరళే అదనపు బలగాల వంటి అంశాల్లో కేంద్రం సహకరిస్తుంది. పాస్‌పోర్టు, వీసా లేకుండా హైదరాబాద్ సహా దేశంలో ఆక్రమణ ఉంటున్న విదేశీయులను వారి దేశాలకు పంపిస్తాం. ఉగ్రవాదానికి హైదరాబాద్ అడ్డాగా మారిందని నేను అనలేదు. ఇక్కడి యువత ఐసీఎస్‌కి ఆకర్షితులవుతున్నారని, సరక్షిత ప్రాంతంగా, ఉగ్రవాదుల్ని తయారు చేసే ఒక కేంద్రంగా ఉందనే అన్నా" అని కిషన్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

తెరాస పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

2023లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలని యువత, మహిళలు, వృద్ధి సాధనలు కోరుకుంటున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. "సారీ.. కారు.. పద హరు.. దిల్లీ సర్కారు" నినాదంతో లోక్‌సభ ఎన్నికలకు వెళ్లిన తెరాసను ప్రజలు 9 సీట్లకే పరిమితం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రజల నిర్ణయం ప్రకారమే ఫలితాలు వస్తాయి. తెరాస ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చడానికే సీఎం కేసీఆర్ భాజపాపై విమర్శలు చేస్తున్నారు. తెలంగాణలో భాజపా 4 ఎంపీ సీట్లను మతం పేరుతో గెలవలేదు. అభివృద్ధి ఎజెండాతోనే ప్రజల్లోకి వెళ్లాం. ఓవైసీ సోదరుల్ని చెరోవైపు కూర్చోబెట్టుకునే ముఖ్యమంత్రి మతం గురించి ఎలా మాట్లాడతారు? భాజపాను విమర్శించే నైతిక హక్కు సీఎంకు లేదు" అని దుయ్యబట్టారు.

గవర్నర్ నరసింహన్‌తో కిషన్‌రెడ్డి భేటీ

ఈనాడు,హైదరాబాద్: గవర్నర్ నరసింహన్‌తో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి సమావేశమయ్యారు. శనివారం మధ్యాహ్నం రాజ్‌భవన్‌కు వెళ్లిన కిషన్‌రెడ్డి గవర్నర్‌తో దాదాపు 20నిమిషాలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నరసింహన్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ సమావేశం మర్యాదపూర్వకంగానే జరిగిందని కేంద్ర హోంశాఖవర్గాలు తెలిపాయి. ఐటిరెయిడ్స్ విభాగం దీనిగా ఉన్న సమయంలో ఈ అనుభవాలను గవర్నర్ పంచుకున్నట్లు సమాచారం. హోంశాఖకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. గవర్నర్ నరసింహన్ ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు హోం మంత్రిత్వశాఖ కార్యాలయానికి వెళ్లి కిషన్‌రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే.

శనివారం హైదరాబాద్‌లోని నీటిపారుదలశాఖ ప్రధాన కార్యాలయం ఎదుట పంటావార్పుతో నిరసన తెలుపుతున్న ఆరోజోన్‌కు చెందిన ఆ శాఖ ఇంజినీర్లు

ప్రభుత్వ ఉత్తర్వుల అమలు కోరుతూ నీటిపారుదల ఇంజినీర్ల 'పంటావార్పు'

ఈనాడు, హైదరాబాద్: నీటిపారుదల శాఖలో ఇంజినీర్ల పదోన్నతులు, అపరిష్కృతంగా ఉన్న నిర్దిష్ట వేతన నిర్ణయం సమస్యలను పరిష్కరించాలని డిక్లాత ఇంజినీర్ల సంఘం నాయకుడు రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పదోన్నతులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీచేసినా అమలో నిర్లక్ష్యం చోటు చేసుకుంటోందన్నారు. పదోన్నతుల అమలుకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులను అమలు చేయడంలో ఒకరోజుకు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనటం ఆరోజోన్‌కు చెందిన ఇంజినీర్లు శనివారం నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయం ఎదుట 'పంట వార్పు' నిర్వహించి నిరసన తెలిపారు. ఆరోజోన్ ఇంజినీర్లకు తమఎసీసీలు, సీతలు, ఎస్‌కే స్థానాలు దక్కుకుంటూ జీవోల అమలుకు మోకాలడ్డుపడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. జీవోల అమలుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనుకూలంగా ఉన్నా కొందరి స్వార్థం మూలంగా వేలాది మంది ఇంజినీర్లు పదోన్నతులకు దూరమై నష్టపోతున్నారని అన్నారు. హైదరాబాద్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ.. పదేళ్లేళ్లుగా పదోన్నతులు, నిర్దిష్ట వేతన నిర్ణయం లేకుండా వేలాది మంది ఇంజినీర్లు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా జోన్ ఐదు, ఆరుల మధ్య అసమతుల్యత ఉండటం సరికాదని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుపై అమలు నిలిపివేత ఆదేశాలు తీసుకొచ్చి కొందరు తీరని అన్యాయం చేస్తున్నారని డిక్లాత ఇంజినీర్ల సంఘం ఆసోసియేట్ అధ్యక్షుడు రాంరెడ్డి అన్నారు. కార్యక్రమంలో మెంకట రంగారెడ్డి, చక్రధర్, రమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షులుగా, కె.ధర్మ కార్యదర్శులుగా అధ్యక్షులుగా హైదరాబాద్ ఇంజినీర్ల సంఘం ఆడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు.

ఆరోజోన్ ఇంజినీర్లకు అన్యాయం జరిగిందని నిరసనలు తెలపడంపై ట్రైగర్ ఆసోసియేషన్ ఒక ప్రకటనలో ఖండించింది. సీనియారిటీ, పదోన్నతుల సమస్య పరిష్కారానికి సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే, బఫాస అధ్యక్షుడు వెంకటేశంతో కమిటీని ఏర్పాటు చేశారని తెలిపింది. పదోన్నతుల సమస్యను కమిటీ పరిష్కరించాలని ఆసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి వేణు, శ్రీధర్ కోరారు.

సవరణ బిల్లు స.హ చట్టానికి చావు దెబ్బ

మాడభూషి శ్రీధర్

ఈనాడు, దిల్లీ: సమాచార హక్కు చట్టం సవరణ బిల్లు-2019 ఆ చట్టానికి చావు దెబ్బ అని కేంద్ర సమాచార మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పార్లమెంట్ సభ్యులకు ఆయన ఓ లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల కమిషనర్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఉన్నంత స్వతంత్రత సహ కమిషనర్లకు ఉండన్నారు. సవరణ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే కమిషనర్ల పదవీ కాలానికి ఉన్న నిర్దేశిత సమయం తొలగిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుత చట్టం ప్రకారం కమిషనర్లు కేబినెట్ కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులకు ఏ అంశంపైనైనా సమాచారం తెలపమని ఆదేశించే హక్కు ఉందని తెలిపారు. ఇప్పుడున్న చట్టంలోనే విదేయులైన మాజీ అధికారులతో కమిషనర్ పోస్టులు భర్తీ చేసే అధికారం ఉందని, సవరణ బిల్లు ఆమోదం పొందితే ప్రధాన సమంత్రులు, ముఖ్యమంత్రులు పూర్తిగా తమకు లొంగి ఉండేవారిని కమిషనర్లుగా నియమిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఈ బిల్లును వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అక్షర సంపాదకులే తరతరాలు గుర్తుంటారు

- గోరాశాస్త్రి శత జయంతి వేడుకల్లో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: చాలా మంది సంపదను రూపాయల్లో లెక్కిస్తారని.. కానీ అక్షరాల్లో లెక్కించేవారినే తరతరాలుగా ప్రపంచం గుర్తుంచుకుంటుందని. అలాంటి వ్యక్తి గోరాశాస్త్రి అని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఆయన ఆంగ్లంలో, తెలుగులో ఒకే శైలితో సంపాదకీయాలు రాసిన సవ్యసాచి అని శ్లాఘించారు. సాహిత్య అకాడమీ, వయోధిక పాత్రికేయ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన గోరాశాస్త్రి శతజయంతి వేడుకల్లో ఉపరాష్ట్రపతి మాట్లాడారు. గోరాశాస్త్రి, తాపీ ధర్మారావు తదితరుల చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలన్నారు. కార్యక్రమంలో బాగంగా ఉపరాష్ట్రపతి.. సాహిత్య అకాడమీ.. గోరాశాస్త్రి చిత్రంతో ముద్రించిన పుస్తకాన్ని, వినాయకుడి వీణ అనే మరో పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాస రావు, వయోధిక పాత్రికేయ సంఘం అధ్యక్షులు జీఎస్ వరదాచారి, తెలుగు సలహా మండలి, సాహిత్య అకాడమీ సంచాలకులు కె. శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోరాశాస్త్రి శతజయంతి వేడుకలలో వెంకయ్యనాయుడు

గోరాశాస్త్రి తన సుదీర్ఘంగా ప్రసంగించారు. అందులో అనేక చెణుకులను, చమత్కారాలను జోడించారు. అవి..

రాజకీయ పార్టీలో ఎవరు? ఎప్పుడు? ఎక్కడ?

నేడు దేశంలో రాజకీయం నవ్వులాటగా మారింది. పార్టీల్లో ఎవరు ఎప్పుడు ఎక్కడుంటారనే విషయం వారికే తెలియదు. మనకూ తెలియదు. మొన్న టీవీలో ఒకరు మాట్లాడుతూ పాత పార్టీ గుర్తులు బై అన్నారు. రాజకీయం అంత నవ్వులాటగా తయారైంది. రైళ్లు, బస్సుల రాకపోకలట్లా రాజకీయపార్టీలో ఎవరు? ఎక్కడ? ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అని పెడితే బాగుంటుంది.

ప్రభుత్వ ఉద్యోగం.. ఇదీ వాస్తవం

ప్రభుత్వ ఉద్యోగం అంటే బాధ్యతలేనిదని చాలా మంది అర్థిస్తాం. అది వాస్తవం కాదు. చిన్నదైనా సరే ప్రభుత్వ ఉద్యోగంలో చేరితే వెళ్లిన వెళ్లకున్నా జీతం వస్తుందనే భావన ఉంది. కానీ పరిస్థితులు మారుతున్నాయి. ప్రైవేటు రంగం దాని స్థానం ఆక్రమిస్తోంది. ప్రతిభ ఉన్నవారికే అవకాశాలు లభిస్తున్నాయి.

'సూపర్ 30' సినిమా అద్భుతం..

తాజాగా సూపర్ 30 చిత్రం చూశాను. ఎంతో అద్భుతంగా ఉంది. గణితశాస్త్ర ఉపాధ్యాయుడు సొంతంగా డబ్బులు ఖర్చుచేసి పేద పిల్లల్ని ఉన్నత చదువులు చదివిస్తాడు. కార్పొరేట్ సంస్థలు ఆయనను డెబ్బొక్కొడ్డాడికి చూస్తాయి. వాటిని తట్టుకొని పేద పిల్లలకు మంచి భవిష్యత్తునిస్తాడు. ఈసినిమా నన్ను ఉద్వేగానికి గురిచేసింది.

వయోధిక కాదు.. పరిపక్వ

వయోధిక పాత్రికేయుల సంఘం అని చదవడానికి ఇబ్బందిగా ఉంది. తెలుగు కాకున్నా పరిపక్వ అని పిలుస్తాను. కొద్ది రోజుల్లో నాదీ ఇదే పరిస్థితి కాబట్టి ఇలా పిలవాల్సి వస్తోంది.

EDUCATION
★ Ag.BSc. Seats Available in ICAR Colleges @ Maharastra. ✆ 7993680148
★ Agri (B.Sc) Seats Available @ Hyd. ✆ 7337393909, 9951664202.

నెలరాజు అందిన రోజు

యాభై ఏళ్ల కిందట మానవాళి చరిత్రలో ఓ అద్భుతం చోటు చేసుకుంది. అమెరికా వ్యోమగాములు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్ ఆల్డ్రిన్‌లు రోదసిలో ప్రయాణించి 3.85 లక్షల కిలోమీటర్ల దూరంలోని చంద్రుడి ఉపరితలంపై 1969 జులై 20న దిగారు. ఆ అద్భుత ఘట్టాన్ని నాడు ఏకంగా ప్రపంచవ్యాప్తంగా 60 కోట్ల మంది టీవీల ద్వారా వీక్షించారు. "ఇది మానవుడికి ఒక చిన్న అడుగు. మానవాళికి మాత్రం ఓ పెద్ద ముందడుగు" అంటూ ఆర్మ్‌స్ట్రాంగ్‌చేసిన ప్రకటన ప్రపంచాన్ని ఉర్రూతలూగించింది.

అపోలో-11 వ్యోమగాములు సేకరించిన శిలలో కనుగొన్న ఓ ఖనిజానికి ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్, కొలిన్స్ పేర్లతో ఆర్మాల్‌కోలైట్‌గా నామకరణం చేశారు.

1961: అప్పటికి అమెరికా, సోవియట్ యూనియన్ మధ్య జోరుగా ప్రచ్ఛన్న యుద్ధం సాగుతోంది. అంతరిక్ష రంగానికీ అది పాకింది. భూ కక్ష్యలోకి తొలి ఉపగ్రహ ప్రయోగం.. రోదసిలోకి తొలి మానవుడిని పంపడం.. ఇలా అనేక అంశాల్లో రష్యాదే పైచేయిగా ఉండటంతో అమెరికాకు అవమానకర పరిస్థితి తలెత్తింది. దీన్ని అధిగమించడానికి అనేక ఆలోచనలు చేసింది.

1961 మే 25: నాటి అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీ చారిత్రక ప్రకటన చేశారు. "ఈ దశాబ్దం ముగిసేలోగా చంద్రుడిపైకి మానవుడిని దింపి, అతడిని క్షేమంగా భూమికి తీసుకురావాలన్న లక్ష్యానికి ఈ దేశం ప్రతిజ్ఞ బూనాలన్నదే నా ఉద్దేశం" అంటూ జాతిని చేరే లక్ష్యాన్ని నిర్దేశించారు.

అంతే.. వేల మంది శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు దీనిపై శ్రమించారు. అమెరికా ప్రతిష్ఠను నిలబెట్టడానికి మేధస్సును మథించారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. జాబిల్లికి అమెరికా వ్యోమగాముల పాద ముద్రలు పడేలా చేశారు. సోవియట్ యూనియన్‌పై తిరుగులేని ఆధిపత్యాన్ని సొంతంచేసుకున్నారు. 'అపోలో' పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు భారీగా ఖర్చయింది.

1969 జులై 20న అపోలో-11 యాత్రలో భాగంగా నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్ ఆల్డ్రిన్‌లు జాబిల్లిపై కాలుమోపారు.

జాబిల్లి ఉపరితలం నుంచి హడావుడిగా వెళ్లిపోవాల్సిన పరిస్థితి వస్తే భూమిపై పరిశీలన కోసం ఆర్మ్‌స్ట్రాంగ్ కొన్ని చిన్నపాటి రాళ్లు, మట్టిని తన స్పేస్‌సూట్‌లోని జేబులో ఉంచుకున్నారు.

పయనం ఇలా..

1969 జులై 16న ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్, కోలిన్స్‌లు ఫ్లోరిడాలోని కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి భారీ శాటర్న్-5 రాకెట్ ద్వారా నింగిలోకి దూసుకెళ్లారు.

జులై 19: అపోలో-11 జాబిల్లి కక్ష్యలోకి ప్రవేశించింది.

జులై 20: ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్‌లు 'ఈగిల్ లూనార్ మాడ్యూల్'లోకి ప్రవేశించారు. అది 'కొలంబియా' అనే కమాండ్ సర్వీస్ మాడ్యూల్ నుంచి విడిపోయింది. కోలిన్స్ కమాండ్ మాడ్యూల్‌లోనే ఉంటూ చంద్రుడి కక్ష్యలోనే కొనసాగారు.

- ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్‌లు ఈగిల్ మాడ్యూల్‌లో జాబిల్లి ఉపరితలం దిశగా కిందకు దిగగారంభించారు.
- 13 నిమిషాల పాటు పయనించి, చంద్రుడి నేలకు చేరువైంది. 'ట్రాంక్విలిటీ బేస్' వద్ద దిగింది.
- దిగేటప్పటికి ఈ ల్యాండర్‌లో 30 సెకన్లకు సరిపోయేంత ఇంధనం మాత్రమే మిగిలి ఉంది.
- ఈగిల్ తలుపు తెరుచుకొని తొలుత ఆర్మ్‌స్ట్రాంగ్ బయటకు వచ్చారు. ఒక చిన్న నిచ్చెన ద్వారా కిందకి దిగారు.
- 20 నిమిషాలకు ఆల్డ్రిన్ బయటకు వచ్చారు.
- జాబిల్లి ఉపరితలంపై పరికరాలను ఉంచారు. అమెరికా జెండాను పాతారు. మట్టి, శిలలను సేకరించారు. నాటి అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌తో మాట్లాడారు.
- జాబిల్లిపై 21.5 గంటల పాటు గడిపాక వ్యోమగాములు తిరుగు ప్రయాణమయ్యారు. జులై 24న కొలంబియా మాడ్యూల్ నిర్దేశిత రీతిలో పసిఫిక్ సాగరంలో పడింది.

చంద్రుడిపై ఫలకం

చంద్రుడిపై అపోలో-11 వ్యోమగాములు ఒక ఫలకాన్ని ఉంచారు. దానిపై "భూమి నుంచి వచ్చిన మానవులమైన మేము చంద్రమండలంపై క్రీస్తు శకం 1969 జులైలో తొలి సారిగా కాలుమోపాం. మానవాళి కోసం మా ఈ శాంతి యాత్ర" అని దానిపై రాసి ఉంది.

- అంతరిక్ష యాత్రలోను, శిక్షణ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వ్యోమగాముల పేర్లతో కూడిన స్మారక చిహ్నాలూ ఉండాయి.

- ఈనాడు ప్రత్యేక విభాగం



జాబిల్లిపై ల్యాండింగ్‌ను నమోదు చేయాల్సిన బాధ్యత ఆర్మ్‌స్ట్రాంగ్‌దే. అందువల్ల ఆయనే ఎక్కువ ఫొటోలు తీశారు. ఫలితంగా అపోలో-11 చిత్రాల్లో ఎక్కువగా ఆల్డ్రిన్ కనిపిస్తారు.

- **2.5 గంటలు:** మాడ్యూల్ వెలుపల ఆర్మ్‌స్ట్రాంగ్ గడిపిన సమయం
- **3300 అడుగులు:** జాబిల్లిపై ఆర్మ్, ఆల్డ్రిన్‌లు నడిచిన దూరం
- **60 మీటర్లు:** ల్యాండింగ్ ప్రదేశానికి ఇంత దూరంలో ఉన్న ఒక భారీ బిలాన్ని సందర్శించారు
- **21.55 కిలోలు:** చంద్రుడి ఉపరితలం నుంచి అపోలో-11 వ్యోమగాములు తీసుకరిచిన శిలలు

మళ్లీ జాబిల్లిపైకి

చంద్రుడిపైకి మళ్లీ మానవులను పంపాలని అమెరికా నిర్ణయించుకుంది. ఈసారి అక్కడికి తొలి మహిళను పంపాలనుకుంటోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ మేరకు లక్ష్యాన్ని నిర్దేశించారు. జాబిల్లి మీదకు 2024లోను, అంగారకుడిపైకి 2033లోను యాత్ర చేపట్టాలని అమెరికా ప్రభుత్వం పేర్కొంది.

4 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

- యూపీకి ఆనందీబెన్, ఎంపీకి లాల్‌జీ టాండన్ బదిలీ
- పశ్చిమబెంగాల్, త్రిపుర, నాగాలాండ్, బిహార్‌లకు కొత్తవారు

ఈనాడు, ఢిల్లీ: దేశంలో నాలుగు రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం కొత్త గవర్నర్లను నియమించింది. ఇందులో నలుగురు కొత్తవారు కాగా, ఇద్దరు వేరే రాష్ట్రాలకు బదిలీ అయ్యారు. వీరిలో అయిదుగురికి రాజకీయ నేపథ్యం ఉండగా.. ఒకరు మాజీ ఐపీఎస్ అధికారి. ఈనెల 15న గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లకు, 16న ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు కొత్త గవర్నర్లు నియమితులైన సంగతి తెలిసిందే. వీరితో కలిపి కొత్తగా నియమితులైన వారి సంఖ్య 10కి చేరింది. వచ్చే ఆగస్టులో ఐదేళ్ల పదవీకాలం పూర్తిచేసుకోబోతున్న వారిలో గోవా, మహారాష్ట్ర గవర్నర్లు ముదులాసిన్హా, సీ.హెచ్.విద్యాసాగర్‌రావు ఉన్నారు. సెప్టెంబరులో కర్ణాటక, కేరళ, రాజస్థాన్ గవర్నర్లు వజుభాయి వాలా, జస్టిస్ పీ.సదాశివం, కల్యాణ్‌సింగ్‌ల పదవీకాలం కూడా ముగియనుంది. తెలంగాణ గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ పదవీకాలం జూన్ 2తోనే ముగిసినప్పటికీ.. త్వరలోనే వీరి స్థానంలో కొత్తవారిని నియమించే అవకాశం ఉందొచ్చని హోంశాఖ వర్గాలు తెలిపాయి.

తాజా నియామకాలు..

- పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా రాజస్థాన్ మాజీ ఎంపీ, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది **జగ్‌దీప్ ధంఖడ్** నియమితులయ్యారు. 1990-91లో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఉపమంత్రిగా పనిచేసిన ఆయన 2003లో కాంగ్రెస్‌ను వీడి భాజపాలో చేరారు. ఇక్కడ గవర్నర్‌గా పనిచేస్తున్న కేశరీనాథ్ త్రిపాఠీ పదవీకాలం ఈనెల 24తో పూర్తికానుంది. కాగా కొత్త గవర్నర్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ట్వీటర్‌లో స్వాగతం పలికారు.

- త్రిపుర గవర్నర్‌గా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన భాజపా సీనియర్ నేత **రమేశ్ బైస్** నియమితులయ్యారు. 7 సార్లు ఎంపీగా గెలుపొందిన ఆయన 5 సార్లు కేంద్రమంత్రిగా పనిచేశారు. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న కప్తాన్‌సింగ్ సోలంకి పదవీకాలం ఈనెల 27తో పూర్తికానుంది.

- బిహార్ గవర్నర్‌గా యూపీకి చెందిన భాజపా నేత **ఫాగూ చౌహాన్**ను కేంద్రం నియమించింది. ఆయన 6 సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు.

- నాగాలాండ్‌కు ఇంటెలిజెన్స్ బ్యూరో విశ్రాంత ప్రత్యేక డైరెక్టర్ **ఆర్.ఎన్ రవి** గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయన 1976 కేరళ క్యాడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి. నాగా వేర్పాటువాద బృందం నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్‌తో జరిపిన చర్చల్లో ప్రభుత్వం తరువున మధ్యవర్తిగా వ్యవహరించారు. ఆ రాష్ట్ర పరిస్థితుల పట్ల ఆయనకు మెరుగైన అవగాహన ఉంది. ఇంతవరకు గవర్నర్‌గా ఉన్న పద్మనాభాచార్య ఐదేళ్ల పదవీకాలం ఈనెల 19తో పూర్తయింది.

- ఉత్తర్‌ప్రదేశ్‌కు మధ్యప్రదేశ్ గవర్నర్ **ఆనందీబెన్ పటేల్**ను మార్చు చేశారు. యూపీ గవర్నర్‌గా పనిచేస్తున్న రామ్‌నాయక్ పదవీకాలం ఈనెల 22తో పూర్తికానుంది.

- మధ్యప్రదేశ్‌కు భాజపా సీనియర్ నేత, **లాల్‌జీ టాండన్**ను బదిలీ చేశారు. గత ఏడాది ఆగస్టు 28నే ఆయన బిహార్ గవర్నర్‌గా నియమితులయ్యారు. కొత్త గవర్నర్లకు ముఖ్యమంత్రి కమల్‌నాథ్ అభినందనలు తెలిపారు.

సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం రాజీనామా

దిల్లీ: సీపీఐ ప్రధాన కార్యదర్శి పదవికి సురవరం సుధాకర్ రెడ్డి రాజీనామా చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. అనారోగ్య కారణాల వల్ల ఆయన ఈ పదవి నుంచి తప్పుకొన్నట్టు పేర్కొన్నాయి. 2012లో ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. ప్రధాన కార్యదర్శి పదవీ కాలం మూడేళ్లు కాగా, ఆయన వరుసగా మూడోదపా ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పదవీ కాలం ఇంకా రెండేళ్లు ఉన్నప్పటికీ ముందుగానే రాజీనామా చేశారు. ఆయన స్థానంలో రాజ్యసభ సభ్యుడు డి.రాజా (70) నియమితులు కానున్నారు. ఆయన పేరును పార్టీ జాతీయ సచివాలయం ఏకగ్రీవంగా ప్రతిపాదించింది. పార్టీ జాతీయ మండలి సమావేశం దీన్ని ఆమోదించాల్సి ఉంది.

నాలుగు రోజుల్లో ఆరుగురు అమర్‌నాథ్ యాత్రికుల మృతి!

శ్రీనగర్/జమ్ము: గత నాలుగురోజుల వ్యవధిలో ఆరుగురు అమర్‌నాథ్‌యాత్రికులు మరణించారు. దీంతో, ఈ ఏడాది వివిధ కారణాలతో అమర్‌నాథ్ యాత్ర సందర్భంగా మరణించిన వారి సంఖ్య 22కు చేరినట్టు అధికారులు శనివారం వెల్లడించారు. ఈ 22 మందిలో 18 మంది యాత్రికులు కాగా, ఇద్దరు స్వచ్ఛంద కార్యకర్తలు, ఇద్దరు భద్రతాసిబ్బంది ఉన్నట్టు వివరించారు. ఇదిలాఉండే, 4,094 మందితో శనివారం తాజాగా మరో యాత్రికుల బృందం జమ్ములోని భగవతి నగర్ బేస్‌క్యాంప్ నుంచి అమర్‌నాథ్‌కు బైలుదేరినట్టు అధికారులు తెలిపారు.

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

అతివేగానికి 9మంది విద్యార్థుల బలి

ముంబయి, సూన్‌డేటిమే: స్నేహితులందరూ కలిసి విహారయాత్రకు వెళ్లి రోజంతా ఉల్లాసంగా గడిపి తిరిగి వస్తుండగా వారిని మృత్యువు కబళించింది. మహారాష్ట్రలోని పుణె-శోలాపుర్ జాతీయ రహదారిలో జరిగిన ప్రమాదంలో తొమ్మిది మంది విద్యార్థులు మృతి చెందారు. పుణె శివార్లలో శనివారం తెల్లవారుజామున 2గంటలకు ఈ ఘోరం జరిగింది. పుణె జిల్లా దౌండ్ తాలూకాలోని యవత్ గ్రామానికి చెందిన 9మంది విహార యాత్రకు కారులో వెళ్లారు. సాయంత్రం తిరిగి ప్రయాణమయ్యారు. కందవారే వాస్తవ్యుడు రాగాన్నే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవటంతో కారు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న 9మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.

సిద్ధూ రాజీనామా ఆమోదం

చండీగఢ్: పంజాబ్ మంత్రివర్గానికి నవజోత్ సింగ్ సిద్ధూ చేసిన రాజీనామాను ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ శనివారం ఆమోదించారు. ఈ లేఖను అమరీందర్ తనకు పంపగానే గవర్నర్ వీపీ సింగ్ బద్నోర్ కూడా దాన్ని ఆమోదించారు. తనవద్ద ఉన్న కీలకశాఖలను తప్పించడంతో సిద్ధూ మనస్తాపానికి గురయ్యారు. తన అసంతృప్తిని రాహుల్, ప్రియాంకలకు తెలిపి, తర్వాత రాహుల్‌కు రాజీనామా లేఖ పంపారు. 14వ తేదీన దాన్ని ట్విటర్‌లోనూ ఉంచారు. 15న అమరీందర్ నివాసానికి ఆ లేఖను పంపించారు. దాన్ని ఆయన ఆమోదించారు.

అరెస్టు చేసినా మార్చేమీ లేదు

హఫీజ్ అరెస్టుపై అమెరికా వ్యాఖ్య

వాషింగ్టన్/ఇస్లామాబాద్: ముంబయి పేలుళ్ల సూత్రధారి హఫీజ్ సయీద్ అరెస్టుపై అమెరికా ప్రభుత్వం సందేహాలు వ్యక్తంచేసింది. గతంలోనూ సయీద్‌ను అరెస్టు చేసినా ఆయన ఉగ్రవాద కార్యకలాపాల్లో మార్చేమీ కనిపించలేదని అభిప్రాయపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సోమవారం సమావేశమవుతున్న నేపథ్యంలో అమెరికా అధికారవర్గాలు ఈ అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం.ట్రంప్ ఆహ్వానం మేరకు ఇమ్రాన్‌ఖాన్ అమెరికాలో సోమవారం నుంచి వర్యటించనున్నారు. గత నాలుగేళ్లలో పాకిస్థాన్ ప్రధానమంత్రి అమెరికా అధ్యక్షుడిని కలవడం ఇదే ప్రథమం. అయితే పాకిస్థాన్‌కు ఆర్థిక సహకారం అందించడాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేసే యోచన ఏదీ లేదని అధికారి ఒకరు వివరించారు. ఈ చర్చల్లో పాల్గొనేందుకు పాక్ ప్రధాని శనివారం అమెరికాకు బయలుదేరి వెళ్లారు.

ఇరాన్ అదుపులో భారతీయ నావికులు

- బ్రిటన్ నడిపే నౌకను స్వాధీనం చేసుకున్న ఇరాన్
- సిబ్బందిలో 18 మంది భారతీయులు

బిజినెస్, లండన్, దిల్లీ: బ్రిటన్ నడుపుతున్న చమురునౌక ఒకటి మత్స్యకారుల పడవను ఢీకొనడంతో దాన్ని ఇరాన్ స్వాధీనం చేసుకుంది. ఆ నౌకలో 18 మంది భారతీయులు సహా 23 మంది సిబ్బంది కూడా ఇరాన్ అదుపులో ఉన్నారు. స్టెనా ఇంపెరో అనే ఆ నౌక మత్స్యకారుల పడవను ఢీకొనగా, అందుకే దాన్ని స్వాధీనం చేసుకుని.. ప్రమాద కారణాలను దర్యాప్తు చేస్తున్నామని హార్మోజ్జాన్ ప్రావిన్స్ పోర్ట్ అండ్ మారిటైమ్ సంస్థ డైరెక్టర్ జనరల్ అల్లా మొరాద్ ఆఫిఫూర్ చెప్పారు. స్వీడన్‌లోని స్టెనా బల్క్ అనే సంస్థకు చెందిన స్టెనా ఇంపెరో నౌకలో 18 మంది భారతీయులతో పాటు ఫిలిప్పీన్స్, లాత్వియా, రష్యా దేశాలకు చెందిన సిబ్బంది ఉన్నారు. అంతర్జాతీయ సముద్రజలాల నిబంధనలను ఉల్లంఘించినందుకే నౌకను స్వాధీనం చేసుకున్నామని ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ప్రతినిధులు అన్నారు. ఈనెల మొదట్లో గ్రేస్ 1 అనే ఇరాన్ సూపర్‌ట్యాంకర్‌నను బ్రిటన్ స్వాధీనం చేసుకుంది. తమ నౌక విషయంలో జరిగినదానికి ప్రతీకారంగానే బ్రిటిష్ నౌకను స్వాధీనం చేసుకున్నట్టు ఇరాన్ తెలిపింది. అంతర్జాతీయ చట్టంలో ప్రతీకార నిబంధన గురించి తమకు బాగా తెలుసని ఇరాన్ గార్డియన్ కౌన్సిల్ అధికార ప్రతినిధి అబ్బాస్ అలీ కద్దూజ చెప్పారు. ఈ కౌన్సిల్ వ్యాఖ్యలను ఇరాన్ అధినేత అయతుల్లా అలీ ఖమేనై అభిప్రాయాలుగా భావిస్తారు.తమ నౌకను స్వాధీనం చేసుకోవడం ద్వారా ఇరాన్ ప్రమాదకరంగా వ్యవహరిస్తోందని బ్రిటన్ మండిపడింది. ఐరోపా ఆమోదయోగ్యం కాదు, నౌకామార్గ స్వేచ్ఛను తప్పనిసరిగా కొనసాగించాలని బ్రిటన్ విదేశాంగ శాఖ కార్యదర్శి జెరెమీ హంట్ అన్నారు. తాము సైనికచర్యల గురించి కాక.. దౌత్యపరమైన పరిష్కారానికే ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

త్వరగా విడిపించాలి: భారత్

నౌకలో ఉన్న భారతీయులను విడిపించేందుకు ఇరాన్‌ను సంప్రదిస్తున్నామని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రవీష్ కుమార్ చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకుంటున్నామని, ఇరాన్ ప్రభుత్వాన్ని సంప్రదిస్తూ.. భారతీయులను త్వరగా విడిపించాలని కోరుతున్నామని ఆయన తెలిపారు.

పాకిస్థాన్‌కు వలసపోనందుకే మూక దాడులు

సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అజాంఖాన్ సంచలన ప్రకటన

లఖ్‌నవూ: తరచూ వివాదాల్లో చిక్కుకొనే సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అజాంఖాన్ తాజాగా చేసిన మరో ప్రకటన సంచలనమైంది. దేశ విభజన తరవాత ముస్లింలు పాకిస్థాన్‌కు వలసపోకుండా ఇక్కడే ఉండాలని నిర్ణయించుకున్నందుకే ఇప్పుడు వారిపై మూకదాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ముస్లింలు భారతీను తమ దేశంగా భావించడం వల్లనే వారు ఇక్కడ స్థిరపడిపోయారన్నారు. జాతీయ నాయకులు మౌలానా ఆజాద్, నెహ్రూ, సర్దార్ పటేల్, గాంధీ తదితరులంతా ముస్లింలు పాకిస్థాన్‌కు వలస పోకుండా భారత్‌లోనే ఉండాలని విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. దేశంలో మూకదాడులు పెరగడం పై ఆయన అభిప్రాయాన్ని కోరగా ఇలా స్పందించారు.

కార్గిల్ అమరవీరులకు నివాళి అర్పిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

భూమ్మీద ఏ శక్తీ ఆపలేదు

కశ్మీరు సమస్యకు కచ్చితంగా పరిష్కారం • కార్గిల్ అమరులకు రాజ్‌నాథ్ నివాళి

శ్రీనగర్: కశ్మీరు సమస్య కచ్చితంగా పరిష్కారమౌతుందని, భూమ్మీదున్న ఏ శక్తీ దాన్ని ఆపలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నొక్కి చెప్పారు. 'కార్గిల్ యుద్ధ' వీరులకు యావద్దేశం శనివారం మనఃపూర్వక నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం జరిగి ఇరవై ఏళ్లయిన సందర్భాన్ని పురస్కరించుకుని రాజ్‌నాథ్‌సింగ్ జమ్మూ-శ్రీనగర్ ద్రాస్ సెక్టార్‌లో ఉన్న అమరవీరుల స్మారకం వద్ద పుష్పాంజలి మరిచారు. అనంతరం అమరవీరుల గౌరవార్థం అక్కడ మౌనం పాటించారు. అనంతరం ఆయన స్మారకచిహ్నం ఆవరణలోనే ఉన్న 'వీర్‌భూమి'ని సందర్శించారు. రాజ్‌నాథ్‌సింగ్ వెంట కేంద్రమంత్రి జితేంద్రసింగ్, సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ బిపిన్‌రావత్, నార్తర్న్ కమాండ్ సారథి లెఫ్టినెంట్‌జనరల్ రన్‌బీర్‌సింగ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా ఆయన కథువాలోని 'ఆల్ఫా', సాంబా జిల్లాలోని 'బసంతర్'లలో సరిహద్దు రహదారుల సంస్థ నిర్మించిన రెండు వంతెనలను జాతికి అంకితం చేశారు. కశ్మీరు ప్రపంచపర్యాటకుల భూతల స్వర్గం కావాలన్నదే కేంద్రప్రభుత్వ ఆకాంక్ష అని కథువాలోని 'ఆల్ఫా' వద్ద నిర్మించిన వంతెనను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ చెప్పారు.

ప్రత్యేక కార్యక్రమాలు

దిల్లీ: 'కార్గిల్ విజయ్ దివస్' నేపథ్యంలో బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ, ఆర్పీఎఫ్‌తో... వంటి సంబంధిత భద్రతా దళాలు శనివారం నుంచి వారంరోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నాయి. ఈ సందర్భంగా కార్గిల్ అమరవీరుల కుటుంబ సభ్యులను సత్కరించనున్నట్టు సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. 27వ తేదీన ఈ కార్యక్రమాలు పరిసమాప్తమౌతాయి.

సోన్‌భద్ర గిరిజనులకు ప్రియాంక ఓదార్పు

- అతిథి గృహం వద్దకు వచ్చిన బాధితులు

లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని సోనభద్ర జిల్లా ఉబ్బా గ్రామానికి చెందిన గోండ్ గిరిజనులను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా శనివారం ఎట్టకేలకు కలుసుకున్నారు. భూమి విషయమై ఇటీవల జరిగిన కాల్పుల్లో ఆ వర్గానికి చెందిన పది మంది మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి శుక్రవారం బయలుదేరగా ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఆమెను చునార్‌లోని అతిథి గృహంలో నిర్బంధించింది. చివరకు బాధిత కుటుంబాలే వారే ఆమె వద్దకు వచ్చారు. బాధితులు చెప్పినది విని, వారి కన్నీటిని తుడిచారు. తాగడానికి మంచినీరు ఇచ్చి ఓదార్చారు. రాత్రంతా ప్రియాంక అతిథి గృహంలోనే గడిపారు. ఆ సమయంలో విద్యుత్తు, మంచినీటి సరఫరాను నిలిపివేశారని కాంగ్రెస్ నాయకుడు అజయ్ కుమార్ లల్లు ఆరోపించారు. అర్ధరాత్రి 1.15 గంటల సమయంలో వారణాసి అదనపు డైరెక్టర్ జనరల్, కమిషనర్, డీఐజీలు ఆమె వద్దకు వచ్చి బాధితులకు కలుసుకుమనాలే తిరిగి వెళ్లలంటూ ఆమెకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. బాధితులను కలవకుండా తాను ఢిల్లీ తిరిగి వెళ్లబోనని ఆమె స్పష్టం చేశారు. ప్రియాంకను అతిథి గృహంలో నిర్బంధించడాన్ని రాహుల్ గాంధీ తప్పుపట్టారు. భాజపా నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

బాధితులను ఓదారుస్తున్న ప్రియాంక

తృణమూల్ సభ్యుల అడ్డగింత

సోన్‌భద్ర గిరిజనులను పరామర్శించడానికి వచ్చిన తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధుల బృందాన్ని వారణాసి విమానాశ్రయంలో పోలీసులు అడ్డగించారు. ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, అబీర్ రంజన్ బిశ్వాస్, మరో నేత సుదీప్ మండల్ వచ్చారు. దాంతో ఆ తర్వాత వారు వారణాసి ట్రామా సెంటర్‌కు వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. మరో వైపు లోపాలను కప్పిపుచ్చుకోవడానికే భాజపా ప్రభుత్వం 144వ సెక్షన్‌ను ప్రయోగిస్తోందని బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షురాలు మాయావతి ఆరోపించారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదివారం ఉబ్బాహ్ గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించనున్నారు.

అసోం, బిహార్ వరదల్లో 159కి చేరిన మరణాలు

దిల్లీ: ఈశాన్య రాష్ట్రాలు, బిహార్‌లలో వరద బీభత్సం కొనసాగుతోంది. అసోంలో శనివారం మరో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇప్పటి వరకు వరదలు, వర్షాల వల్ల చనిపోయినవారి సంఖ్య 62కు చేరింది. కాజీరంగా జాతీయ పార్కులోనూ వరద నీటి మట్టం కాస్త తగ్గింది. వరదల ఉధృతికి సుమారు 129 వన్యప్రాణులు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. వరదల్లో చిక్కుకున్న 2 ఖడ్గమృగాలు, ఒక ఏనుగునుకు ఆటవీశాఖ అధికారులు రక్షించారు. బిహార్‌లో వరదల వల్ల శనివారం మరో ఆయుధగురు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 97కి పెరిగింది. పంజాబ్, హరియాణాలలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. పంజాబ్‌లోని ఏడు జిల్లాల్లో వరదలు వచ్చే పరిస్థితి నెలకొని ఉంది. పాటియాలా, మోగా, మాన్సా, సంగ్రూర్, ఫరీద్‌కోట్, బఠిండా తదితర ప్రాంతాల్లో మగ్గర నదుల ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తోంది. పలు గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

సామాన్య ప్రజల కోసం ఎన్నో పథకాలు

కాకతీయ వైద్య కళాశాల వజ్రోత్సవాల్లో మంత్రి ఈటల

ఈనాడు, వరంగల్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వం సామాన్య ప్రజల ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, కంటి వెలుగు, జీహెల్ కిట్ లాంటి ప్రత్యేకత్మక పథకాలను ప్రవేశపెట్టిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం జరిగిన వరంగల్ కాకతీయ వైద్య కళాశాల (కేఎంసీ) వజ్రోత్సవ వేడుకలకు ఈటల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నల్గొండ లాంటి జిల్లాల్లో షోర్టవైజ్ నీళ్లు తాగి ప్రజల జీవితాలు దుర్భరమయ్యాయి. సామాన్యుల కష్టాలు చూసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు అందించాలనే లక్ష్యంతో మిషన్ భగీరథ ప్రారంభించారు' అని మంత్రి చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. తాను వైద్యుడిని కావాలని తన తండ్రి ఆకాంక్షించిన ఆ కోరిక తీరలేదన్నారు. కేఎంసీకి అనుబంధంగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రిని అన్ని విధాలా ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ టాండన్, పూర్వ విద్యార్థులు పద్మశ్రీ డాక్టర్ రమాకాంత్ జేగం, డాక్టర్ లక్ష్మీరెడ్డి పానుగొల్లు రెడ్డి,